


www.voodyam.com

Estd :1999

# వుదయం




మంగళవారం, నవంబర్ 04, 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :240 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

# బస్సును ఢీకొన్న టిప్పర్..

## • రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం







రంగారెడ్డి , నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 20కి చేరింది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగేఅవకాశం ఉంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు అందులో కూరుకుపోయారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీస్తున్నారు.





# చేవెళ్ల బస్సు ప్రమాదం - 19 మంది దుర్మరణం

### ప్రకటించిన అధికారులు

చేవెళ్ల బస్సు ప్రమాదంలో ఇప్పటివరకు 19 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో పది మంది మహిళలు, 8 పురుషులు, ఒక చిన్నారి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు మృతుల వివరాలను.. అధికారులు ప్రకటించారు..

**మృతుల వివరాలు..**

దస్తగిరి బాబా, ( బస్సు డ్రైవర్ )
తారిబాయ్ (45), దన్నారమ్ తండా
కల్పన (45), బోరబండ
బచ్చన్ నాగమణి (55), భానూరు
ఏమావత్ తాలీబామ్, దన్నారమ్ తండా
మల్లగండ్ల హనుమంతు, దౌల్తాబాద్
గుర్రాల అభిత (21), యాలాల్
గోగుల గుణమ్మ, బోరబండ
షేక్ ఖలీద్ హుస్సేన్, తాండూరు
తబస్సుమ్ జహాన్, తాండూరు

**క్షతగాత్రులు..**

వెంకటయ్య
బుచ్చిబాబు, దన్నారమ్ తండా
అబ్దుల్ రజాక్, హైదరాబాద్
వెన్నెలజి
సుజాత
అశోక్
రవి
శ్రీను, తాండూరు
నందిని, తాండూరు
బస్వరాజ్, కోకట్(కర్ణాటక)
ప్రేరణ, వికారాబాద్
సాయి అక్రమ్, తాండూరు
అస్లామ్, తాండూరు

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మృతల కుటుంబాలకు రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 2 లక్షల పరిహారం ప్రకటించింది. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొంది.



## డిజిటల్ అరెస్టు కేసుల్లో
# కఠిన శిక్షలు

న్యూఢిల్లీ : డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం షాక్ వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులు పరిచయం చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఆడియో, వీడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి .. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, ఉజ్వల్ భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హెూంశాఖ, సీబీఐ సమర్పించిన రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది. డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్లు వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై నవంబర్ 10వ తేదీ మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది. సిండికేట్ నేరగాళ్లు ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సీబీఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హెూంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హర్యానాకు చెందిన ఓ మహిళ సీజేఐ బీఆర్ గవాయ్‌కి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును వాదిస్తున్నారు. తప్పుడు కోర్టు ఆదేశాలను చూపిస్తూ నేరగాళ్లు ఫ్రాడ్‌కు పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. ఆ వృద్ధ మహిళ నుంచి నేరగాళ్లు కోటికిపైగా లూటీ చేశారు. సీబీఐ, ఈడీ, జుడిషియల్ అధికారులమని చెప్పి ఆడియో, వీడియో కాల్స్‌తో బెదిరించారని ఆమె పేర్కొన్నది. అంబాలాలో ఈ ఘటనపై రెండు కేసులు నమోదు అయ్యాయి.

# హైదరాబాద్ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం

## –లోగోను ఆవిష్కరించిన గవర్నర్



హైదరాబాద్, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): ఈ సంవత్సరం డిశంబరు 19 వ తేదీ నుండి 21వ తేదీ వరకూ ప్రసాద్ ఐమాక్స్‌లో జరగనున్న తొలి హైదరాబాద్ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం లోగోను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ సోమవారం నాడు గవర్నర్ దర్బార్ హాలులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం ఛీఫ్ పాట్రన్ జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీ దర్శకులు సి ఉమా మహేశ్వరరావు, లఘు చిత్రోత్సవ నిర్వాహకులు దాదా సాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిలిం స్టడీస్ ప్రిన్సిపల్ నందన్ బాబు, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక అధికారి ప్రియాంకలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ లఘుచిత్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా పలు చలనచిత్రోత్సవాలు జరుగుతున్నా ఈ స్థాయిలో అంతర్జాతీయ లఘు చిత్రోత్సవం నిర్వహించబూనుకోవటం పట్ల గవర్నర్ నిర్వాహకులను అభినందించారు. హైదరాబాద్ సంస్కృతీ సాంప్రదాయాలకు ఈ లోగో దర్పణం పడుతోందని ఆయన ప్రశంసించారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో హైదరాబాద్‌కు విశేషమైన స్థానం ఉందని, ఈ లఘుచిత్రోత్సవాల ద్వారా నగరం కొత్తదనాన్ని సంతరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించిన ప్రాధమిక అవగాహన కల్పించేందుకు లఘుచిత్రాలు కీలకమైన సాధనంగా మారాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ దేశంలో ఈ స్థాయిలో లఘుచిత్రాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేకంగా మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించటం ఇదే మొదటిసారని, రానున్న కాలంలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ చలనచిత్ర యవనికలో ఓ ప్రాధాన్యత కలిగిన కేంద్రంగా అభివృద్ధి చేయటానికి ఈ లఘుచిత్రోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. రానున్న కాలంలో భారదేశంలోనే హైదరాబాద్‌ను చలనచిత్ర హబ్‌గా అభివృద్ధి చేసేందుకు చలన చిత్ర అభివృద్ధి సంస్థ నిర్విరామంగా కృషి చేస్తోందని, దేశంలోనే అత్యధిక సంఖ్యలో ఫిలిం స్క్రీన్‌లు హైదరాబాద్‌లోనే ఉన్నాయని ఆమె అన్నారు. ఈ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవాల నిర్వహణలో తెలంగాణ చిలన చిత్ర అభివృద్ధి సంస్థ ప్రధాన భాగస్వామిగా ఉండటం ఎంతో సంతోషించదగ్గ విషయమని,

ఈ ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. లఘుచిత్రోత్సవం ఛీఫ్ పాట్రెన్ సి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ, డిశంబరు 19 నుండీ 21 మధ్య నిర్వహించబోతున్న ఈ లఘు చిత్రోత్సవాలు ఆధునిక ప్రపంచ సంస్కృతితో తెలంగాణ సంస్కృతి పెనవేసుకోవడానికి ఓ వేదికగా ఉంటుందనీ, తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా సాంస్కృతిక ఉత్పత్తులు, లఘుచిత్రాలు నిర్మించే యువతకు ఈ ఉత్సవాలు అద్భుతమైన అవకాశాలను కల్పించనున్నాయని, ఈ సందర్భంగా సినీ రంగ నిపుణులతో జరిగే ప్యానెల్ చర్చల్లో చలన చిత్ర కౌశలానికి సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించనున్నట్లు ఉమా మహేశ్వరరావు తెలిపారు.

# బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

## బాధితులను ఆదుకుంటామంటూ భరోసా

హైదరాబాద్, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): చేవెళ్ల మండలంలో జరిగిన బస్సు ప్రమాదం తనను కలిచి వేసిందని ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన చోట దృశ్యాలు బాధ కలిగించాయని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం తరుపున తగిన పరిహారం తో పాటు.. సాయం అందించే అన్ని చర్యలు చేపట్టాలని మంత్రులు, అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు జరిగినపుడు ఆర్టీసీ తరపున అందించే ఇన్సురెన్సు తో పాటు బాధిత కుటుంబాలకు భరోసా నిచ్చే చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు.



చేవెళ్ల దుర్ఘటన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, ఇతర నేతలు

# రోడ్డు ప్రమాదం పట్ల కూనంనేని తీవ్ర దిగ్భ్రాంతి

హైదరాబాద్, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): చేవెళ్ల, మీర్జాగూడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 21 మంది మరణించడం పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గాయపడిన వారిని ప్రభుత్వం పూర్తి వైద్యఖర్చులను భరించి మెరుగైన వైద్యం అందించాలని వారన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 50 లక్షలు, క్షతగాత్రులకు రూ. 25 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.



# వైద్యానికి అయ్యే ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుంది

## మంత్రి దామోదర రాజనర్సింహ హామీ

హైదరాబాద్, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): పీఎంఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చేవెళ్ల రోడ్డు ప్రమాద బాధితులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పరామర్శించారు. పేషెంట్ల కండీషన్‌ను డాక్టర్లు మంత్రికి వివరించారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని తెలిపారు. ఒక్కరికి మాత్రమే హెడ్ ఇంజూరి అయిందని, మిగిలిన పేషెంట్లందరి కండీషన్ స్టేబుల్‌గా ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో అందరికీ మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. వైద్యానికి అయ్యే ఖర్చంతా ప్రభుత్వమే భరిస్తుందని హామీనిచ్చారు. క్షతగాత్రులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. బస్సు కండక్టర్‌తో మాట్లాడి యాక్సిడెంట్ జరిగిన తీరును తెలుసుకున్నారు.

# విజయ్ కార్యాలయానికి సీబీఐ



కరూర్ : లో తమిళనాడులోని కరూర్‌లో టీవీకే ప్రచార సభలో చోటుచేసుకున్న తొక్కిసలాట కేసుపై సీబీఐ దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం సీబీఐ అధికారులు తమిళగ వెట్రి కళగం ప్రధాన కార్యాలయానికి వెళ్లినట్లు తెలుస్తోంది. తొక్కిసలాట ఘటన జరిగిన సందర్భంలో పార్టీ ప్రచారానికి హాజరైన నేతలకు సంబంధించిన వివరాలు, కార్యక్రమానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు టీవీకే పార్టీ నేత నిర్మల్ కుమార్ పేర్కొన్నారు. పలువురు నేతలను కూడా వారు విచారించినట్లు సమాచారం. ప్రచార సమయంలో తొక్కిసలాటకు గల కారణాలు తెలుసుకోవడానికి సీబీఐ అధికారులు అధునాతన 3%ణ% లేజర్ స్కానింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. మరో వైపు ఈ ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు జరపడానికి దాదాపు 306 మందిని విచారించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకుగాను వారందరికీ సమన్లు జారీ చేశామన్నారు. గత నెల 27న టీవీకే పార్టీ అధ్యక్షుడు, సినీనటుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార సభ తీవ్ర విషాదాన్ని నింపిన సంగతి తెలిసిందే. తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా.. 60 మందికిపైగా గాయపడ్డారు. మద్రాసు హైకోర్టు ఆదేశాల మేరకు ఈ ఘటనపై దర్యాప్తును తొలుత సిట్ చేపట్టింది. దీనిని సవాల్ చేస్తూ... టీవీకే సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సిట్‌పై తమకు నమ్మకంలేదని, ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరింది. పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం దర్యాప్తు బాధ్యతను సీబీఐకి మారుస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ప్రస్తుతం ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారులు బాధిత కుటుంబాలు, ప్రత్యక్ష సాక్షులతోపాటు స్థానికుల నుంచి వాంగ్మూలాలను సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

# పైరవీలు లేకుండా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 03(వృదయం ప్రతినిధి):** ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి అని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా 16 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుంది. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

# వరద బాధితులను ఆదుకుంటాం: జిల్లా కలెక్టర్



ప్రభుత్వ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆహార ధాన్యాలు పంపిణీ

**హనుమకొండ, నవంబర్ 03 (వృదయం జిల్లా ప్రతినిధి) :** హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఐఏఎస్ వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం టీఎన్జీవో, టీజీవో, ట్రేస్స,జిల్లా అధికారుల వెల్ఫేర్ సంఘం, పంచాయతీ రాజ్, భగీరథ మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్,ఐటిఐ తదితర సంఘాల సహకారంతో 500 నిత్యవసర సరుకుల కిట్స్ మరియు బెడ్ షీట్స్ పంపిణీ చేయుట కొరకు ఏర్పాటుచేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగులు వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి కావలసిన నిత్యవసర సరుకులు మరియు బెడ్ షీట్స్ అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులు సామాజిక బాధ్యతగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు ముందుకు వచ్చేలా చేసిన టీఎన్జీవో, టీజీవో, ట్రేస్సా, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ, తదితర సంఘాల నేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ టీఎన్జీవో మరియు టీజీవో నేతలను పిలిచి మన వంతుగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కొరకు సహాయం అందించాలని కోరడం తో వెంటనే ఉద్యోగులు మనస్ఫూర్తిగా ముందుకు వచ్చారని పేర్కొన్నారు. సందర్భంగా కలెక్టర్ ఇంత చక్కటి కార్యక్రమంలో ఉద్యోగులను భాగస్వామ్యం చేయడం హర్షనీయమని వారికి ఉద్యోగ సంఘాల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస కుమార్, సహకార శాఖ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్మోహన్రావు, డి ఆర్ డి ఓ పిడి మేన శ్రీనివాస్, ట్రేస్సా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, కాజీపేట ఎమ్మార్వో బావూసింగ్, ఆసనాల శ్రీనివాస్ ,జిల్లా ఉద్యోగ సంఘాల నేతలు డాక్టర్ ప్రవీణ్, బైరి సోమయ్య, పుల్లూరు వేణుగోపాల్, పనికిల రాజేష్, పోలురాజు, దాస్య నాయక్, రాజ్యలక్ష్మి , ఎంపిడిఓ ల సంఘం కూతురు శ్రీనివాస్ రెడ్డి, ఎంపిఓల సంఘం రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో చేస్తున్న సర్వేను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో పర్యటించిన వరంగల్ జిల్లా కలెక్టర్

**వరంగల్, నవంబర్ 03 (వృదయం జిల్లా ప్రతినిధి):** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ మండలంలోని రామన్నపేట, ఖిలా వరంగల్ పరిధిలోని మల్లు స్వరాజ్యం కాలనీలు నీటమునిగిన నేపథ్యంలో, కాలనీలలో చేస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. కలెక్టర్ వరదల వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, నిర్వాసితులతో మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని, వారికి అవసరమైన సహాయం ప్రభుత్వం ద్వారా అందించేలా చర్యలు తీసుకొంటామని అన్నారు. నీట మునిగిన గృహాలు, ఆస్తినష్టం వివరాలను ఏన్యూమరేటర్లు నమోదు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. నష్టపరిహారం ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి అర్హ కుటుంబానికి సహాయం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రహదారులు, కాలువలు, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, తక్షణ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శ్రీకాంత్, ఇక్బాల్, రెవెన్యూ అధికారులు, ఎన్యుమరేటర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలులో దళారుల ప్రమేయం వద్దు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట, నవంబర్ 03 (వృదయం ప్రతినిధి):** పత్తి కొనుగోలులో దళారుల ప్రమేయం ఉంటే కొనుగోలు చేయవద్దని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని వెంకటేశ్వర కాటన్ మిల్ లో సి సి ఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షాహబోద్దీన్, సి. సి. ఐ అధికారులు, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి స్థాయిలో 75 శాతం స్లాట్లు బుక్ అయిన తర్వాత స్థాయిలో బుకింగ్ ఓపెన్ అవుతుందని, రైతుల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు నిబంధనల ప్రకారం పత్తిలో 8 నుండి 12 తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉంటుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్, వైస్ చైర్మన్ ఆరీఫ్ సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెడ్ ఎక్స్ ఎగ్జిబిషన్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలి ..జిల్లా కలెక్టర్



**సూర్యాపేట నవంబర్ 3 (వృదయం)** సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించే మెడ్ ఎక్స్- 2025 ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన చేసిన స్టాల్స్ విక్షించారు. సి పి ఆర్, శరీర బాగాల పని విధానం, దోమల ద్వారా వ్యాపించే రోగాల వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఎగ్జిబిషన్ ద్వారా ప్రత్యక్ష వర్క్ షాప్‌లు, క్లినికల్ ప్రదర్శనలు, వైద్య నిపుణలతో సంభాషణ, అత్యాధునిక ల్యాబ్‌లు, మ్యూజియం సందర్శన, వైద్య విద్యార్థి జీవితం పై సీనియర్ వైద్యులు, ప్రొపెసర్లు లాంటి నిపుణుల ప్రసంగం, కెరియర్ గైడెన్స్ కు చెందిన నీట్ కు ఎలా సన్నదం అవ్వాలి, వైద్య విద్య కెరియర్ అవకాశలపై మార్గదర్శకత్వం వంటి కార్యక్రమాలు జరుగుతాయని, ఈ ఎగ్జిబిషన్ లో 8వ తరగతి నుండి ఇంటర్ రెండవ సంవత్సరం చదివే విద్యార్థులు పాల్గొని వాటిపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. మొదటి రోజు మెడ్ ఎక్స్-2025 ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని 1700 మంది సందర్శించినట్టు రెండవరోజు మంగళవారంఉదయం 9:30నుండి సాయంత్రం 4:00గంటల వరకు ఈకార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుంది కాబట్టి యువత తరలిరావాలని కళాశాల ప్రిన్సిపల్ జయలత తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జయలత, హాస్పటల్ సూపరింటెంట్ శ్రవణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, జేమియా, హెచ్ ఓ డి లు బాబురావు, కృష్ణయ్య, గురు రాజ్, శ్రీకాంత్, తరుణీ, గీత, ఈశ్వరమ్మ, రాధిక, యస్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల మహోత్సవం..



**మహబూబ్ నగర్ 2 (వృదయం ప్రతినిధి)** పూజారి తాండాలో మారెమ్మ తల్లి బోనాలు.. మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా యన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలు, దేవీ దేవతల పట్ల మనకున్న నమ్మకం ఈ బోనాల ఉత్సవాల బలపడుతుందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, రహదారులు, తాగునీరు, విద్యుత్, తదితర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ కృషి చేస్తామని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభివృద్ధి సూచనలు ఎల్లప్పుడూ స్వాగతిస్తామని అన్నారు. ప్రాంత అభివృద్ధిలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, అందరూ కలిసి ముందుకు సాగితే ప్రతి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందుతాయని ఆయన స్పష్టం చేశారు. చివరగా మారెమ్మ తల్లి ఆశీర్వాదాలతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి కుటుంబం ఆనందంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్, బీక్య నాయక్, డిక్యా నాయక్, సత్తయ్య, యాదగిరి నాయక్, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం 70 ప్లాస్టిక్ సంచులలో పట్టివేత



**గద్వాల నవంబర్ 2 (వృదయం ప్రతినిధి)** గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ సిహెచ్ శ్రీకాంత్ తేదీ:01-11-2025 రోజు రాత్రి పెట్రోలింగ్ గస్తి తిరుగుతూ ఆదివారంరోజు తెల్లవారుజామున అనగా తేదీ:02-11-2025 రోజు తెల్లవారు జామున అందాజా 05:00 గంటల సమయంలో గద్వాల నుండి రాయచూరు పోవు మార్గమున గోనుపాడు గ్రామ శివారులో బీటీ రోడ్డుపై వాహనాలు తనికి చేస్తుండగా ధరూరు గ్రామానికి చెందిన తెలుగు కృష్ణ గద్వాల వైపు నుండి తన వాహనంలో సుమారు 70 ప్లాస్టిక్ సంచులలో అందాజా 35 క్వింటాల రేషన్ బియ్యాన్ని తన మినీ డీసీఎం దాని నెంబర్-%+33%0183 నెంబర్ గల వాహనంలో అక్రమంగా రాయచూరు కు తరలిస్తుండగా ఎస్ఐ పట్టుకొని పీఎస్ కు తెచ్చి కేసు నమోదు చేయడమైనది.

## ఊరుకొండ పేటలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

### - జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**ఊర్కొండ న్యూస్ 3వృదయం ప్రతినిధి** నాగర్కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరు కొండ పేట గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. 1.25 కోట్లతో600 మీటర్ల పొడుగు.22 అంగుళాల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. ఉరుకొండ పేట అభివృద్ధి దశగా మారుతుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన జెట్ మోటార్ కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉరుకొండ పేట గ్రామ ప్రజలు గ్రామ యువకులు గ్రామ పెద్దలు. జిల్లా నాయకులు. ఊరుకొండ మండల. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్



**వెల్దండ నవంబర్ 3 (వృదయం ప్రతినిధి)** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉమా మనీలా సంజీవ యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సోమవారంమొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారుల చేత మోసపోకుండా ఈఅవకాశాన్ని సద్వినియోగపరచు కోవాలని క్వింటాలుకు 2400రూపాయలు చెల్లించనున్నట్లు తెలిపారు. అనంతరం మార్క్ చైర్మన్‌ను శాలువాలు కప్పి సన్మానించారు కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శోభారాణి పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నాగులు నాయక్, పిఎసిఎస్ శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పుల్లయ్య., పురుషోత్తం చారి, కిష్టాల్, భీమయ్య, పాండు, నిజాం, తోపాటు రైతులు పాల్గొన్నారు.

# అండర్ 14 కరాటే సెలక్షన్స్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా



**సత్తుపల్లి నవంబర్ 2 (వృదయం ప్రతినిధి) సత్తుపల్లి** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అండర్ 14 కరాటే సెలక్షన్స్ పోటీలను యంఈఓ రాజేశ్వర రావుతో కలిసి ప్రారంభించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరీ రామారావు, ఖమ్మం జిల్లా కరాటే అసోసియేషన్ సెక్రటరీ పిచ్చయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీదేవి, కన్వీనర్ నాగేశ్వరావు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఊర్కొండ పేటలో 600 మీటర్ల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

### ప్రజా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత - ఎమ్మెల్యే



**ఊర్కొండ న్యూస్ 3వృదయం ప్రతినిధి** ఊర్కొండ పేట శ్రీ శ్రీ శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని మరియు దర్గాను నేడు జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ అభివృద్ధి కార్యక్రమాల భాగంగా 600 మీటర్ల పొడవు గల సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజా సౌకర్యాల మెరుగుదల తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ప్రతి గ్రామంలో రోడ్లు, లైటింగ్, నీటి సదుపాయాల వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.

# ప్రజావాణిలో 14 ఫిర్యాదులు



**నాగర్ కర్నూల్ నవంబర్ 03(వృదయం ప్రతినిధి)** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 14 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదుదారులతో జిల్లా అడిషనల్ ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యల ను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. భూతగాదాలు-09, తగు న్యాయ గురించి -05.

# సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గంలోకి మడిపల్లి గోపాలరావు



**మధిర, నవంబర్ 3 (వృదయం ప్రతినిధి)** సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం ఖమ్మంలో జరిగింది. ఈ సమావేశంలో మడిపల్లి గోపాల్ రావు ని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గంలోకి ఎన్నుకోవడం జరిగింది.మడిపల్లి గోపాలరావు ఎస్ఎఫ్ఐ ఖమ్మం డివిజన్ అధ్యక్షుడిగా, కార్యదర్శిగా డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా సిపిఎం చింతకాని మండల కార్యదర్శిగా 10 సంవత్సరాలు పనిచేయడం జరిగింది. ప్రస్తుతం సిపిఎం మదిర డివిజన్ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.గత 25 సంవత్సరాల నుంచి అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించినటువంటి చరిత్ర ఉంది. మడిపల్లి గోపాల్ రావుని జిల్లా కమిటీలో నియామకం పట్ల మధిర నియోజకవర్గంలోని సిపిఎం శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చేప పిల్లల పంపిణీకి సిద్ధంగా ఉన్నాం.. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**సూర్యాపేట నవంబర్ 3(వృదయం)** సూర్యాపేట జిల్లాలోని అన్ని చేపల చెరువులు రిజర్వాయర్లలో ఉచిత చేప పిల్లల పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరికి తెలిపారు. సోమవారం రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి అన్ని జిల్లా కలెక్టర్లు మట్టి శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేప పిల్లల పంపిణీకి రూట్ మ్యాప్‌తో సహా సిద్ధంగా ఉన్నట్లు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు జిల్లా మత్స్యశాఖ అధికారి బి నాగులు డిపిఓ యాదగిరి జిల్లా ఇరిగేషన్ అధికారి యాదగిరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సత్య శారద



**రాయపర్తి నవంబర్ 3 (వృదయం ప్రతినిధి):** మండలం కొండూరు గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ప్రభుత్వ కొనుగోలు కేంద్రా ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ డా,, సత్య శారద ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ డిఎ పి డి రామ్ రెడ్డి, డిఎంహెచ్ఓ సాంబశివరావు,వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్ సరికొండకృష్ణారెడ్డి, మండల తహసిల్దార్ ఎం శ్రీనివాస్ ఏవో గుమ్మడి వీరభద్రం మండల పార్టీ అధ్యక్షులు ఈదులకం రవీందర్ రెడ్డి బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వీ హెచ్ పి, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పాపన్నపేట, 3 నవంబర్,(వృదయం ప్రతినిధి):** ఉతాత్మ దివస్‌ను పురస్కరించుకొని పాపన్నపేట మండల కేంద్రంలో వీ హెచ్ పి మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విహెచ్పి బజరంగ్దళ్ నాయకులతో పాటు మండల యువకులు రక్తాన్ని దానం చేశారు. అత్యవసర పరిస్థితులలో మనం చేసిన రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు ఏనుగు ప్రతాప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి బజరంగ్దళ్ నాయకులు ప్రసాద్, కృష్ణ, మల్లేశం, అరుణ్ రావు, బాచారం గణేష్, కర్రెల వెంకట్, సుదర్శన్, పంతులు ప్రేమ్ సాగర్, పెంటయ్య, అభినయ్, దుర్గాప్రసాద్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్.

- క్రికెట్ మ్యాచును ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్,జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు
- విజేతగా నిలిచిన పోలీస్ టీం.




గద్వాల నవంబర్ 3 ( వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీంల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది సోమవారం రోజు జిల్లాలోని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచును జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్,జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు,ప్రారంభించారు మొదటగా ఎస్పీ శ్రీనివాస్ రావు టాస్ వేయడం జరిగింది.టాస్ గెలిచిన జిల్లా ప్రెస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు.మొదట బ్యాటింగ్ చేసిన జట్టు నిర్ణీత 12ఓవర్లకు 63పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు 8.5 ఓవర్లలో 64పరుగులు చేయడంతో విజయం సాధించింది.అనంతరం విజేత రన్నర్ జట్టులకు ట్రోఫీ లను జట్టు సభ్యులకు మెమెంటోలు బెస్ట్ బ్యాట్స్‌మన్ బెస్ట్ బౌలర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు ఎస్పీ శ్రీనివాస రావు అందజేశారు ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ పోలీసులు మీడియా సమాజానికి రెండు ముఖ్యమైన వర్గాలని మీడియా పోలీసులు సమాజంలో ఒకే లక్ష్యంతో పనిచేస్తారన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని.

ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ఎస్బి ఇన్స్పెక్టర్ రవి, గద్వాల్ సి ఐ శ్రీను, అలంపూర్ సి ఐ రవి బాబు, పి. సి. ఆర్ ఇన్స్పెక్టర్ సంపత్, ఆర్. ఐ వెంకట్, హరీఫ్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్లో సమీక్షించిన మంత్రి వాకిటి శ్రీహరి



గద్వాల నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, ఇతర జలాశయాల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమం పై సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్యశాఖ ప్రత్యేక కార్యదర్శి సవ్యసాచి ఘోష్, డైరెక్టర్ నిఖిలతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్ని జిల్లాల కలెక్టర్లు, మత్స్యశాఖ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్లో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ సీజన్లో 7 లక్షల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి లక్ష్యంగా వీటి పెంపకానికి రూ.123 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటికే చేప పిల్లల కొనుగోలుకు టెండర్ ప్రక్రియ పూర్తయిన కొన్ని జిల్లాల్లో చేప పిల్లలను చెరువుల్లో వదులుతున్నట్లు చెప్పారు. మిగతా జిల్లాల్లోనూ ఈ కార్యక్రమం ఈనెల 20 లోగా పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మాంసాహారంలో చేపలు తినే వారి సంఖ్య పెరగాలంటే ప్రజలకు వీటి ప్రయోజనం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జూరాల వంటి జలాశయాల వద్ద చేపల స్టాల్స్, ఐస్ ప్లాంట్స్ ఏర్పాటుచేసి ఆక్వా కల్చర్ అభివృద్ధి చేస్తే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఆయా జిల్లాల్లోని స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులను చేప పిల్లలను నీటిలో వదిలే కార్యక్రమంలో పాలుపంచుకునేలా అధికారులు నిబంధనల ప్రకారం పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 30% చేప పిల్లలను చెరువుల్లో వదిలి రాష్ట్రంలోనే ముందున్నామని తెలిపారు. జిల్లాలో సుమారు రూ.2.50 కోట్ల నిధులతో 1.90 కోట్ల చేప పిల్లలను ఆయా చెరువుల్లో వదులుతున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 375 చెరువులు ఉండగా ప్రస్తుతం 236 చెరువుల్లో చేప పిల్లలను వదులుతున్నట్లు తెలిపారు. మిగతా చెరువుల్లోనూ నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో స్పష్టత తీసుకొని, వాటిలోనూ చేప పిల్లల పెంపకానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు టీ మత్స్య మొబైల్ యాప్ గురించి ఇప్పటికే జిల్లాలో అవగాహన కల్పించామని లబ్ధిదారులందరూ తమ వివరాలను ఇందులో నమోదు చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో రాజోలి, గట్టు, రేవులపల్లిలో చేపల మార్కెట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జిల్లా మత్స్యశాఖ అధికారిని షకీలా భాను, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మూడు మండల పరిషత్ లకు 58 కోట్లు నిధులు మంజూరు.



మధిర,నవంబర్ 3(వుదయం ప్రతినిధి): మధిర నియోజకవర్గంలో మధిర, ఎర్రుపాలెం,బోనకల్లు మండల పరిషత్ ల నూతన భవనాల నిర్మాణానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి.మధిర నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తయారు చేయాలని సంకల్పంతో ఇప్పటికే కోట్ల రూపాయలను వెచ్చించి మధిర నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న భట్టి విక్రమార్క నూతనంగా మరో 58 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది.ఈ 58 కోట్ల రూపాయలతో మూడు మండల పరిషత్ నూతన భవనాలు నిర్మాణం త్వరలో చేపట్టనున్నారు.భట్టి విక్రమార్క చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మధిర నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# నాణ్యమైన సేవలకు చిరునామా పటాన్చెరు పెద్దాసుపత్రి

- నిపుణులైన వైద్యులు.. అత్యాధునిక వసతులు.
- సేవల్లో దేశంలోనే ఏడవ స్థానం.
- పటాన్చెరు శాస నసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు నవంబర్ 3(వుదయం ప్రతినిధి): ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరెందిన పటాన్చెరు పట్టణంలో గల టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నాణ్యమైన సేవలకు చిరునామాగా నిలుస్తోందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆసుపత్రిని ఆధునిక సౌకర్యాలతో ఆధునికరించడంతోపాటు, రోగులకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని తెలిపారు. సోమవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులను అడిగి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అత్యధిక శాతం నిరుపేదలే వైద్యం కోసం వస్తున్నారని.. సేవా దృక్పథంతో వైద్యం అందిస్తూ వారి మన్ననలు పొందాలని వైద్యులకు సూచించారు. ఆస్పత్రి వైద్యులు సిబ్బంది అందించిన సేవల మూలంగానే కేంద్ర ఆరోగ్య శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి నాణ్యమైన సేవల విభాగంలో జాతీయస్థాయిలో ఏడవ స్థానం లభించిందని తెలిపారు. ఇదే దృక్పథంతో మరిన్ని అవార్డులను సాధించాలని కోరారు. ప్రతి సంవత్సరం 1500 కు పైగా ప్రసూతి ఆపరేషన్లు నిర్వహించడంతోపాటు, 2 లక్షలకు పైగా రోగులకు ఔట్ పేషెంట్ విభాగంలో సేవలు అందించడం గర్వనీయమన్నారు. అన్ని విభాగాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించడంతోపాటు, వివిధ రకాల ల్యాబ్ టెస్టులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలను సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. మరమ్మత్తులకు గురైన ఆక్సిజన్ ప్లాంట్లను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. ఆస్పత్రిలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ యూనిట్ ద్వారా ప్రతి నెల 33 మంది రోగులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్యులను నియమించాలని కోరుతూ అతి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞాపన చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలో మరో అంబులెన్స్ కొనుగోలుకు నిధులు కేటాయిస్తానని తెలిపారు..



పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎక్కువగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సేవల్లో లోపం ఉండకూడదని ఆదేశించారు. సౌకర్యాలు లేవంటూ రోగులను వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆర్ఎంవో ప్రవీణ, ఆస్పత్రి సలహా సంఘం సభ్యులు రాములు గౌడ్, కంకర సీనయ్య, మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

# సన్నాలకు బోనస్ ఇప్పించాలని బీజేపీ నాయకులు తహాశీల్దార్ కు వినతి పత్రం



ధర్మపురి నవంబర్ 03(వుదయం విలేకరి):సన్నాలకు బోనస్ ఇప్పటి వరకు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పై కురిపిస్తున్నది కపట ప్రేమ అని,రైతులు అర్థం చేసుకుంటున్నారని,బీజేపీ మండల అధ్యక్షుడు కుమ్మరి తిరుపతి అన్నారు.సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో తహాశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడు తూ ఖరీఫ్ పంట లో కూడా అకాల వర్షాల కారణంగా నష్టపోతున్న రైతులను దృష్టిలో పెట్టుకొని వెంటనే సొసైటీ సెంటర్లు ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షు డు గాజు భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు.లావణ్, సీనియర్ నాయకులు నలమను. వైకుంఠం,ఆకుల శ్రీనివాస్,పల్లెర్ల సురేందర్,తిరుమందా సత్యనారాయణ,దామెరా ప్రభాకర్,ఉపాధ్యక్షులు సుంకు మధుసూదన్, కోరుగంటి కిరణ్ ,అప్పం శ్రీనివాస్, కలకోట రాజు, కాశెట్టి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించండి.

- ప్రభుత్వ హాస్పిటల్ లో కాన్పులు పెంచండి: డాక్టర్ చంద్ నాయక్.




మధిర,నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): మధిర పట్టణంలో సోమవారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖఖ తరపున తెలంగాణ స్టేట్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్,జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆదేశాలు మేరకు మధిర నియెజకవర్గ పరిధిలో ఉన్న మండల పీహెచ్ సీ లు బనిగండ్లపాడు, దెందుకూరు, మధిర పీపీ యూనిట్,మాటూరు పేట,బోనకల్, చింతకాని, ముదిగొండ వల్లభి తదితర పీహెచ్సి వైద్య అధికారులు,మొత్తం సూపర్ వైజర్ క్యాడర్, పల్లె దవఖానా సిబ్బంది ఎఎన్ఎమ్ లు హెల్త్ అసిస్టెంట్ లు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లు కలిపి మధిర మార్కెట్ యార్డ్ లో వున్న రైతు వేదిక నందు సమావేశపరచి అన్ని ఆరోగ్య కార్యక్రమంలు డాక్టర్ చంద్ నాయక్ వైద్య అధికారులు సమక్షంలో సంపూర్ణముగా వర్క్ రివ్యూ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ మాతా శిశు ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ కాన్పులు పెంచాలని అర్హత కల్గిన బిడ్డకు సంపూర్ణ సార్వత్రిక వ్యాది నిరోధక టీకాలు డోసులు వారిగా షెడ్యూల్ ప్రకారం టార్గెట్ లు పూర్తి చెయ్యాలని అసంక్రమిక వ్యాదులు క్యాంపులు ఆన్ లైన్ 100 శాతం పూర్తి చేయాలని,పల్లె దవఖాన బస్తీ దవఖానా వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంత పట్టణ ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలని ఆయన వ్యక్తి గతంగా ప్రతి సబ్ సెంటర్, పల్లె దవఖాన సిబ్బందిని రివ్యూ చేసి వర్క్ ప్రోగ్రాస్ గురించి తెలుసుకొని 100 శాతం టార్గెట్ లు పూర్తి చెయ్యాలని డాక్టర్ చందు నాయక్ వివరించినారు. ఈ కార్యక్రమంలో పైన వివరించబడిన సిబ్బందితో పాటు మధిర టీబీ యూనిట్ సిబ్బంది కూడ పాల్గొన్నారు.

# భార్య చావుకు కారణం అయిన భర్తక 7 సంవత్సరాల జైలు శిక్ష 2500/ రూపాయాల జరిమాన



గద్వాల నవంబర్ 3 ( వుదయం ప్రతినిధి): గద్వాల నవంబర్ 3 ( వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కట్నం కోసం శిక్ష 2500/ రూపాయల జరిమానా విధించిన ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ కోర్టు మేజిస్ట్రేట్ ఎన్ ప్రేమలత నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు అదనపుకట్నం కోసం భార్యను మానసికంగా శారీరకంగా వేధించి, ఆమె ఆత్మహత్య చేసుకునీ చనిపోయేలా కారణం అయిన భర్తకు 7 సంవత్సరాల జైలు శిక్ష 2500/ రూపాయాల జరిమాన విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట& సెషన్స్ కోర్టు మేజిస్ట్రేట్ ఎన్. ప్రేమలత సోమవారం రోజు తీర్పును వెల్లడించారు నేరం సంఖ్య: 47/2023 %ఖ/ా 304–దీ , 498–ూ, ఖ్రాజ ఖఅఎ ంవఎ 3ఒ4 DP Act అలంపూర్ పోలీస్ స్టేషన్ కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన జూపల్లి జ్యోతి w /0 వెంకట రమణ వయసు –40 కూలం– చాకలి, అనే పిర్యాదు రాలు తేది 20/05/2025 నాడు అలంపూర్ పోలీస్ స్టేషన్ కు వచ్చి నా పెద్ద కూతురు మల్లికపే రమ్య, వయసు 22 సం"ను అలంపూర్ మండలం సింగవరం –1 గ్రామానికి చెందిన చాకలి హరికృష్ణ S/O నాగరాజు, వయసు 24 సు?.కు ఇచ్చి తేది 27/03/2022 నాడు పెండ్లి చేసినాము పెళ్లి సమయంలో కట్నంగా 10 తులాల బంగారం ఇచ్చినాము. ప్రస్తుతం వారికి 6 నెలల బాబు కలడని,. పెండ్లి అయిన ఒక నెల రోజులు మాత్రమే భార్య భర్తలు మంచిగా ఉన్నారు. గత 3 నెలల నుండి మా అల్లుడు అదనపు కట్నంగా 2 తులాల బంగారం, 5 లక్షలు రూపాయల నగదు తీసుకుని రావాలని శారీరకంగా మానసికంగా వేధిస్తున్నాడని నా కూతురు చెప్పగా మేము తేది 12/05/2023 నాడు సింగవరం గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టినాము. అప్పుడు అందరి ముందు మంచిగానే చూసుకుంటానని చెప్పగా నా కూతుర్ని మా అల్లుడు దగ్గరనే వదిలి పెట్టి వచ్చినాము. ఈ రోజు అనగా తేది 20/5/2023 నాడు మధ్యానం సమయంలో మా అల్లుడు హరికృష్ణ మా ఇంటికి వచ్చి నీ కూతురు అగ్గిపుల్ల తో కాల్చుకునది అని చెప్పి అతని తో పాటు నన్ను కూడా తన బైక్ పై ఎక్కించుకుని సంగవరం గ్రామానికి వస్తుండగా తాంద్రపాడు దగ్గర మాకు ఎదురుగా అంబులెన్సులో నా కూతురును తీసుకుని వచ్చినారు. నేను వెంటనే అంబులెన్స్ లో ఉన్న నా కూతురుని చూడగా కాలివ గాయాలతో ఉన్నది. నా కూతరును ఏమి జరిగింది అని అడుగగా నిన్న అనగా తేది 19/05/2023 నాడు రాత్రి 2గంఎఎ ల పరకు గొడువ పెట్టుకొని అదనపు కట్నం తీసుకు రావాలని వేధించినాడు. అలాగే ఈ ఉదయం నాతో గొడవ పడి తాను పనికి పోయి తిరిగి వచ్చే పరకు నువ్వు' ఉండ కూడదు, చచ్చిపో అని కొట్టినాడు. అందు కొరకు బాధ భరించ లేక ఈ రోజు తేదీ 20/05/23 మధ్యానం 2 గం? లకు నిప్పు అట్టించుకున్నానని తెలిపింది. వెంటనే కర్నూలు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ కోలుకో లేక ఈ రోజు సాయంత్రం అందాజ 5:00 గం? లకు చనిపోయినది. కావున నా అల్లుడు హరి కృష్ణ అదనపు కట్నం కోపం నాకూతుర్ని శారీరకంగ మానసికంగా వేధించటం వలనే బాధను తట్టుకోలేక ఇంట్లో ఎవరు లేని సమయం. నిప్పు అంటించకుని చని పోయినది. నా కూతురి చావుకి కారణమైన మా అల్లుడు హరికృష్ణ పై చట్టరీత్య చర్య తీసుకొవాలని అలంపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై మహేందర్ కేసు నమోదు చెయ్యగా అప్పటి డి. ఎస్పీ రంగ స్వామి ఇన్వెస్టిగేషన్ చేసి విచారణ పూర్తి అయ్యాక కోర్టు లో చార్జి షీట్ వెయ్యడం జరిగింది. కోర్టు లో ట్రయల్స్ నడుస్తున్న సమయంలో డి.ఎస్పి శ్రీ వై. మొగిలయ్య పర్యవేక్షణలో అలంపూర్ సి ఐ రవి బాబు,అలంపూర్ ఎస్సై వెంకట స్వామి సాక్షులను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసి తగిన చర్యలు తిసుకొని నేరస్తులను కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వపరాలను విన్న గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ & సెషన్స్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రీమతి ఎన్. ప్రేమలత గారు నిందితుడు హరి కృష్ణ కు 7 సంవత్సరాల జైలు శిక్ష మరియు 2500/– రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన అధికారులు ఇన్వెస్టిగేషన్ అధికారి డిఎస్పీ మొగిలయ్య సీఐ రవి బాబు'ఎస్సై వెంకట స్వామి, పిపి లు వినోద్ కుమార్ మరి కోర్టు డ్యూటీ అధికారులు ఎస్సై జిక్కి బాబు, ఏ. ఎస్సై ప్రసాద్, కానిస్టేబుల్ మా బాషా లను జిల్లా ఎస్పీ శ్రీ టి.శ్రీనివాస రావు అభినందించారు.

# మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లతో ఆరోగ్య కార్యక్రమాల సమీక్ష



పెద్దపల్లి, నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎం ఎల్ హెచ్ పి ఎస్) తో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎం.ఎల్.హెచ్.పీలు తమ ఉద్యోగ విధులను సమయానికి నిర్వర్తించాలని సూచించారు. ఎన్సీడీ సర్వేను సమయానికి పూర్తి చేసి, వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి మందులు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. జ్వర బాధితులకు డెంగ్యూ, మలేరియా ర్యాపిడ్ టెస్ట్‌లు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీల ఎర్లీ రిజిస్ట్రేషన్ చేయించి, కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలన్నారు. తగ్గని దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారిని స్పూటం పరీక్షలకు పంపాలని, విధుల్లో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. సమీక్షా సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి మరియు ఎం.ఎల్.హెచ్.పీలు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# రైతుల వెన్నువిరుస్తున్న విపత్తులు!

తెలుగు రాష్ట్రాలను, అందులో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌ను కకావికలం చేసిన మొంథా తుపాను సృష్టించిన విలయానికి తీరప్రాంత ప్రజల జీవనం అస్తవ్యస్థమైపోయింది. తుపాను ధాటికి పంటలు నీట మునిగి రైతులు నిండా మునిగి పోయారు. ఎటు చూసినా పంట పొలాలు సముద్రాలను తలపించాయి. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు నీటి పాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. పొట్ట దశలో ఉన్న వరి పంట నీళ్లలో తెలియాడుతుంది. పూత కాత దశలోని పత్తి, ఇతర పంటలు మురిగి పోతున్నాయి. కళ్లాల్లో ఆరబెట్టిన వరి, మొక్కజొన్న చేతికి అందకుండా పోయింది. మిర్చి, మొక్కజొన్న, కందులు, పెసరతో పాటు బొప్పాయి, అరటి వంటి ఉద్యానవన పంటలూ ప్రకృతి ప్రకోపానికి గురయ్యాయి. ఎడతెరిపి లేని కుండపోత వానలకు తోడు తుపాన్ తీరం దాటేవేళ విరుచుకుపడ్డ పెనుగాలుల బీభత్సం రైతులకు అపార కష్టం మిగిల్చింది. చేతికొచ్చిన పంటలు నీట మునగ దంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రతి సీజన్‌లోనూ, పకృతి వ్యవసాయ రంగానికి ఒక సవాల్ విసురుతుంది. ప్రతికూల వాతావరణం ప్రతిఫలం రైతు చేతికి అందకుండా చేస్తుంది. రైతుకు కష్టాలే పెట్టుబడి, కన్నీళ్లే దిగుబడిగా మారింది. ప్రతి ఏడాది రైతులకు వాయుగండమే. ఈ ఏడాది కూడా వదలలేదు. వరుణ దేవుడు పంట చేతికి వస్తుందనుకుంటున్న సమయానికి తన ప్రతాపం చూపనే చూపాడు. మొంథా తుఫాన్ దాటికి 17 శాఖలకు చెందిన వివిధ రంగాలకు మొత్తం రూ.5,244 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇవి ప్రాథమిక అంచనాలు మాత్రమే, పూర్తిస్థాయి వివరాలు అందాక నష్టం మరింత పెరిగే అవకాశం ఉంది. 250 మండలాల పరిధిలోని 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై తుపాన్ ప్రభావం పడింది. 161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైనట్లు సమాచారం. ప్రభుత్వం సచివాలయంలో రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) కార్యాలయం నుంచి 'మొంథా' గమనాన్ని పరిశీలిస్తూ.. ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ఆస్తి నష్టం, ప్రాణ నష్టం లేకుండా నివారించింది. అయినా నష్టం సంభవించింది. వ్యవసాయ రంగానికి సంబంధించి 1.38 లక్షల హెక్టార్ల లోని 2.96 లక్షల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తులు దెబ్బతిని దాదాపు రూ. 829 కోట్ల మేర రైతులు నష్టపోయినట్లు సమాచారం. మొత్తం 1.74 లక్షల మంది రైతులపై తుపాన్ ప్రభావం పడింది. 12,215 హెక్టార్లలో రూ.40 కోట్ల విలువైన ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. 23,979 మంది రైతులకు నష్టం వాటిల్లింది. ఆక్వా రంగంలో 32 వేల ఎకరాల్లోని రూ.514 కోట్ల విలువైన పంటను నష్ట పోయారు. 2,261 పశుసంపదను పశుపోషకులు కోల్పోయారు. 4,794 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్లు, 311 కల్వర్టులు, వంతెనలు దెబ్బతిన్నాయి. ఈ నష్టం రూ.2,774 కోట్ల వరకు ఉంది.?ఇక రాష్ట్ర వ్యాప్తంగా 2,817 విద్యుత్ స్తంభాలు నేలకొరగ్గా.. 26,575 ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమయ్యాయి. 429 కిలోమీటర్ల మేర విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. విద్యుత్ శాఖకు రూ.19 కోట్ల నష్టం జరిగినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం విపత్తు బాధితులను ఆదుకునే పరిస్థితి లేదు. గతంలో వలే కేంద్ర ప్రభుత్వం అరకొర సాయం చేసి చేతులు దులుపుకోకుండా రాష్ట్రాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవడానికి ముందుకు రావాలి. వానలొచ్చి పంటలు పాడైన ప్రతీ రైతన్నను ఆదుకోవాలి. ఆపత్కాలంలో సత్వరం సరైన చేయూత అందిస్తేనే రైతుల బతుకులు తెరిపిన పడతాయి. ప్రకృతి ఉత్పాతాలకు బలైన రైతులను ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం మానవీయంగా వ్యవహరించాలి. విపత్తులు నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చే కేంద్ర బృందాలు వారికి తీరినప్పుడు నష్టం అంచనా వేయడానికి చుట్టపు చూపుగా రావడం తప్ప రాష్ట్రానికి వస్తున్న పరిహారం అరకొరే. విపత్తుల వల్ల జరిగిన నష్టాన్ని కచ్చితంగా అంచనా వేసేందుకు సరైన నమూనా అను సరించడం లేదు. ఖరీఫ్‌లో పంటలు దెబ్బ తింటే నష్టం అంచనా వేయడానికి రబీలో వస్తారు. రబీ పంటలు దెబ్బ తింటే ఖరీఫ్‌లో వస్తున్నాయి ఈ కేంద్ర బృందాలు.. పైగా నష్టం అంచనా వేయటానికి వచ్చే కేంద్ర బృందాలు రహదారుల పక్కన ఉన్న పంటల పొలాలను మాత్రమే పరిశీలిస్తున్నాయి. మారుమూల గ్రామాలకు వెళ్లటం లేదు. కొన్ని చోట్ల కేవలం ఫొటో ప్రదర్శనలకే పరిమితం అవుతున్నారు. దీనివల్ల పంట నష్టం పూర్తిస్థాయిలో అంచనా వేయటం సాధ్యమా? ఆ మాత్రం దానికి హంగు అర్భాటలతో ఢిల్లీ నుంచి రావడం ఎందుకు? అలాగే కేంద్ర బృందాలు నష్టం అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి అందిస్తే వారు విదిలింపులతో సరిపెడు తున్నారు. విపత్తుల కారణంగా రైతులు ఏటా 50 % మేరకు పంటలు నష్టపోతున్నట్లు సమాచారం. రైతు పెట్టిన పెట్టుబడిలో 10% కూడా నష్టం అందని పరిస్థితి. కేంద్ర ప్రభు త్వం నిబంధనలు రైతును ఆదుకునే విధంగా లేవు. రైతుకు అతి పెద్ద నష్టం విపత్తుల వల్లనే,

దీని నుంచి రైతును రక్షించడానికి మార్గాలు అన్వేషించాలి కేంద్ర ప్రభుత్వం. అట్లాగే అభివృద్ధి చెందుతున్న దేశాలు పురోభివృద్ధి పేరిట పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నాయి. మానవ తప్పిదాల మూలంగానే విపత్తులు వ్యవసాయరంగం వెన్ను విరుస్తున్నాయి.

# మేరునగధీరుడు బల్వంత్ ఫడ్కే

వాసుదేవ్ బల్వంత్ ఫడ్కే దేశంలో చాలా మందికి తెలియని, విని ఉండని పేరు. ఆ త్యాగధనుని గురించి చరిత్ర పుస్తకాలలో కూడా ఎక్కడా కనిపించదు. భారత దేశంలో సాయుధ తిరుగుబాటుకు బీజం వేసిన వ్యక్తి ఆయనే అని, తొలి దేశద్రోహం కేసు నమోదు కాబడింది ఆ ఉద్యమ కారుని మీదే అన్న విషయం తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఆంగ్లేయుల దురాగతాలను ఎదిరించి, శ్వేత జాతీయులపై తుపాకీ ఎక్కుబెట్టిన వీరుడు. బల ప్రయోగం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుండి తరిమి వేయాలని తీర్మానించి, అమలులో ప్రాణాలు అర్పించిన వీర యోధు డు. శక్తివంత మైన బ్రిటిష్ సామ్రా జ్యాన్ని ఒంటిచేత్తో ఎదిరించి, సాయుధ తిరుగు బాటును రేకెత్తిం చి, భారత్‌లో బ్రిటిష్ అధికారాన్ని నాశనం చేసి హిందూ రాజ్యాన్ని పునః స్థాపిస్తా నని ప్రతిజ్ఞ చేసిన మేరు నగధీరుడు. 1879 అక్టోబర్ 22న ఆంగ్ల ప్రభుత్వం మొదటి రాజద్రోహ నేరం మోపబడింది ఈ వీరుడి పైనే కావడం గమనార్హం. వాసుదేవ బల్వంత ఫడ్కే (4 నవం బర్ 1845 %–% 17 ఫిబ్రవరి 1883) బ్రిటీష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు. ఫడ్కే 1845 నవంబర్ 4న ప్రస్తుతం మహారాష్ట్ర లోని రాయ్‌గఢ్ జిల్లాలో ఉన్న పన్వెల్ తాలూకాలోని షిర్ఢోన్ గ్రామంలో మరాఠీ చిత్పవన్ బ్రాహ్మణ రైతుకుటుంబంలో కుటుంబంలో జన్మించిన వాసుదేవ్, ప్రాథమిక విద్య తన గ్రామమైన షిర్ఢోన్ లోనే పూర్తి చేశాడు. హైస్కూల్ విద్యకు పూనాకు వెళ్ళగా ఆంగ్లేయులకు వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడు తున్నాడని 9 వ తరగతి లో బడి నుండి బయటకు పంపారు. పుణే నగరం చేరుకుని మిలటరీ అక్కౌంట్స్ డిపార్టుమెంటులో గుమాస్తాగా 15 సంవత్సరాల పాటు పని చేశాడు. సొంత గడ్డపై వ్యవసాయం చేస్తూ, రైతులపై అధిక పన్నులు విధిస్తున్న ఆంగ్లేయు లకు ఎదురు తిరిగాడు. వలస పాలన నుండి భారత స్వాతంత్ర్యం పొందే లక్ష్యంతో కోలి, బిల్లు, దంగర్ ఆదిగా సుమారు 300 మంది ఆదివాసీ యువకుల సహాయంతో 'రామోషి' అనే విప్లవ తిరుగుబాటు బృందాన్ని రూపొందించి, వారికి యుద్ధ విద్యలపై శిక్షణ నిర్వహిం చాడు. వాసుదేవ్ మొదట ప్రభుత్వ ఖజా నాలపై దాడి చేయడం మొదలు పెట్టాడు. అలా కొల్లగొట్టిన డబ్బును రైతులకు, ఆదివాసీలకు పంచే వాడు. ఆయుధాలు



సమకూర్చు కొనేవాడు. బ్రిటీష్ సైనికులపై హఠాత్తుగా జరిపిన గెరిల్లా దాడుల వల్ల ఏకంగా పుణె నగరం పైనే ఫడ్కే పట్టు సాధించి, పూనాలో బలవంతు డైన తిరుగుబాటు నాయకుడైనాడు. దానితో ఆంగ్లే యులు పెద్దసైన్యం పంపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏకకాలంలో అనేక దాడులను నిర్వహించడానికి వాసుదేవ బల్వంత ఫడ్కే ప్రణాళికలు రచించినా పరిమిత విజయాన్నే అందించాయి. ఒకసారి ఘనూరు గ్రామంలో సైన్యంతో నేరుగా తలప డ్డాడు. వాసుదేవ్ ను పట్టుకుంటే బ్రిటిష్ ప్రభుత్వం బహుమానం ప్రకటిస్తే... బొంబాయి గవర్నర్‌ను పట్టుకున్నందుకు ఫడ్కే ఎదురు బహుమానం ప్రకటించాడు. ప్రతి యూరోపియన్‌ని చంపినందుకు బహుమతిని ప్రకటించాడు. కొన్ని రోజులు పూనాను వదిలి హైదరాబాద్ కు వచ్చాడు. అప్పుడు హైదరాబాద్ పై రోహిల్లాల తిరుగు బాటు జరుగుతున్నది. వాసుదేవ్ వారితో జత కట్టి

నిజాంపై తిరుగుబాటు చేసాడు. రోహిల్లా లతో పాటు అరబ్బులు కూడా ఆయనతో చేతులు కలపారు. కాని ఆంగ్లేయుల గూఢ చారులు వాసుదేవ్ ఆచూకీ తెలుసుకున్నారు. బ్రిటిష్ మేజర్ హెన్రీ విలియం డేనియల్, హైదరాబాద్ నిజాం పోలీసు కమిషనర్ అబ్దుల్ హక్ తదతరులు అవిశ్రాంతంగా ఆయన అచూకి కోసం వెతికారు. 20 జూలై 1879న పండార్‌పూర్ వెళ్తున్న ప్పుడు కలడ్గి జిల్లాలో జరిగిన తీవ్రమైన పోరాటంలో వాసుదేవ్ ను ఒక దేవాలయంలో బంధించారు. ఫడ్కేని విచారణ నిమిత్తం పూణేకు తీసుకెళ్లారు. సర్వజనిక్ కాకా అని పిలువబడే గణేష్ వాసుదేవ్ జోషి ఆయన కేసును వాదించాడు. ఫడ్కేకి జీవిత ఖైదు విధించారు. ఆయన భారత్‌లో ఉంటే ప్రమాద కరమని గ్రహించి, జీవితాంతం ఏడెన్‌లోని జైలుకు తరలించారు. అతనికి సంకెళ్లు వేసి ఏకాంత నిర్బంధంలో ఉంచారు. అక్కడ 13 ఫిబ్రవరి 1883న జైలు నుండి అతను తప్పించుకున్నా మళ్ళీ వెంటనే తిరిగి స్వాధీనం చేసు కున్నారు బ్రిటీష్ పోలీసులు. అప్పటి నుంచి నిరహార దీక్ష చేస్తూ 17 ఫిబ్రవరి 1883న వాసుదేవ బల్వంత ఫడ్కే తుది శ్వాస విడిచాడు. ఫడ్కే భారత సాయుధ తిరుగు బాటు పితామహుడిగా పేరు పొందాడు. స్వతంత్ర ఉద్యమంలో సహ సభ్యులకు స్ఫూర్తిని అందించాడు. ఈ సమయంలో ఆయన కార్య కలాపాలను బంకిం చంద్ర చటో పాధ్యాయ్ రచించిన దేశభక్తి నవల ఆనంద్ మఠ్ లో పొందు పరిచారు. కానీ అప్పటి బ్రిటీష్ వలస ప్రభుత్వం దీన్ని ఆమోదించ లేదు. అందుకని ఈ అంశాలు తొలగించి పుస్తకాన్ని కుదించి ముద్రించా ల్సి వచ్చింది. 1984 లో, భారతీయ పోస్టల్ సర్వీస్ ఫడ్కే గౌరవార్థం 50 పైసల స్టాంపును విడుదల చేసింది. ఆయన గౌరవార్థం దక్షిణ ముంబై లోని మెట్రో సినిమా సమీపంలో ఒక చౌక్ పేరు పెట్టారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# అమెరికా డాలర్ ఆధిపత్యానికి చైనా సవాల్



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

చైనా డాలర్‌కు షాక్ ఇస్తోంది. అమెరికన్ డాలర్ ప్రపంచ వాణిజ్యంలో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న సమయంలో చైనా తన డిజిటల్ రెన్మిన్బీ (ఇ-సీఎన్వై) ద్వారా దానికి గట్టి పోటీ ఇవ్వాలని సన్నద్ధమవుతోంది. ఈ డిజిటల్ కరెన్సీ ద్వారా డాలర్‌పై ఆధారపడకుండా స్థానిక కరెన్సీలతో నేరుగా వాణిజ్య లావాదేవీలు జరిపే అవకాశం కల్పించడమే లక్ష్యం. ప్రపంచ దేశాలు అమెరికా సుంకాల ఒత్తిడిని ఎదుర్కొంటున్న వేళ చైనా ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటోంది. అమెరికా–చైనా వాణిజ్య యుద్ధం ముమ్మరం అవుతున్న సందర్భంలో డాలర్‌కు ప్రత్యామ్నాయ ఆర్థిక వ్యవస్థ అవసరమని అనేక దేశాలు భావిస్తున్నాయి. చైనా ఈ భావనను బలపరుస్తూ తన ఇ-సీఎన్వైని ఆసియాన్ (అసోసియేషన్ ఆఫ్ సౌత్‌ఈస్ట్ ఏషియన్ నేషన్స్), పశ్చిమాసియా దేశాల బ్యాంకులతో అనుసంధానం చేస్తోంది. ఈ వ్యవస్థ పది సెకండ్లలోపు లావాదేవీలను పూర్తి చేస్తుంది. సొసైటీ ఫర్ వరల్డ్‌వైడ్ ఇంటర్‌బ్యాంక్ ఫైనాన్షియల్ టెలికమ్యూనికేషన్స్ (స్విఫ్ట్) ప్రొటోకాల్స్‌కు అతీతంగా పనిచేస్తుంది. బ్లాక్‌చైన్ ఆధారిత డిజిటల్ యువాన్ ద్వారా చైనా కొత్త చెల్లింపు వ్యవస్థను రూపొందిస్తోంది. స్విఫ్ట్ వ్యవస్థ దశాబ్దాలుగా డాలర్ ఆధారిత లావాదేవీలకు వెన్నెముకగా నిలిచింది. కానీ ఇది బ్యాంకుల మధ్య చెల్లింపు ఆదేశాలను మాత్రమే పంపుతుంది. వాస్తవ కరెన్సీ బదిలీ జరగదు. అయితే చైనా సెంట్రల్ బ్యాంకు నెట్‌వర్క్ ద్వారా నేరుగా డిజిటల్ కరెన్సీని తక్షణం బదిలీ చేయగలదు. ఇది వేగవంతం. ఇది చవకగా ఉంటుంది. మధ్యవర్తి బ్యాంకులు అవసరం లేదు. ఛార్జీలు లేవు. సమయం వృథా కాదు. చైనా ఈ వ్యవస్థ ద్వారా డాలర్ ప్రాబల్యానికి మూడు ప్రధాన స్తంభాలను సవాల్ చేస్తోంది. మొదటిది చమురు వాణిజ్యం. రెండవది స్విఫ్ట్ మధ్యవర్తులు. మూడవది డాలర్ విలువ కట్టే నిల్వలు. ప్రపంచ వాణిజ్య విలువలో దాదాపు 38 శాతం ఈ నెట్‌వర్క్‌కు అనుసంధానం కాగలదని యాక్సిస్ బ్యాంకు రిటైర్డ్ వైస్ ప్రెసిడెంట్ నరీందర్ కుమార్ భాసిన్ అంచనా వేశారు. ఇది కేవలం ఆర్థిక పోటీ కాదు. సమాంతర ఆర్థిక ప్రపంచాన్ని సృష్టించడమే. అయితే ఈ వ్యవస్థకు రిస్కులు లేకపోలేదు. చైనా చెల్లింపు నెట్‌వర్క్ ఉపయోగించే దేశాల లావాదేవీ డేటా చైనా నియంత్రణ సంస్థలకు బహిర్గతమవుతుంది. ఇది చైనా సాంకేతిక మౌలిక సదుపాయాలపై ఆధారపడేలా చేస్తుంది. ఫలితంగా ఆ దేశాల ఆర్థిక స్వాతంత్ర్యం పరిమితం అవుతుంది. ఇది ఒక రకమైన డిజిటల్ ఆధిపత్యం కావచ్చు. చైనా ప్రభుత్వం ఈ డేటాను రాజకీయ ఒత్తిడి కోసం ఉపయోగించవచ్చు. ఇది దేశాలకు ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికే బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌత్ ఆఫ్రికా), ఆసియాన్ దేశాలు ఇ-సీఎన్వైని పరీక్షిస్తున్నాయి. 2024 నాటికి 260 మిలియన్ యూజర్లు ఈ డిజిటల్ కరెన్సీని ఉపయోగించారు. మొత్తం 250 బిలియన్ డాలర్ల లావాదేవీలు జరిగాయి. ఇది పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా (పీబీఓసీ) డేటా ప్రకారం. అమెరికా–చైనా టెక్ యుద్ధం ముమ్మరంగా ఉండటంతో ఈ మద్దతు మరింత పెరుగుతుంది. అమెరికా సుంకాలు పెంచడంతో చైనా ఉత్పత్తులపై ఒత్తిడి పెరిగింది. దీని ప్రభావం ఇతర దేశాలకు కూడా వ్యాపించింది. డాలర్ లేకుండా వాణిజ్యం చేయాలంటే ఇ-సీఎన్వై ఒక మార్గం. రెండు దేశాల మధ్య స్థానిక కరెన్సీలతో లావాదేవీలు జరిగితే ఖర్చులు తగ్గుతాయి. వాణిజ్యం చవకగా మారుతుంది. డాలర్ మార్పిడి రేటు రిస్క్ తప్పుతుంది. ఇది పరోక్షంగా డాలర్ ఆధిపత్యాన్ని దెబ్బతీస్తుంది. కానీ డాలర్ ఆధిపత్యం అంత సులభంగా తగ్గదు. 2024 స్విఫ్ట్ రిపోర్ట్ ప్రకారం ప్రపంచ లావాదేవీలలో 88 శాతం ఇంకా డాలర్‌లోనే జరుగుతున్నాయి. యూరో 7 శాతం మాత్రమే. రెన్మిన్బీ కేవలం 3 శాతం. అంతర్జాతీయ నిల్వలలో డాలర్ వాటా 59 శాతం. రెన్మిన్బీ 2.5 శాతం మాత్రమే. చైనా ఆర్థిక వ్యవస్థ పెద్దదైనా దాని కరెన్సీ అంతర్జాతీయంగా పూర్తి నమ్మకం సంపాదించలేదు. రాజధాని నియంత్రణలు, పారదర్శకత లోపం, రాజకీయ రిస్కులు అడ్డుపడతాయి. చైనా కలలు పెద్దవి. డాలర్‌ను పక్కన పెట్టి సమాంతర ఆర్థిక ప్రపంచం సృష్టించాలని ఆశిస్తోంది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ) ద్వారా ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలతో ఆర్థిక బంధాలు బలోపేతం చేసుకుంటోంది. ఈ దేశాలు డాలర్ ఆధారిత ఆంక్షల నుంచి బయటపడాలని కోరుకుంటున్నాయి. రష్యా ఉక్రెయిన్ యుద్ధం తర్వాత స్విఫ్ట్ నుంచి రష్యాను తొలగించడం ఈ భయాన్ని మరింత పెంచింది. ఇప్పుడు రష్యా–చైనా మధ్య 90 శాతం వాణిజ్యం రూబుల్, రెన్మిన్బీలలో జరుగుతోంది. భారత్ కూడా రూపీ ద్వారా వాణిజ్యం ప్రోత్సహిస్తోంది. రష్యా, యూఏఈ, శ్రీలంకతో ఈ ఒప్పందాలు కుదుర్చుకుంది. కానీ ఇ-సీఎన్వైతో భారత్ ఇంకా అప్రమత్తంగా ఉంది. డేటా భద్రత, చైనా ఆధిపత్యం ఆందోళన కలిగిస్తున్నాయి. బ్రిక్స్ లోపల ఒక సాధారణ చెల్లింపు వ్యవస్థ రావచ్చు. కానీ అది ఇ-సీఎన్వై ఆధారితమా లేక స్వతంత్రమా అన్నది స్పష్టం కాదు. చైనా డిజిటల్ యువాన్‌ను బలోపేతం చేసుకోవడానికి ఇంకా చాలా మార్గాలు అన్వేషిస్తోంది. హాంకాంగ్, మకావులో పైలట్ ప్రాజెక్టులు సఫలంగా సాగుతున్నాయి. సింగపూర్, థాయ్‌లాండ్‌లతో క్రాస్–బోర్డర్ టెస్టులు జరుగుతున్నాయి. 2022 ఒలింపిక్స్ సమయంలో బీజింగ్‌లో టూరిస్టులు ఇ-సీఎన్వై ఉపయోగించారు. ఇది అంతర్జాతీయ గుర్తింపు పెంచింది. అయితే ప్రపంచ దేశాలు చైనాను ఎంతవరకు నమ్మగలవు? ఇదే ప్రధాన ప్రశ్న. అమెరికా డాలర్ నమ్మకానికి కారణం దాని స్థిరత్వం, ఓపెన్ మార్కెట్, స్వతంత్ర సెంట్రల్ బ్యాంక్. చైనా పీబీఓసీ పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ఉంది. కరెన్సీ విలువను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. ఇది అంతర్జాతీయ విశ్వాసాన్ని తగ్గిస్తుంది. మరోవైపు డాలర్ ఆధిపత్యం కూడా సవాళ్లు ఎదుర్కొంటోంది. అమెరికా జాతీయ రుణం 35 ట్రిలియన్ డాలర్లు దాటింది. ఇది డాలర్ విలువపై ఒత్తిడి తెస్తుంది. ఇంఫ్లేషన్, వడ్డీ రేట్లు పెరగడం వల్ల డాలర్ ఆకర్షణ తగ్గుతుంది. ఈ ఖాళీని చైనా నింపుకోవాలని చూస్తోంది. ముగింపుగా చెప్పాలంటే చైనా డిజిటల్ రెన్మిన్బీ ద్వారా డాలర్‌కు గట్టి పోటీ ఇస్తుంది. ఇది సాధ్యమే. కానీ పూర్తి విజయం ఇంకా దూరం. నమ్మకం, సాంకేతిక ఆధారం, రాజకీయ స్థిరత్వం అవసరం. సమాంతర ఆర్థిక ప్రపంచం రావచ్చు. కానీ అది డాలర్‌ను పూర్తిగా తొలగించదు. బహుళ కరెన్సీ వ్యవస్థ ఆవిర్భవించవచ్చు. భవిష్యత్తు ఆసక్తికరంగా ఉంటుంది.

# అపర అన్నవరం... మరో శబరి మల

"శ్రీ రత్నగిరీశాయ గౌతమీ తీరవాసినే, ఆదినారాయణాయ శ్రీసత్య దేవాయ మంగళమ్", తెలంగాణ ప్రాంతంలోనే అరుదైనదై, పవిత్ర గోదావరి నదీ తీరాన గుట్టపై వెలసి, సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి 11కిలో మీటర్ల దూరాన మంచిర్యాల జిల్లా సరిహద్దున దండేపెల్లి మండలం గూడెం వద్ద భక్తుల పాలిటి వరదునిగా వాసి కెక్కిన సర్వజన బాంధవుడైన గూడెం రమా సహిత సత్యనారాయణ స్వామి కార్తీక పౌర్ణమి జాతర వేడుకలు నవంబర్ 3 నుండి అత్యంత వైభవంగా జరుగ నున్నాయి. పూర్వము గూడెం గ్రామ వాస్తవ్యుడైన శ్రీ గోవర్ధన పెరుమాండ్ల స్వామి అనే చాత్తాద శ్రీ వైష్ణవునికి శ్రీ స్వామి, స్వప్న దర్శనం గావించి, మీగ్రామ శివారు రాట్నపు చెవులు కొండపై వెలిశాను అని చెప్పారట. అది స్వప్నమే కదా! అని విశ్వసించక మిన్నకుండి నాడట. కాని మరునాడు స్వప్నములో మళ్ళీ స్వామి రావడంతో... పెరుమాండ్ల స్వామి కొండ ఎక్కి, స్వామి వెలసిన చోటు కోసం వెతక నారంభించి తిరిగి తిరిగి ఎంత వెతికినా 'జాడ తెలియక పోవడంతో సాయంత్రం ఇంటి కేగి నిద్రకు ఉపక్రమించగా, నీవుండే జాడ తెలుసుకునేంత జ్ఞానము నాకెక్కడిది స్వామి? నన్ను మన్నించి దర్శనమివ్వు! అని మనసులో తలచుకొని నిద్రించడం జరిగింది. ఆ రాత్రి స్వప్నములో స్వామి అగుపించి ఆ కనపడుతున్న అదే రాట్నపు చెవుల కొండపై ఒక చిన్ననీటి కొలను (సారితే) దానికి దగ్గరగా ఉత్తర దిశలో ఉన్న గుహలో నేనున్నాను అని చెప్పి అదృశ్యమైనాడు. తెల్ల వారగానే ఆతృత పట్ట జాలక కొండపై వేగి కలలో అగుపించిన గుహలో వెదికితే, గుహలో చిన్న విగ్రహం దర్శన మిచ్చింది. విగ్రహన్ని వెంటనే పెరుమాళ్లు పరుగున వెళ్ళి గోదావరిలో శుచిగా స్నానమాచరించి పూజా ద్రవ్యాలతో కొండ చేరుకొని



విగ్రహమున్నచోట శుభ్రపరచి స్వామివారికి అభిషేకాదులు, పూజలు జరిపి నైవేద్యం పెట్టగా, విషయం తెలుసుకున్న. గ్రామ ప్రజలు కొండను చేరుకొని స్వామి దర్శనం చేసుకున్నారు. దైవ ప్రభావము చేత వారి కోరికలన్నియు తీరాయట.

ఇలా కొండ పై దేవుడు వెలిశాడన్న వార్త ఊరూరా పాకి అందరూ దర్శనానికి రావడం మొక్కడము భక్తుల కోర్కెలు తీరడము, పెరుమాండ్లు ప్రతి రోజు స్వామి వారికి పూజాధికాలు, నిర్వహించడము ద్వారా స్వామి మహత్యము తొందరలో అందరికి తెలిసి పోవడము జరిగింది. రోజులు గడిచిన కొలది శ్రీ పెరుమాండ్లు స్వామి ఆలోచించి శ్రీ సత్యనారాయణ స్వామి, రమాదేవి విగ్రహాలు పెద్దవి చేయించి భక్తుల సహకారముతో ఆలయ నిర్మాణము గావించి శ్రీ క్రోధి నామ సంవత్సర మాఘ శుద్ధ దశమి (1964) లో విగ్రహ ప్రతిష్ట చేశారు. కొండ పైకి వెళ్ళుటకై దారి, మంచి నీటి బావి త్రవ్వించారు. నాటి నుండి అసంఖ్యాక భక్తుల కోర్కెలు తీర్చుతూ శ్రీ స్వామి వారు నిత్య వినూత్న కళలతో వెలుగొందు చున్నాడు. ఈ దేవాలయము తెలంగాణలో ఎంతో ప్రసిద్ధి గాంచిన ఏకైక శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయము. కొండకు దాదాపు 1.కి.మీ. దూరాన పరమ పవిత్రమైన గోదావరి నది ప్రవహిస్తున్నది. భక్తులు అందు స్నానమాచరించి శ్రీ స్వామి వారిని దర్శించుకొనుట పరిపాటి. ఈ దేవస్థానములో ఎక్కువ సంఖ్యలో శ్రీ స్వామి వారి వ్రతమును చేసుకుంటారు. కుంకుమార్చనలు, అష్టోత్తరములు, అభిషేకము, హారతులు, ఇత్యాది అర్చనలు చేయించుకొని భక్తులు భగవదనుగ్రహ పాత్రులు అవుతున్నారు. గోదావరి తీరాన ఒక గుట్టపై సత్యనారాయణ స్వామి, అదే ప్రాంతంలో పక్కన ఎత్తైన ప్రదేశంలో అయ్యప్ప స్వామి వెలసి, తెలంగాణలో అపర అన్నవరంగా, మరో శబరిమలైగా పెరిన్నకగన్న గూడెం గుట్ట విశేష ప్రాధాన్యత కలిగి ఉంది. కార్తీక పౌర్ణమి జాతర నిర్వహణకై దేవస్థానం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు, అర్చకులు, కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాల నిర్వహణకై తగు ఏర్పాట్లు గావిస్తున్నారు. మారహిత శ్రీసత్యనారాయణ స్వామి ఆలయంలో ఈ నెల 5న కార్తీక పౌర్ణమి రోజున నిత్య హవనం, బలిహరణం, మహా పూర్ణాహుతి, యజ్ఞ పరి సమాప్తి, మహదాశీర్వచనం, తీర్థ ప్రసాదాల వితరణ తదితర ఉత్సవ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో మంచిర్యాల, కరీంనగర్, జగిత్యాల ఆర్టీసీ వారు ప్రత్యేకంగా బస్సులు నడప నున్నారని ఈఓ శ్రీనివాస్ సంకటాల వివరించారు.

# స్థానిక సమస్యలపై బీజేపీ దీక్ష -జయప్రదం చేయండి

**– బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్**



రాయపర్తి నవంబర్ 3(వుదయం ప్రతినిధి): భారతీయ జనతాపార్టీ (బీజేపీ) రాయపర్తి మండల కార్యవర్గ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు పాలనా వైఫల్యం కారణంగానే నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడి ప్రజలు నిత్యం సమస్యలతో బాధపడుతున్నారు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇళ్ళు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే అధికారులను క్షేత్ర స్థాయి కి పంపి పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో పర్యటించి రైతుల వివరాలు సేకరించి తక్షణమే నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, తీవ్రంగా నష్ట పోయిన రైతులకు ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకొని బీజేపీ పట్ల సానుకూల దృక్పథం తో ఉండే విధంగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల ఆరో తేదీన బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ నేతృత్వంలో 24గంటల దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అని, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు కన్నెకంటి క్రిష్ణారెడ్డి, గడ్డం నరేంధర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎనగందుల శ్రవన్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మందపురి రాజు, మండల పధాధికారులు వీర బ్రహ్మం, రాజశేఖర్, అశోక్, సందీప్, సురేష్, దినేష్ రాకేష్ సిద్దు నరేష్ వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**–అదనపు కలెక్టర్ డి.వేణు**

**–ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**



పెద్దపల్లి,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ): అర్జీల పరిష్కారం సత్వరంగా చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన గుండ రమేష్ తాను కల్లు గీత కార్మికుడని, ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం కలిగిందని పరిహారం ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నాడు. ఈ దరఖాస్తును ఎక్సైజ్ శాఖకు పంపిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బి. రవికుమార్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోగా, వారధి సొసైటీకి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామానికి చెందిన ఎం. సమ్మక్క ఒంటరి మహిళగా ఆర్థిక సహాయం కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన డి. శంకరయ్య హనుమాన్ దేవాలయం దగ్గర రెండు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని ఫిర్యాదు చేయగా, ఎక్సైజ్ శాఖకు రాస్తూ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారస్తులకు గుర్తింపు కార్డులు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ నవంబర్ 3 (వూదయం ప్రతినిధి): ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డుల పంపిణీ చేశారు. సోమవారం ఎమ్మెల్యే స్వయంగా వ్యాపారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వీధి వ్యాపారులకు తైబజార్ రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ప్రజలను కోరారు. చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని, అందుకే మీ పిల్లలు ఎంతవరకు చదువుతామంటే అంత వరకు చదివించాలని ఆయన చెప్పారు. ఆరోగ్య భీమా ఉన్న ప్రతి ఒక్కరు ధైర్యంగా జీవించగలరని, అందరూ ఆరోగ్య భీమా పొందాలని సూచించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపిస్తూ, ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి పేదవారికి సొంతింటి కల నెరవేరుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని దీవించాలని, మాకు మీరంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే గారు కోరారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఇంచార్జి గోనెల శ్రీనివాస్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు చిన్న, ఉమర్ , మునీర్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం సభ్యులు ఎం చందు, ఎన్ వెంకటేష్, ఆంజనేయులు , అన్నపూర్ణ, జగదీష్, సి.కృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అర్బన్ పార్క్ లో ఉన్న మూగజీవాలకు రక్షణ ఏది

**–అర్బన్ పార్క్ అధికారుల నిర్లక్ష్యం వల్లే మృత్యువాతలో జింకలు**



సత్తుపల్లి నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): సత్తుపల్లి అర్బన్ పార్క్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆదివారం జరిగిన సంఘటనలో అర్బన్ పార్క్ నుంచి రోడ్డు మీదకు వచ్చిన రెండు చుక్కల జింకలు ఆర్టీసీ బస్సును ఢీకొని గాయ పడ్డాయి వీటికి సత్తుపల్లి పశువైద్యాధికారి డాక్టర్ శశిదీప్ వైద్యం అందించారు . రెండు జింకలలో ఒకటి చుక్కల జింక మరణించింది ఆ జింకను ఫారెస్ట్ అధికారులు ఖననం చేశారు . రెండు జింక ప్రాణాపాయ స్థితిలో వైద్యం పొందుతుంది. ఇటువంటి ఘటనలు సత్తుపల్లిలో ఎన్నోసార్లు జరిగిన అర్బన్ పార్క్ సిబ్బంది గానీ, ఫారెస్ట్ అధికారులు గాని సరైన చర్యలు తీసుకోకపోవడం వలన మూగజీవాలకి ఎన్నోసార్లు ప్రాణాలు కోల్పోతున్నాయి . ఎప్పటికైనా ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ సిబ్బంది ముదురు మొద్దు నిద్ర నుంచి మేల్కొని మూగజీవాలను కాపాడాలని జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . ఇటువంటి సంఘటన ఇంకా పునరావృతం అయితే కొన్ని రోజుల్లో అర్బన్ పార్కులో పిల్లలు చూడటానికి ఒక్క జింక కనపడదు ముందు ముందు తరాల్లో చుక్కల జింకలు అంటే పుస్తకాల్లో రాసుకోవడానికి చెప్పుకోవటానికి పరిమితమైతుందని జంతు ప్రేమికులు గొంతు ఎత్తి గోశిస్తున్నారు. ఈ విషయమై ఫారెస్ట్ అధికారులు అర్బన్ పార్క్ సిబ్బంది లోతుగా ఆలోచించి మూగజీవాలను కాపాడాలని సత్తుపల్లి ప్రజలు కోరుకుంటున్నారు. ఇంకా ఎన్ని మూగజీవాలు చనిపోతా ఉంటే అధికారులు చూస్తూ ఉంటారు ఇకనైనా మేల్కొని ఈ మూగ జీవాలు చనిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

# నూతన ఎంపీడీవో కావ్యను సత్కరించిన వేంసూర్ మండల అధికారులు



సత్తుపల్లి నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): ఇటీవల గ్రూప్1 పరీక్షలో అర్హత పొంది నూతనంగా వేంసూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డి.కావ్యను వేంసూరు మండల అధికారులు శాలువాతో సత్కారించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ జయలక్ష్మి తాసిల్దార్ మాణిక్ రావు ఏవో రామ్మోహన్రావు ఈ ఓ ఆర్ డి రంజిత్ కుమార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత రాణి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాంబాబు పి ఆర్ ఏ ఈ సాయి కృష్ణ ఆర్ ఐ లు ప్రసన్న కుమార్ లక్ష్మయ్య సిహెచ్ఓ వెంకటనారాయణ జి పి ఓ లు సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్న ప్రారంభించిన ఎమ్మెల్యే



మహబూబ్ నగర్, 3 నవంబర్ (వూదయం ప్రతినిధి): సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి వానకాల వరి కొనుగోలు ప్రారంభించారుపా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వారి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. భూత్పూర్( PACS ) సింగిల్ విండో అధ్యక్షులు కదిరె అశోక్ రెడ్డి. తహసీల్దార్ కిషన్. భూత్పూర్ మండల సీనియర్ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ అధికారికై దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్ నగర్ నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): మహబూబ్ నగర్ జిల్లా మెడికల్ అధికారి పోస్టుకై దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే కృష్ణయ్య ఎంబిబిఎస్ డిఏ ఒక ప్రకటనలో కోరారు. ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకం కింద కాంట్రాక్టు ప్రాతిపదికన ఒక సంవత్సరం పాటు మెడికల్ అధికారి ఎంబిబిఎస్ మొబైల్ మెడికల్ యూనిట్ నందు మెడికల్ అధికారిగా పనిచేయుటకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన కోరారు. కాగా ఈ నెల 10న ఉదయం 12 గంటల నుండి సాయంత్రం5గంటల వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఐడిఓసి కార్యాలయంలో రూమ్ నంబర్ 201 లో ఇంటర్వ్యూ ఉన్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్,జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఆయన కోరారు.

# చేవెళ్ల మీర్జాగూడ బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం

**–తెలంగాణ రాష్ట్ర బిజెపినాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**
**–మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి**
**–క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి**
**–21 మంది ప్రయాణికులు మృతి చెందడం అత్యంత బాధాకరం**
**–వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా**



చేవెళ్ల,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ):మండలం మీర్జాగూడ వద్ద రోడ్డు బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు చనిపోవడం అత్యంత బాధాకరం తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి గారు పేర్కొన్నారు బస్సు ప్రయాణికులపై టిప్పర్ లో ఉన్న కంకర పడిపోవడంతో 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన తీవ్ర విషాద ఘటన కలిచివేసిందని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శ

**–నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల.**



ఖానాపురం, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రానికి చెందిన డెంకల రాములు ఇటీవలే మృతిచెందగా మృతుని చిత్రపటానికి నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వీరమనేని సాగర్ రావు, గుగులోతు జగన్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె. ముస్తఫా, మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీను, గ్రామపార్టీ అధ్యక్షుడు ఎర్ర వరదరాజు, నాయకులు రాగం సాంబయ్య, కందుల సాంబయ్య, షాగంటి వెంకటేశ్వర్లు, పాలెల్లి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్స్ బకాయిలు విడుదల చేయాలి

**–బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్**




: పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి : బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్

హసన్ పర్తి, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) : హన్మకొండ జిల్లా కేంద్రంలోని భీమారంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ల బకాయిలు విడుదల చేయాలి కోరుతూ బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంజాల రేవంత్, బీసీ అజాది ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్ ఆధ్వర్యంలో ర్యాలీ,ధర్నా చేశారు. ఈ సందర్భంగా పంజాల రేవంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బకాయి ఉన్న 8వేల కోట్ల ఫీజు రియంబర్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కమీషన్ల కోసం కాంట్రాక్టు వాళ్ళకు బిల్లులను విడుదల చేసింది కానీ 20లక్షల పైచిలుకు చదువుతున్న విద్యార్థులకు మాత్రం ఫీజు రియంబర్స్ బిల్లులు విడుదల చేయడం లేదు. దీని వల్ల విద్యార్థులు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నత చదువులు కోసం వెళ్ళడానికి కాలేజీ యజమాన్యాలు విద్యార్థులను ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్ ఇస్తం అని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఆస్తులను తాకట్టు పెట్టి సర్టిఫికేట్స్ తీసుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడింది. చరిత్రలో మొదటిసారి కాలేజీ యజమాన్యాలు ప్రభుత్వానికి అల్టిమేట్ జారీ చేయడం సిగ్గుచేటు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగిరాకపోతే రాబోయే రోజుల్లో బీసీ అజాది స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థిని కదిలించి సచివాలయన్ని ముట్టడి చేస్తాం. ఫీజు రియంబర్మెంట్స్ విడుదల చేసే వరకు మా పోరాటం ఆగదు. ఈ ధర్నా కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముధుసూదన్ రాజు , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి లక్ష్మణ్ రావు,జిల్లా అధ్యక్షులు మనోహర్ ,విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి ,మండల అధ్యక్షులు శివ కుమార్,కుమారస్వామి, సుమంత్,శ్రీపతి, సాయి కుమార్, కమిటీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వరంగల్, నవంబర్ 03 (వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ నగరంలోని శంభునిపేట లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009-2010 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. 15 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనం వేడుకల్లో కలుసుకొని తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. తమకు పాఠాలను బోధించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ప్రస్తుతం చదువుకున్న విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఈ సమ్మేళనాలు ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని ఇనుమడింప చేయడానికి ఉపయోగపడతాయన్నారు. లక్ష్యసాధనకు పూర్వ విద్యార్థులు శ్రమించాలని కోరారు. పూర్వ విద్యార్థులు తమ తమ పిల్లలకు మంచి చదువును అందించాలని.. వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జీవిత ప్రయాణంలో ఎదురైన సమస్యలను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి.. ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారులి ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, ఉపాధ్యాయులు.. బండ రవీందర్, పెరుమాండ్ల సాంబమూర్తి, భాస్కర్, రవీంద్రబాబు, తిరుపతి, శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# జాతీయ రహదారి పై పత్తి రైతుల ఆందోళన



గద్వాల నవంబర్ 3 (వుదయం ప్రతినిధి )అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండల పత్తి రైతన్నలు సోమవారం 44వ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు ఉండవెల్లి మండలం శివారులోని జాతీయ రహదారి ప్రక్కన శ్రీ వరసిద్ధి వినాయక సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రంలో ఎకరాకు 12 క్వింటాలు బదులు 7 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేయడంతో జాతీయ రహదారిపై రైతుల ధర్నా చేశారు ఎకరాకు 12 క్వింటాల పత్తి కొనుగోలు చేయాలంటూ రైతుల డిమాండ్ చేశారు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని పత్తి రైతులు 44వ జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు అకాల వర్షాల కారణంతో పత్తి కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోతున్నారు అకాల తుఫాను వర్షాల కారణంగా పంట దిగుబడే నామమాత్రంగా వచ్చిన నిబంధనల పేరుతో పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 44వ జాతీయ రహదారిపై రైతులు ధర్నా చేస్తుండడంతో నాలుగు కిలోమీటర్ల వరకు భారీగా ట్రాఫిక్ జామ్ అయింది నిన్నటి వరకు 12 క్వింటాలుకు ఎకరం అనుమతులు ఇచ్చిన అధికారులు నేటి నుంచి ఆరుకింటాలకే అనుమతులు ఉన్నాయంటూ పత్తి కొనుగోలు నిరాకరించారు. దీంతో రైతులు 44వ జాతీయ రహదారిపై ధర్నా చేసి నిరసన తెలిపారు. అలంపూర్ సీఐ రవిబాబు ఎస్సై శేఖర్ తన సిబ్బందితో 44వ జాతీయ రహదారిపై రైతులు చేస్తున్న ధర్నాను రైతులతో మాట్లాడి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

# అక్షయపాత్ర సేవలు మరువలేనివి ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్ నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):అక్షయపాత్ర సేవలు మరువలేనివి అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ భారతదేశంలో సేవలందిస్తున్న ప్రముఖ లాభాపేక్షలేని సంస్థ ఇది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆకలి వల్ల చదువుకు దూరం కాకుండా పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించటం ఈ అక్షయపాత్ర సంస్థ ముఖ్య లక్ష్యం అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం హన్వాడ మండలంలోని వేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరం అని, ఆకలితో ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగకుండా అక్షయపాత్ర ఫౌండేషన్ చేస్తున్న సేవ అభినందనీయం అని ఆయన చెప్పారు. అందుకు నిర్వాహకులకు మనస్ఫూర్తిగా శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పారిశ్రామిక గోనెల శ్రీనివాసులు,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి మహేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మైత్రి యాదయ్య, మహిళా అధ్యక్షురాలు నవనీత, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య,రఘు దాసరి, ఎంఇఓ గోపాల్ నాయక్, అక్షయపాత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు

**–సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్**



సత్తుపల్లి నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): సింగరేణి సత్తుపల్లి ఉద్యోగులు ఎదురుచూస్తున్నటువంటి సత్తుపల్లి ఏరియా ఏర్పాటు జి.ఎం నియామకనికి సహకరించినందుకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ మరియు ఐఎన్టియుసి నాయకులు. బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లిలో 2005 లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించారని తెలియజేస్తూ సింగరేణిలోనే అత్యధికంగా సత్తుపల్లి నుండి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి సంస్థ సత్తుపల్లి ఏరియా ఏర్పాటు జి.ఎం నియామకానికి ఉత్తర్వులు జారీచేసిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి ఏరియా ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు బట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ రీజినల్ సెక్రెటరీ ఆల్బర్ట్ లకు కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ మల్లారపు కొమరయ్య రామారావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసీ నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి నాయకులు కోటి ఐ వి రెడ్డి మురళి రాము వెంకటస్వామి సతీష్ శ్రీకాంత్ రాంబాబు రాజేందర్ గోపి శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారి అభివృద్ధి ద్వారా ప్రజలకుసౌకర్యాలుపెంపొందిస్తాంఎమ్మెల్యే

**–రూ.2 కోట్ల వ్యయంతో నూతన రహదారి నిర్మాణానికి శ్రీకారం**



ఊర్కొండ,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ): రాచాలపల్లి–మాదారం రహదారి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గంలోని రాచాలపల్లి నుండి మాదారం వరకు రూ.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మాణం జరుగుతున్న రహదారి పనులను నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి ద్వారా ప్రజలకు సౌకర్యాలు పెంపొందించడం ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ రహదారి పూర్తయ్యే సరికి రవాణా సౌకర్యం మెరుగై, రైతులు తమ పంట ఉత్పత్తులను సులభంగా మార్కెట్లకు తరలించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలు అభివృద్ధి పనుల పట్ల చూపుతున్న ఆనందం తనకు ప్రేరణగా ఉందని ఎమ్మెల్యే గారు అన్నారు. ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా దృఢంగా ముందుకు సాగేందుకు తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేళ్లచెరువు లో కామెర్ల వ్యాధితో బాలుడు మృతి

**–పట్టించుకోని ఆరోగ్య సిబ్బంది**

**–కన్నీరు,మున్నీరు అవుతున్న తల్లిదండ్రులు**



మేళ్లచెరువు/ హుజూర్నగర్ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు గ్రామంలో ఆరెంజ్ స్కూల్లో గత పది రోజుల కింద 22 మంది పిల్లలకు ఆ స్కూల్లో వాటర్ తాగి అనారోగ్యం పాలయ్యారు. అది జరిగి పది రోజులు అవుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినటూ వ్యవహరించి ఆ స్కూల్లో వాటర్ ప్రాబ్లం కావడం వల్ల జాన్డీర్స్ ప్రాబ్లం, లివర్ ప్రాబ్లం, కామెర్ల ప్రాబ్లం, ఇలా కొత్త,కొత్త అనారోగ్యాలు పాలై పిల్లలు మృత్యువాత పడుతున్నారు, ఇంతవరకు ఆరోగ్య సిబ్బంది ఏమి జరిగిందని కూడా కనీస వసతులు హాస్పటల్కి,తల్లిదండ్రులు, శంబిరెడ్డి, స్వాతి, తీసుకెళ్లి టెస్టులు చేపించగా కిడ్నీల ప్రాబ్లం లివర్ ప్రాబ్లం జాన్డీర్ ప్రాబ్లం ఉందని డాక్టర్ నిర్ధారించి ట్రీట్మెంట్ మొదలు పెడుతున్న టైం లో ఆ బాలుడు మృత్యువాత పడ్డాడు.ఆరంజ్ స్కూల్లో చదువుతున్న, తల్లిదండ్రులు, తమ పిల్లలకు ఏం జరుగుతుందా అని, భయాందోళనకు గురవుతున్నారు, ఇప్పటికే, ఒక్కొక్క విద్యార్థి కి, రెండు లక్షల నుంచి మూడు లక్షల ఖర్చు చేశామని తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు, ఇకనైనా అధికారులు స్పందించి, ఆరంజ్ స్కూలును తక్షణమే బంద్ చేసి, ఆ పిల్లలకు పూర్తిగా కల్పించకపోవడం, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇట్టి విషయము గురించి స్థానిక ప్రభుత్వ వైద్యురాలిని వివరము అడుగగా ఈ విషయము గురించి మాకు సమాచారం అందగానే మేము మా సిబ్బందితో పాఠశాలకు వెళ్లి అక్కడ 12 వాటర్ శాంపిల్స్ సేకరించామని తెలిపారు. శాంపిల్స్ పరిశోధనలో ఏమీ లేదని అంతా బాగుగానే ఉన్నదని తెలిపారు. మరి శాంపిల్స్ గురించి ప్రెస్ నోట్ గాని, స్కూల్ యాజమాన్యానికి గాని, తల్లిదండ్రులకు గాని తెలిపారా అని అడగగా దానికి తన నుంచి ఎవరికీ ఇవ్వలేదని తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం, గత రెండు రోజులుగా, షాగంరెడ్డి సుజిత్ రెడ్డి యూకేజీ 6 సంవత్సరాల బాలుడు, అనారోగ్యంతో బాధపడుతుండగా నయమైనంతవరకు, స్కూలు యాజమాన్యంపై, చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులు వారి యొక్క బాధను చెప్పుకొస్తున్నారు, కూలి పనులకు వెళ్లి, మా పిల్లలు ప్రయోజకుల అవ్వాలని, మా కష్టాన్ని కూడా, లెక్కచేయకుండా మా పిల్లల భవిష్యత్తు బాగుండాలని, అహర్నిశలు కృషి చేస్తుంటే, ఈ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం, నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించి, మా పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఆ పిల్లల తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు. ఇకనైనా స్థానిక ఆరోగ్య సిబ్బంది,డిఎంహెచ్వో, మరియు కలెక్టర్ వెంటనే స్పందించి మాకు తగిన న్యాయం చేయాలని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు అవగాహన కార్యక్రమం



నారాయణపేట టౌన్ నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): నారాయణపేట జాజ పురం రైతు వేదిక లో ఆయిల్ ఫామ్ పై రైతులకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కోపరేటివ్ డిపార్ట్మెంట్ పిఏసిఎస్ చైర్మన్ సెక్రటరీ సిబ్బంది రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ పంటపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన శాఖ జిల్లా అధికారి డిడి నోడల్ ఆఫీసర్ సాయిబాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్,ఆయిల్ ఫామ్ జిల్లా ప్రత్యేక అధికారి సత్యనారాయణ ప్రతి మండలంలో 100 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకు ప్రణాళిక చేయాలని అధికారులకు అదనంగా టార్గెట్ ఇచ్చారు.ఈ కార్యక్రమం గురించి జిల్లా అధికారి సాయిబాబా మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ లాభాలను అంతర పంటలు వేసుకొని అధిక లాభాలు సంపాదించడానికి రైతులకు ఆర్థికంగా తోడ్పాటు అవుతుంది అన్నారు. ఆయిల్ ఫామ్ పంట ఒక్కసారి మొక్కనాటుకుంటే 30,35 సంవత్సరాల వరకు దిగుబడి నిరంతరంగా ఆయిల్ ఫామ్ గెలలు దిగుబడి అవుతుంది అన్నారు. రైతుకు ఆర్థికంగా ప్రతి సంవత్సరము ఎకరానికి లక్ష యాభై వేల నుండి 2 లక్షల వరకు ఉత్పత్తి లాభం జరిగే అవకాశం ఉన్నందున ఏ పంటకు రాని ఆయిల్ ఫామ్ లో మినిమం గ్యారంటీ పంట వస్తుంది అని రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ రైతు సంఘాల నాయకులు, రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, ఆకుల వెంకటప్ప టంగు విశ్వనాథ్, జిలాల్ పూర్ చింతల్ రెడ్డి,మన్నె లక్ష్మీకాంత్, కాట్రే రాము,గొడుగు లక్ష్మీనారాయణ, సింగారం నరసింహులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాల కోసం పత్తి కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించాలి

**–ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



ఊర్కొండ,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ): నాగర్ కర్నూల్ జిల్లా ఉరవకొండ మండలం పత్తి రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది: ఎమ్మెల్యే జగబోయిన్పల్లి గ్రామంలోనీ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి.ఉర్కొండ మండలంలోని జగబోయిన్పల్లి గ్రామంలో ఉన్న మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పత్తి రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పత్తి పంటకు సరైన ధర లభించేలా, రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాలను సమయానికి ప్రారంభించామని అన్నారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పత్తిని విక్రయించి న్యాయమైన ధర పొందాలని సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఎమ్మెల్యే గారు స్థానిక అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, మార్కెటింగ్ అధికారులు రైతులతో సమన్వయం చేసుకొని పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దు కలెక్టర్



గద్వాల నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): సామాజిక బాధ్యతతో కూడిన ప్రజావాణి కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరపాలని గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఘనంగా 132 ఫిర్యాదులు అందాయి. వీటిలో అత్యధికంగా 60 దరఖాస్తులు ఇందిరమ్మ గృహాల మంజూరుకు సంబంధించినవి ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

# అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే విజయరమణ రావు పాల్గొనడం



పెద్దపల్లి జిల్లా నవంబర్ 3 ఉదయం (ప్రతినిధి):కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పాండవులగుట్ట వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. వేదమంత్రోచ్చరణల మధ్య ప్రతిష్ఠాపన కర్మలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అయ్యప్ప స్వామి భక్తి, నియమ నిష్ఠతో జీవించే వారికి ఆధ్యాత్మిక శక్తి ప్రసాదిస్తారని తెలిపారు. ఇలాంటి ఆలయాలు సమాజంలో శాంతి, ఐక్యత నెలకొల్పడంలో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



ఆసిఫాబాద్ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు సీఎం సహాయనిధి చెక్కులను 8 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జాడి దిగంబర్, మేస్త్రం రాజారాం, మోహన్, సంజీవ్, పొన్న ప్రవీణ్, బెనికి శ్యాంసుందర్, సామల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ కాలేజీల బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య



గద్వాల నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఎస్ వివిఎం డిగ్రీ కాలేజీ దగ్గర ప్రైవేటు కాలేజీ యాజమాన్యంకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు ప్రయివేట్ కాలేజీ యజమాన్యాలు ఇచ్చిన బంద్ కు జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ వి సంపూర్ణ మద్దతు తెలిపారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 15 లక్షల మంది విద్యార్థులకు 8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు ప్రభుత్వం బకాయిలు విడుదల చేయాలని బిఆర్ఎస్వీ తరుపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు విద్యా సంస్థలకు గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి చెల్లిస్తాం అంటూ హామీ ఇచ్చి మోసం చేశారు ప్రభుత్వం రీయంబర్స్ మెంట్ చెల్లించక పోవడంతో విద్యార్థులు టీసీలు సర్టిఫికెట్స్ కొరకు ఆస్తులు తాకట్టుపెట్టి తీసుకున్నారు ప్రభుత్వం నుంచి రీయంబర్స్ మెంట్ నిధులు విడుదల కాకపోవటంతో యాజమాన్యాలు ఫైనాన్స్ లో డబ్బులు తెచ్చి ఉద్యోగులకు జీతాలు ఇచ్చారు.ఫీజు రియంబర్స్మెంట్ అడుగుతున్నారని కక్ష పెట్టుకొని ప్రైవేటు కాలేజీలపై విజిలెన్స్ దాడులు చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలో పని చేస్తున్న 1.5 లక్షల మంది సిబ్బంది ఇబ్బందులకు గురియావుతున్నారు కాబట్టి విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ఫీజు రీయంబర్స్ మెంట్ నిధుల విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసే వరకు ప్రైవేటు కాలేజీ యాజమాన్యంనకు సంపూర్ణంగా మద్దతు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎం సంస్థ అధినేత నారాయణ గౌడ్, ఎల్ఎన్ఆర్ సంస్థ అధినేత భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి ఫ్యాకల్టీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోయిలదిన్నె వాసికి డాక్టరేట్




గద్వాల నవంబర్ 3(వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండలము కోవెల్దిన గ్రామానికి చెందిన కురువ మద్దిలేటి కురువ గోవిందమ్మ కుమారుడు వందేళ్ల చరిత్ర గల అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇన్స్టిట్యూట్ అయినటువంటి ఉస్మానియా యూనివర్సిటీ రసాయశాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి చాకలి ఐలమ్మ ఉమెన్స్ యూనివర్సిటీ పర్యవేక్షణలో సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఐరన్ బేస్డ్ పెరోస్కైట్స్ అండ్ దేర్ అప్లికే షన్స్ అంశంపై కురువ రామ్మో హన్ తీసిస్ సమర్పించి పీహెచ్డీ వైవా వోస్ పూర్తి చేశారు. జాబ్ డాక్టర్ రామ్మోహన్ ప్రస్తుతం పాలమూరు యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం నివాసం వడ్డేపల్లి మండలము కోవెల్దిన గ్రామానికి చెందిన కురువ మద్దిలేటి, కురువ గోవిందమ్మ కుమారుడు విద్యా ప్రస్థానంఫస్ట్ క్లాస్ టు ఫిఫ్త్ క్లాస్ వరకు జడ్పీహెచ్ఎస్ స్కూల్ కోయిల్దిన్నె, సిక్స్ క్లాస్ నుండి ఎస్ఎస్సి వరకు రవీంద్ర హై స్కూల్ శాంతినగర్ లో పూర్తి చేశారు, ఇంటర్మీడియట్ స్కాలర్స్ జూనియర్ కాలేజీ వనపర్తి, బీఎస్సీ ఎంపీసీ డిగ్రీ వనపర్తి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఫర్ మెన్, పీజీ కెమిస్ట్రీ ఎస్ కే యులో పూర్తి చేశారు.

# మృతుని చిత్రపటానికి పూలమాల మృతుని కుటుంబానికి పరామర్శ

**మాజీ ఎంపీపీ, ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసి ఎంఎస్ చైర్మన్.**



ఖానాపురం, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు డెంకల రాములు ఇటీవలే మృతిచెందగా మృతిని చిత్రపటానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఉమ్మడి జిల్లా మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామినాయక్ మృతిని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు వల్లెపు శ్రీనివాస్, భూక్య లక్ష్మణ్ నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కోరే సుధాకర్. గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, బంధారపు శ్రీనివాస్ గౌడ్, నాయకులు మర్రి రామస్వామి, ఆబోతు అశోక్ యాదవ్, సొంటి లక్ష్మణ్, భూక్య వెంకన్న, భూస అశోక్ యాదవ్, బోడ పూలు, గుగులోతు సుమన్, బాదావత్ బాలకిషన్, తక్కలపల్లి రమేష్, గుల్లపల్లి విజయ్, దాసరి రమేష్, గంగాపురం హరీష్, ప్రవీణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాలింషా మృతికి కారణమైన అధికారులను విధుల నుండి తొలగించాలి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 03(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలమేల మండలం సెక్షన్ అధికారి జాలింషా మృతికి కారకులైన అధికారులను విధుల నుండి తొలగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించినట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు సంబంధిత జిల్లా స్థాయి అధికారులు గత వారం రోజులుగా సెక్షన్ అధికారి పై మానసికంగా ఆర్థికంగా ఒత్తిడి చేసినందుకే జాలింషా మృతి చెందడని వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఓ రైతు పోడు చేయాలని ఉద్దేశంతో చెట్లను నరికి వేయగా ఉన్నత స్థాయి అధికారులు జాలీ%శీ%షా పై ఫైన్ వేశారని, నిన్ను సస్పెండ్ చేస్తానని ఇద్దరి అధికారులు బెదిరించారని ఒత్తిడి తట్టుకోలేక గో%శీ%డు ఆదివాసి ఉద్యోగి అయిన జాలీ%శీ%షా మానసిక హత్యకు కారణమైన అయ్యారని మృతుని కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ముకులోత్ శ్రీనివాస్ నాయక్. హట్కర్ అక్కిరామ్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు, అజ్మీరా సమ్మయ్య నాయక్ మలహార్ మండల అధ్యక్షులు , రేవెల్లి లక్ష్మణ్, పాల్గొన్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

# క్రైస్తవ సమాధుల స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి




మంథని పట్టణంలోని క్రైస్తవ సమాధుల స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు డేవిడ్, జయరాజు, అశోక్, జోషి లు కోరారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని పట్టణంలోని సర్వే నెంబర్ 314 లో ప్రభుత్వం 34 గుంటల స్థలాలు క్రైస్తవ సమాధుల స్థలానికి కేటాయించారని స్థలానికి ప్రభుత్వ రక్షణ కల్పించాలని వారు కోరారు అక్రమ నిర్మాణాన్ని పాల్పడ్డ వ్యక్తులను సపోర్ట్ చేస్తూ ఒక న్యాయవాది పోస్ట్ పెట్టడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ విలేకరుల సమావేశంలో పాస్టర్లు నవీన్ సుదర్శన్ రాజకుమార్ జకరయ్య ప్రభాకర్ రాజు డేవిడ్ లు పాల్గొన్నారు

# సుప్రీంకోర్టుసిజేఐ గవాయిపై జరిగిన దాడికి నిరసన!

**–చలో డిల్లీ కి పిలుపు మంద కృష్ణ మాదిగ..**



వెంకటాపురం నవంబర్ 03 (వుదయం ప్రతినిది): పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు ములుగు జిల్లా( నూ) వెంకటాపురం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ అధ్యక్షతన ఏం ఆర్ పి ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.సమావేశంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నవంబర్ 17 న జరిగే చలో డిల్లీకార్యక్రమాన్నీ ,మండల ఎమ్మార్పీఎస్ ,ఎం ఎస్ పి అనుబంధ సంఘాల నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగాపిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ యాసం మహేష్ మాదిగ ఎం ఎస్ పి నాయకులు ఉపాధ్యక్షులు కొడారి సత్యం మాదిగ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి, చెన్నం రమేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి చెన్నం గౌతం, బలుసు పాటి చిరంజీవి ఒకఒక కుక శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు

**–ఎస్పీ కాంతిలాల్ పాటిల్**



అసిపాబాద్ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి ):కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం ఆదివారం రాత్రి సమయం లో దహేగామ్ మండలం బీబ్రా గ్రామం పరిసర ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకున్నట్లు ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ.5,960/– నగదు మరియు 52 పేకాట కార్డ్స్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వస్తువులను దహేగావ్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. మొహమ్మద్ అర్షద్, నిట్టూరి దుర్గేశ్, దుర్గం సాయికుమార్, మల్ల బోయిన ఇస్తారి, నైనీ వెంకటి లను పట్టుకున్నట్లు అయినా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "పేకాట, జూదం, గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతర చర్యలు తీసుకుంటున్నమని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా ఇలాంటి అక్రమాలకు దూరంగా ఉండి, పోలీస్ శాఖకు సహకరించాలని" సూచించారు.ఈ టాస్క్ ఫోర్స్ దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్, ఎస్ఐ కె.రాజు, హెడ్ కానిస్టేబుల్ మహమూద్, పోలీస్ కానిస్టేబుళ్ల విజయ్, రమేశ్ మరియు హోమ్‌గార్డ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**–జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్.**



ఆసిఫాబాద్ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం రోజున జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల సమస్యలను విని, వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత డిఎస్పీ,ఎఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో ఫోన్ లో ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి. కాంతిలాల్ పాటిల్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# పంట నష్టపోయిన రైతులు వివరాలు నమోదు చేసుకోవాలి

**–మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్**



పెద్దవంగర, నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): మొంథా తుపాను ప్రభావంతో పంట నష్టపోయిన వివరాలను రైతులు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్ అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. కొరిపల్లి గ్రామంలో నేలకొరిగిన వరి, మొక్క జొన్న పంటలను ఏవో, ఏఈవో యశస్విని తో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను క్షేత్ర స్థాయిలో సేకరిస్తున్నామని తెలిపారు. నష్టం వాటిల్లిన రైతులు తమ పంటల వివరాలను సంబంధిత ఏఈవో ల వద్ద నమోదు చేసుకోవాలన్నారు. రైతులు అధైర్య పడొద్దని, వీలైనంత త్వరగా వివరాలను వ్యవసాయ అధికారులకు అందించాలని కోరారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- ఎమ్మెల్యే రోహిత్**



పాపన్నపేట,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ): రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచించారు. సోమవారం పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం, ఎల్లాపూర్, యూసప్పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దళారులను నమ్మి మోసపోవద్దని, తాలు లేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం దాటకుండా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తూకంలో పారదర్శకత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, మల్లప్ప, ఆకుల శ్రీనివాస్, నరేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ వీడ్కోలు సందర్భంగా ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



పెద్దపల్లి జిల్లా, నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు బండ సమ్మయ్యకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా సమ్మయ్య భార్య సరూపతో కలిసి పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు, విద్యార్థినులు ఆయనను పూలమాలలతో సత్కరించారు.ప్రధానోపాధ్యాయులు సిరిమల మహేష్ మాట్లాడుతూసమ్మయ్య సేవలు పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డాయని, ఆయన త్యాగం, క్రమశిక్షణ అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు.మిగతా జీవితాన్ని రాజకీయాల నుండి దూరంగా ఉంచుకుని కుటుంబానికి సమర్పించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని సూచించారు.సభలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సునీతతో పాటు వివిధ గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువకుడి గల్లంతుపై మాజీ ఎమ్మెల్యే ఆరా



మంథని ,నవంబర్ 3 (వుదయం ప్రతినిధి):మంథని గోదావరినదిలో యువకుడి గల్లంతుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరా తీశారు. మంథని పట్టణానికి చెందిన రావికంటి సాయి సోమవారం గోదావరినదిలో స్నానం చేసేందుకు నదిలో దిగి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ యువకుడు గల్లంతైన గోదావరినది తీరాన్ని సందర్శించి పరిస్థితిని పర్యవేక్షించారు. యువకుడు నదికి ఎందుకు వచ్చాడని తెలుసుకొని, ఆయన యువకుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అలాగే గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు, సిబ్బందితో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాలింపు చర్యలు మరింత ముమ్మరం చేయాలని రెస్క్యూ టీం సిబ్బందిని కోరారు.

# క్షేత్రస్థాయిలో పరిశీలనకై తరలి వెళ్లిన మార్కెట్ కమిటీ బృందం



జన్నారం, నవంబర్ 3(వుదయం విలేకరి) మార్కెట్ యార్డులో కొనుగోలు, అమ్మ కాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసేందుకు జన్నార మార్కెట్ కమిటీ బృందం సోమవారం పర్యటనకు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా మొదటి రోజు పర్యటనలో భాగంగా మహారాష్ట్రలోని నాందేడ్, బొకర్,సోలాపూర్ పట్టణాలలోని మార్కెట్ యార్డులను పరిశీలించనున్నారు. మార్కెటింగ్ లో ఆధునిక పద్ధతులు, క్రయవిక్రయాలపై పూర్తిస్థాయిలో పరిశోధన చేసేందుకు వెళుతున్నామని వారు తెలిపారు.పర్యటనకు వెళ్లిన వారిలో ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మి నారాయణ,వైస్ చైర్మన్ ఫసి ఉల్లా,పాక్స్ చైర్మన్ అల్లం రవి, డైరెక్టర్లు లాకావత్ తిరుపతి, రేగుంట ప్రదీప్, అంబడిపెల్లి నర్సయ్య, గర్వందుల సత్యగౌడ్, పూసం సోనే రావు, యెల్ల లావణ్య, పులిశెట్టి లావణ్య, సెక్రటరీ రామకృష్ణ, అటెండర్ బెంబడి రాజేశ్వర్ లు ఉన్నారు.

# తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత



లక్షెట్టిపేట, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించాలని సోమవారం సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ ప్రజావాణిలో తహసీల్దార్ దిలీప్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్ర ప్రభుత్వం నూతన భవనం నిర్మించిందని ఈ ఆసుపత్రికి లక్షెట్టిపేట, దండేపల్లి,జన్నారం, మూడు మండలాల నుంచి ప్రజలు వైద్యం కొరకు నిత్యం వస్తుంటారన్నారు.కానీ వైద్యులు, సిబ్బంది కొరత ఉండటం ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందించడంలో ఇబ్బందులు కలుగుతున్నాయని, నియోజకవర్గ ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్, జిల్లా డిఎంహెచ్ఓ, డిసిహెచ్, ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులను సిబ్బందిని నియమించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అడ్లూరి అక్షయ్ కుమార్,నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు, చిన్నపిల్లల రక్షణే పోలీస్ శాఖ తొలి ప్రాధాన్యత

**–జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**



ఆసిఫాబాద్ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయ నీ తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీ టిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం , భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ నెలలో షీటీం ద్వారా 87 హాట్స్పాట్ ప్రదేశాలను గుర్తించినట్లు, 22 అవేర్నెస్ ప్రోగ్రామ్స్, ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించామని మరియు 16 మందిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు, 8 పిర్యాదులలో 06 ఎఫ్.ఐ.ఆర్, 2 కౌన్సెలింగ్ పిటిషన్,24 కేసులలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. చిన్న పిల్లలు, మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాస్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని, ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564, కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# విద్యార్థి దశ నుండే సైబర్ నేరా లపట్ల అప్రమత్తంగా ఉండాలి

- ♦ మగ్గిడి మోడల్ స్కూల్ లో పోలీస్ కళాబృదం చేత అవగాహన
- ♦ ఎస్సై ఉదయ్ కుమార్



ధర్మపురి నవంబర్ 03(వుదయం విలేకరి): విద్యార్థి దశ నుండే సైబర్ నేరా లపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని మగ్గిడి మోడల్ స్కూల్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసు చట్టాలు,షీ టీం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, గాంజా నిర్మూలన, రోడ్డు ప్రమాదాల పైన అవగాహన, విద్యార్థుల యొక్క క్రమశిక్షణ, డయల్ 100, అనేక పోలీసు చట్టాల పైన పోలీస్ కళాబృందం చేత విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోలీసు కళాబృందం అనేక చట్టాల పైన పాటలు పాడారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులని, సైబర్ నేరాల పట్ల మోసపోవద్దని చైతన్యంతో మెలగాలని, గొప్ప చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని విద్యార్థులకు చైతన్య పరిచారు.ఈ కార్యక్రమంలో స్థానిక మోడల్ స్కూల్ ప్రిన్సిపల్,అధ్యా పక బృందం,విద్యార్థిని విద్యార్థులు,పోలీస్ కళాబృందం పాల్గొన్నారు.

# వైభవంగా మహాలక్ష్మి ఆలయ చతుర్ధ వార్షికోత్సవం



జన్నారం, నవంబర్ 3(వుదయం విలేకరి) మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం రోజున జన్నారం పట్టణంలోని మహాలక్ష్మి ఆలయ చతుర్ధ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో అమ్మవార్లకు వేద పండితులు గుండి గణేష్ శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు,అర్చన తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు.అలాగే స్త్రీమూర్తులచే కుంకుమ పూజలు జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జక్కు సత్తయ్య, ఉపాధ్యక్షులు గౌరిశెట్టి నారాయణ,ఉత్తూరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కొత్త వేణుగోపాల్ , కోశాధికారి గుండ లచ్చన్న, కార్యదర్శి గుండ సుధాకర్, మహిళా భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు సదస్సు కూనారం గ్రామంలో ఎమ్మెల్యే విజయరమణ రావు

**- రైతులకి అవగాహన**



పెద్దపల్లి, నవంబర్ 3 (వుదయం ప్రతినిది):శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా ఆధ్వర్యంలో, వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సహకారంతో మండల స్థాయి రైతు సదస్సు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కూనారం గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొని, కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్న రైతు అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకున్నారు. రైతులు వరి కొయ్యలను కాల్చడం వల్ల జరిగే నష్టాలను గుర్తించి, వాటిని పొలాల్లో కలియదున్నాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు కృషి విజ్ఞాన కేంద్రం మరియు కూనారం పరిశోధన సంస్థ అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు.ఉపకులపతి దండా రాజి రెడ్డి మాట్లాడుతూ, కూరగాయలు, పండ్ల తోటల వైపు రైతులు దృష్టి సారించాలని, సేంద్రియ వ్యవసాయం పై అవగాహన కోసం వృత్తి నైపుణ్యత శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.కోరమండల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల భూసారం దెబ్బతింటుందని, నానో యూరియా మరియు నానో డిఏపీ వాడకం లాభాలను వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఏ శ్రీనివాస్ మాట్లాడుతూ, కూనారం గ్రామాన్ని మూడు సంవత్సరాలపాటు దత్తత తీసుకొని సాంకేతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళల అభివృద్ధికి వృత్తి నైపుణ్యత శిక్షణలు, పంట మార్పిడి ప్రోత్సాహం కింద కంది, పెసర్లు, నువ్వులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.కూనారం వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త సతీష్ చంద్ర రైతులకు రబీ సీజన్‌కు అనువైన వరి రకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయ రిజిస్టరర్ భగవాన్, విస్తరణ సంచాలకుడు సురేష్ కుమార్ రెడ్డి, కోరమండల్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ చక్రరావు స్వామి, పిడి డిఆర్డిఏ వెంకటరమణ, ఎక్సజెడ్పిటిసి సారయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ పురుషోత్తం, ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్రావు చారి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# బిజినెస్



## మైక్రోసాఫ్ట్‌లో ఐటీ ఉద్యోగుల నియామకాలు షురూ

ఐటీ, టెక్ రంగంలో లేఆఫ్స్ కారణంగా గత కొన్ని నెలలుగా ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్న సంగతి తెలిసిందే. ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో చెప్పలేని పరిస్థితులు. కరోనా మహమ్మారి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కారణాలతో ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజ సంస్థల్లో ఒకటైన మైక్రోసాఫ్ట్ సైతం భారీగానే ఉద్యోగులను తొలగించింది. ఆ కంపెనీలో కొత్తగా చేరాలంటో ఉద్యోగానికి గ్యారెంటీ లేదనే మాట స్థాయికి వచ్చింది. అయితే, ఇకపై అలా ఉండదు. ఐటీ, టెక్ రంగంలోని వారు ఎగిరి గంతేసే మాట చెప్పారు మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల. త్వరలోనే తమ కంపెనీ భారీగా నియామకాలు చేపట్టనుందని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో దూసుకెళ్లడమే లక్ష్యంగా మైక్రోసాఫ్ట్ అతి త్వరలో నియామకాలు మొదలుపెడుతుందని ఆ సంస్థ సీఈఓ సత్య నాదెళ్ల అన్నారు. ఇన్నాళ్లు వివిధ విభాగాల్లో లేఆఫ్స్ చేపట్టిన ఈ కంపెనీ ఇప్పుడు ఏఐని దృష్టిలో పెట్టుకుని నియామకాలు ప్రారంభిస్తుండడం గమనార్హం. బీజీ2 పాడ్ కాస్ట్‌లో పాల్గొన్న సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో కంపెనీ విస్తరణ ఆటోమేషన్ ఆధారంగానే మరింత స్మార్ట్‌గా, వ్యూహాత్మకంగా ఉంటుందన్నారు. ప్రస్తుత మార్పులను గతంలో ఫ్యాక్స్‌ల నుంచి ఇ-మెయిల్స్, స్ప్రెడ్ షీట్ల కు మారిన విప్లవంతో ఆయన పోల్చారు. 'మా కంపెనీలో ఉద్యోగుల సంఖ్య పెంచబోతున్నాం. అయితే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శకానికి ముందు ఉన్నట్లుగా మాత్రం ఉండదు. అంటే వచ్చే నియామకాలు ఏఐ ప్రభావాన్ని పెంచనున్నాయే తప్పా ప్రస్తుతం ఉన్న మాదిరిగా యాంత్రికంగా మాత్రం ఉండదు' అని సత్య నాదెళ్ల వెల్లడించారు. ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్ హబ్ ఏఐ కోడింగ్ హెల్పర్ వంటి యాక్సెస్ ఇస్తామన్నారు. ఏఐ సాయంతో మరింత వేగంగా పని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన వెల్లడించారు. దాదాపు ఏడాది నుంచి మైక్రోసాఫ్ట్ కంపెనీ ఉద్యోగుల సంఖ్యలో మార్పులు లేవు. 2022 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఆ కంపెనీలో ఉద్యోగుల సంఖ్య ప్రతి సంవత్సరం 22 శాతం మేర పెరుగుతూ వచ్చింది.



## విదేశీ మారకం నిల్వల్లో భారీ పతనం

భారతదేశ విదేశీ మారకం నిల్వల్లో భారీ తగ్గుదల చోటు చేసుకుంది. అక్టోబర్ 24తో ముగిసిన వారంలో ఏకంగా 6.9 బిలియన్ డాలర్లు తగ్గి 695.355 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తెలిపింది. ఇది ఇంతక్రితం వారంలో నమోదైన 702.28 బిలియన్లతో పోల్చితే తగ్గుదలను సూచిస్తుందని వెల్లడించింది. ఫారెక్స్ నిల్వలలో ప్రధాన భాగం అయినా విదేశీ కరెన్సీ ఆస్తులు సమీక్షా వారంలో 3.862 బిలియన్ డాలర్లు తగ్గి 566.548 బిలియన్లకు పరిమితమయినట్టు ఆర్బీఐ తెలిపింది. ఈ ఆస్తులలో యూరో, యెన్, పౌండ్ వంటి కరెన్సీలు డాలర్‌తో పోలిస్తే విలువలో హెచ్చు తగ్గులు చెందడం ఈ తగ్గుదలకు కారణం. ఇటీవల డాలర్‌తో రూపాయి మారకం విలువ పడిపోవడంతో ఈ విలువ తగ్గిం ది. అదే సమయంలో బంగారం నిల్వలు 3.01 బిలియన్లు తగ్గి 105.536 బిలియన్లకు చేరాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్) 58 మిలియన్లు తగ్గి 18.664 బిలియన్ డాలర్లకు తగ్గాయని వెల్లడించింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)లో భారతదేశ నిల్వలు 6 మిలియన్ డాలర్లు పెరిగి 4.608 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. భారత విదేశీ మారకం నిల్వలు తగ్గితే ప్రధానంగా రూపాయిపై ఒత్తిడి పెరగనుంది.



## అనిల్ అంబానీ ఇల్లు సహా రూ.3 వేల కోట్ల ఆస్తులు అటాచ్

మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటోన్న రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు చేపట్టింది. దర్యాప్తులో భాగంగా అనిల్ అంబానీకి సంబంధించిన రూ.3వేల కోట్లకు పైగా విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు ఈడీ అధికారిక వర్గాలు సోమవారం వెల్లడించాయి. అటాచ్ చేసిన ఆస్తుల జాబితాలో ఆయన నివాసంతో పాటు పలు కమర్షియల్ ప్రాపర్టీలు ఉన్నాయి. ముంబయిలోని పాలి హిల్ ప్రాంతంలో గల అనిల్ అంబానీ నివాసం, దిల్లీలోని రిలయన్స్ సెంటర్‌కు చెందిన కొంత భూమిని ఈడీ అటాచ్ చేసింది. వీటితో పాటు దిల్లీ, నోయిడా, గాజియాబాద్, ముంబయి, పుణె, ఠాణె, హైదరాబాద్, చెన్నై, తూర్పుగోదావరిలో అనిల్ అంబానీ కంపెనీలకు చెందిన పలు నివాస, వాణిజ్య ఆస్తులు ఈ జాబితాలో ఉన్నాయి. వీటి మొత్తం విలువ రూ.3,084 కోట్లు అని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. అనిల్ గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ దర్యాప్తు చేపట్టింది. కేంద్ర దర్యాప్తు సంస్థ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దీనిపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17,000 కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలున్నాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది జులైలో రిలయన్స్ గ్రూప్‌లోని 50 కంపెనీలకు చెందిన 35 ప్రాంతాల్లో, 25 మంది వ్యక్తులపై ఈడీ సోదాలు నిర్వహించింది. ఆగస్టులో అనిల్ అంబానీ సహా కంపెనీకి చెందిన పలువురు ఎగ్జిక్యూటివ్ అధికారులను విచారించిన సంగతి తెలిసిందే.

## 13 శాతం పెరిగిన రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాలు



ప్రముఖ ద్విచక్రవాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ అక్టోబర్ నెలలో అమ్మకాల్లో సత్తా చాటింది. పండగ సీజన్ డిమాండ్, మార్కెట్‌లో సానుకూల సెంటిమెంట్ కారణంగా గతేడాది ఇదే నెలతో పోలిస్తే మొత్తం విక్రయాల్లో 13 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఈ ఏడాది అక్టోబర్‌లో 1,24,951 యూనిట్లను విక్రయించగా, గతేడాది ఇదే సమయంలో ఈ సంఖ్య 1,10,574 యూనిట్లుగా ఉంది. కంపెనీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, దేశీయ అమ్మకాలు 15 శాతం పెరిగి 1,01,886 యూనిట్ల నుంచి 1,16,844 యూనిట్లకు చేరాయి. అయితే, ఎగుమతులు మాత్రం నిరాశపరిచాయి. గతేడాది 8,688 యూనిట్లుగా ఉన్న ఎగుమతులు, ఈసారి 7 శాతం తగ్గి 8,107 యూనిట్లకు పరిమితమయ్యాయి. పండగ సీజన్ ఉత్సాహం దేశవ్యాప్తంగా అమ్మకాలకు ఊతమిచ్చిందని ఐషర్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ బి. గోవిందరాజన్ తెలిపారు. "సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో 2.49 లక్షల మోటార్‌సైకిళ్లను విక్రయించి రికార్డు సృష్టించాం. మా కంపెనీ చరిత్రలో పండగ సీజన్‌లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన. మా బ్రాండ్‌పై రైడర్లకు ఉన్న అచంచలమైన అభిమానానికి ఇది నిదర్శనం" అని ఆయన వివరించారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాల వృద్ధి, దేశంలోని టూవీలర్ పరిశ్రమ మొత్తం పుంజుకుంటున్న తరుణంలో జరగడం గమనార్హం. జీఎస్టీ సంస్కరణలు, పండగ డిమాండ్‌తో టీవీఎస్ మోటార్, సుజుకి మోటార్‌సైకిల్ వంటి ఇతర ప్రముఖ కంపెనీలు కూడా అక్టోబర్‌లో 8 నుంచి 11 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సెంటిమెంట్, కొత్త మోడళ్ల విడుదల వంటి అంశాలు దీపావళికి ముందు టూవీలర్ అమ్మకాలకు మరింత ఊపునిచ్చాయని విశ్లేషకులు భావిస్తున్నారు. క్లాసిక్ 350, బుల్లెట్, హంటర్ 350, హిమాలయన్ వంటి మోడళ్లతో మిడ్-సైజ్ మోటార్‌సైకిల్ సెగ్మెంట్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ తన స్థానాన్ని

# ఆట

## ఆసీస్‌తో మూడో టీ20లో అదరగొట్టిన అర్షదీప్ సింగ్




ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా తొలి రెండు మ్యాచ్‌లకు టీమిండియా టీ20 స్పెషలిస్ట్ బౌలర్ అర్షదీప్‌సింగ్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టడంపై విమర్శలు వచ్చాయి. బ్యాటింగ్ కూడా చేయగలడనే కారణాన్ని చూపుతూ.. అర్షదీప్ సింగ్ ప్లేసులో టీమిండియా మేనేజ్‌మెంట్ హర్షిత్ రాణాను జట్టులోకి తీసుకుంది. అయితే ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. కానీ రెండో మ్యాచ్‌లో మాత్రం భారత్ చిత్తుగా ఓడిపోయింది. భారత బౌలింగ్‌లో ఆసీస్ బ్యాటర్లు ఈజీగా రన్స్ చేశారు. దీంతో అర్షదీప్ సింగ్ లాంటి పేసర్ తుది జట్టులో తప్పనిసరిగా ఉండాల్సిందేననే డిమాండ్‌లు వినిపించాయి. విమర్శలు వస్తున్నాయనో.. లేదా జట్టుకు అవసరమని భావించారో లేదో తెలీదు కానీ.. మూడో టీ20 మ్యాచ్ కోసం ఎంపిక చేసిన తుది జట్టులో అర్షదీప్ సింగ్‌కు చోటు కల్పించింది మేనేజ్‌మెంట్. తొలి ఓవర్‌లోనే బంతి అందుకున్న అర్షదీప్ సింగ్.. ప్రమాదకర ట్రావిస్ హెడ్ (6)ను నాలుగో బంతికే పెవిలియన్ పంపించాడు. ఆ తర్వాత కూడా తన రెండో ఓవర్‌లో జోష్ ఇంగ్లిస్‌ను క్యాచ్ ఔట్ చేశాడు. ఇక తన చివరి ఓవర్ అయిన ఇన్నింగ్స్ మార్కస్ స్టొయినిస్‌ను సైతం పెవిలియన్ పంపించాడు. దీంతో కీలకమైన మూడు వికెట్లు తీసి.. ఆస్ట్రేలియా తక్కువ స్కోరుకే పరిమితం అవ్వడంలో కీలకపాత్ర పోషించాడు. మొత్తంగా ఈ మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు వేసిన అర్షదీప్ సింగ్ 35 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీశాడు. దీంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుచుకున్నాడు. తనను ఎందుకు తుది జట్టులోకి ఎందుకు తీసుకోవాలో మరోసారి చాటి చెప్పాడు. కాగా అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ అర్షదీప్ సింగే కావడం గమనార్హం. మూడో టీ20 మ్యాచ్ తర్వాత పలువురు నెటిజన్లు టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఇందుకే అర్షదీప్ సింగ్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. అనంతరం భారత్.. 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో సిరీస్‌ను 1-1తో సమం చేసింది. నాలుగో టీ20 మ్యాచ్ గురువారం జరగనుంది.

## ఆమె బౌలింగే మాకు సర్‌ప్రైజ్

వన్డే క్రికెట్‌లో 300 పరుగుల లక్ష్యమంటే ఇప్పుడు మహిళల మ్యాచుల్లోనూ కష్టమేం కాదు. వన్డే ప్రపంచ కప్ సెమీస్‌లోనూ భారత్ ఆసీస్‌పై భారీ టార్గెట్‌ను ఛేదించి గెలిచింది. దీంతో ఫైనల్‌లో దక్షిణాఫ్రికా కూడా ఛేదిస్తుందేమోనని అంతా భావించారు. కానీ, టీమ్ఇండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ తీసుకున్న ఓ నిర్ణయమే తమ కొంప ముంచిందని దక్షిణాఫ్రికా సారథి లారా వోల్వార్ట్ వెల్లడించింది. తాము అంచనా వేయడంలో విఫలమైనట్లు అంగీకరించింది. ఇంతకీ ఆ నిర్ణయం ఏంటంటే.. షెఫాలీ వర్మను బౌలింగ్‌కు తీసుకురావడమేనని లారా తెలిపింది. 'షెఫాలీ బౌలింగ్ ఇలా ఉంటుందని మేం అస్సలు ఊహించలేదు. మాకు అదే సర్‌ప్రైజ్. చాలా నెమ్మదిగా బంతిని సంధించింది. రెండు వికెట్లను కూడా తీసింది. వరల్డ్ కప్ ఫైనల్ వంటి మ్యాచుల్లో పార్ట్ టైం బౌలర్లకు వికెట్లు కోల్పోవడం సరికాదు. కీలక వికెట్లను తీయడంతో మేం తీవ్ర నిరుత్సాహానికి గురయ్యాం. ఆమెకు మరిన్ని వికెట్లు ఇవ్వకూడదని చాలా పొరపాట్లు చేశాం. చాలా అద్భుతంగా బౌలింగ్ చేసింది. మేం ఆమె బౌలింగ్ కోసం అస్సలు సన్నద్ధం కాలేదు. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం మమ్మల్ని షాక్‌తోపాటు ఆశ్చర్యానికి గురి చేసింది" అని లారా వెల్లడించింది.




## వన్డే వరల్డ్ కప్ విజయోత్సవంలో హృదయాన్ని హత్తుకునే సన్నివేశం



ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో గెలిచిన భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి.. భారత ఉమెన్స్ క్రికెట్ చరిత్రలో తొలిసారిగా ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయంతో దేశవ్యాప్తంగా ఆనంద సంబరాలు అంబరాన్ని అంటాయి. అయితే, ఈ జయోత్సవం మధ్యలో హృదయాన్ని హత్తుకున్న క్షణం ఒకటి చోటు చేసుకుంది. ఈ టోర్నీలో భీకర ఫామ్ కనబరిచి.. భరత జట్టు విజయాల్లో కీలకపాత్ర పోషించి.. గాయాల కారణంగా టోర్నమెంట్ నుంచి తప్పుకున్న ఓపెనర్ ప్రతీకా రావల్, వీల్‌చైర్‌పై కూర్చుని మైదానంలోకి వచ్చి తన జట్టుతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు. ప్రతీకా టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచినా, చివరి లీగ్ మ్యాచ్‌లో గాయపడి ఆడే అవకాశం కోల్పోయింది. ఆమె స్థానంలో వచ్చిన శెఫాలి వర్మ ఫైనల్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటింది. 87 పరుగులు చేసి, రెండు వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించింది. మ్యాచ్ అనంతరం ప్రతీకా భావోద్వేగంగా మాట్లాడుతూ, "నా భుజంపై ఉన్న ఈ జెండా నాకు గర్వకారణం. ఈ జట్టుతో ఉండటం కలలాంటిది. మేము నిజంగా చరిత్ర సృష్టించాం" అని తెలిపింది. అంతకు ముందు భారత ప్లేయర్లు మొత్తం ప్రతీకా రావల్ ను గ్రౌండ్ లోకి తీసుకొచ్చి ఆమె చుట్టూ చేసి సంబరాలు చేసుకున్నారు. ఏది ఏమైనప్పటికి భారత మహి ళల జట్టు ఈ విజయంతో ప్రపంచ వ్యాప్తంగా భారత క్రీడా గర్వాన్ని మరింత ఎత్తుకు చేర్చింది.

## ఎట్టకేలకు నెరవేరిన కల..

ఉమెన్స్ వరల్డ్ కప్ 2025 ఫైనల్ మ్యాచు భారత్, సౌతాఫ్రికా మధ్య హెూరాహెూరీగా జరిగింది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచులో బౌలర్లు రెచ్చిపోవడంతో 52 పరుగుల తేడాతో భారత జట్టు విజయం సాధించింది. దీంతో దశాబ్దాల నాటి ఉమెన్స్ జట్టు కల నెరవేరి.. వన్డే వరల్డ్ కప్ విజేతగా భారత మహిళల జట్టు అవతరించింది. ఈ ఫైనల్ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శన కనబర్చగా భారత జట్టు (భారత జట్టు) విజయానికి కీలకం అయింది. ముఖ్యంగా ఈ టోర్నీలో ఎన్నడూ లేని విధంగా భారత మహిళా ప్లేయర్ల ఫీల్డింగ్ అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. మెరుపు వేగంతో బౌండరీలకు వెళున్న బంతులను సైతం అడ్డుకొని సౌతాఫ్రికా బ్యాటర్లకు చుక్కలు చూపించారు. ఈ వరల్డ్ కప్ విజయంలో షెఫాలి వర్మ, దీప్తి శర్మలు అద్భుత ప్రదర్శన కనబరిచారు. ఈ ఇద్దు తీసిన వికెట్లు భారత జట్టు విజయానికి బాటలు వేశాయి. ఏది ఏమైనప్పటికి ఫైనల్ మ్యాచులో భారత మహిళల జట్టు కలిసికట్టుగా నిలవడంతో భారీ విజయం సాధించి.. వరల్డ్ కప్ విజేతగా నిలిచింది. దీంతో దేశమంతా సంబరాల్లో మునిగిపోయింది. అభిమానులు వీధుల్లోకి వచ్చి జట్టు విజయాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. ప్రధాని నుంచి సినీ ప్రముఖుల వరకు అందరూ భారత మహిళల జట్టును అభినందిస్తున్నారు. అలాగే ఈ విజయం భారత మహిళా క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయే ఘట్టంగా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నో ఏళ్ల కష్టం, కట్టుబాటు, అంకితభావం చివరికి ఫలించింది. ఈ విజయంతో భారత మహిళా జట్టు కొత్త తరం ఆటగాళ్లకు ప్రేరణగా నిలిచింది.




## టీమిండియాకు కొత్త ఫినిషర్‌ను పరిచయం చేసిన గంభీర్

హెూబర్ట్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన మూడో టీ20లో భారత్ సునాయాసంగా గెలిచింది. టాస్ గెలిచిన భారత్.. ప్రత్యర్థిని బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. గత రెండు మ్యాచ్‌ల్లో తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన అర్షదీప్ సింగ్.. వచ్చిన అవకాశాన్ని రెండు చేతులతో ఒడిసి పట్టుకున్నాడు. తొలి ఓవర్లోనే ట్రావిస్ హెడ్‌ను ఔట్ చేసిన అర్షదీప్.. తన రెండో ఓవర్లో జాస్ ఇంగ్లిస్‌ను పెవిలియన్‌కు పంపించాడు. దీంతో 14 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియా ఇబ్బందుల్లో పడింది. కానీ టిమ్ డేవిడ్ (38 బంతుల్లో 74), స్టోయినిస్ (39 బంతుల్లో 64) రాణించడంతో 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. ఓ మాదిరి లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్.. అభిషేక్ శర్మ (15 బంతుల్లో 25) దూకుడుతో శుభారంభం చేసింది. అభిషేక్ శర్మను ఔట్ చేసిన నాథన్ ఎల్లిస్.. మరో ఓపెనర్ గిల్ (12 బంతుల్లో 15 పరుగులు)ను కూడా పెవిలియన్ చేర్చాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (11 బంతుల్లో 24) వేగంగా ఆడగా.. తిలక్ వర్మ (26 బంతుల్లో 29), అక్షర్ పటేల్ (12 బంతుల్లో 17) ఫర్వాలేదనిపించారు. అక్షర్ పటేల్ ఔటయ్యాక.. శివమ్ దూబే క్రీజ్‌లోకి వస్తాడనుకుంటే అనూహ్యంగా వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్‌కు దిగా డు. అప్పటికీ భారత్ స్టడీగా ఆడుతున్న ప్పటికీ.. విజయానికి దూరంగానే ఉంది. ఈ స్థితిలో వాషింగ్టన్ సుందర్ దూకుడుగా ఆడాడు. తాను ఎదుర్కొన్న రెండో బంతికే సిక్స బాదిన సుందర్.. ఆ తర్వాత ఆసీస్ బౌలర్లను చీల్చి చెండాడు. అక్షర్ పటేల్ ఔటయ్యాక క్రీజ్‌లోకి వచ్చిన జితేష్ శర్మ (13 బంతుల్లో 2) సైతం వేగంగా ఆడాడు. దీంతో భారత్ 18.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేధించింది. బ్యాట్‌తో అదర గొట్టిన సుందర్.. 23 బంతుల్లో 49 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో సుందర్ హిట్టర్ పాత్రను పోషించగా.. శివమ్ దూబే బౌలర్ పాత్ర పోషించడం గమనా ర్హం. ఐపీఎల్ ఫ్రాంచైజీ చెన్నై సూపర్ కింగ్స్.. దూబేను మంచి బ్యాటింగ్ ఆల్‌రౌండర్ గా తీర్చిదిద్దింది. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు దిగడంతోపాటు 2-3 ఓవర్లు బౌలింగ్ వేసేలా దూబేను మలుచుకుంది. కానీ టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం.. దూబేను బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా చూస్తున్నాడు. అతడికి బంతిని ఇవ్వడానికే ప్రాధాన్యం ఇస్తున్న గంభీర్.. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు పంపిస్తున్నాడు. వాషింగ్టన్ సుందర్‌లో మంచి బ్యాటర్ ఉన్నాడనే విషయాన్ని గంభీర్ పసిగట్టాడని.. అందుకే అతణ్ని బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకు పంపిస్తున్నాడని నెటిజన్లు చెబుతున్నారు.



# చక్కని ఆరోగ్యం

## చందమామలాంటి అందం కావాలా?

ఖర్జూరాల్లో ఇతర పండ్ల కంటే ఎక్కువ కేలరీలు ఉంటాయి. అందుకే రోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల కడుపు శుభ్రపడుతుంది. మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అవి పేగుల నుంచి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడతాయి. ఖర్జూరం రుచికి తీపిగా ఉండటమేకాకుండా ఇందులో పోషకాలు కూడా దండిగా ఉంటాయి. ఇందులో అనేక పోషక లక్షణాలు ఉన్నాయి. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారికి ఖర్జూరం మేలు చేస్తుంది. అయితే ఇందులో



ఇతర పండ్లకంటే ఎక్కువ కేలరీలు ఉంటాయి. అందుకే రోజూ రెండు ఖర్జూరాలు తినడం వల్ల కడుపు శుభ్రపడుతుంది. మలబద్ధకం నుంచి ఉపశమనంలభిస్తుంది. ఖర్జూరాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అవి పేగుల నుంచి విషపూరితఅంశాలను తొలగించడంలో సహాయపడతాయి. ఇది నిర్విషీకరణకు సహాయపడుతుంది. ఖర్జూరాల్లో ఇతర పండ్ల కంటే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటిలోని ఫ్లేవనాయిడ్లు వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు డయాబెటిస్, అల్జీమర్స్, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇది వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఫినోలిక్ ఆమ్లాల శోథ నిరోధక లక్షణాల కారణంగా ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఖర్జూరాలు తీపిగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ ఇవి మధుమేహ వ్యాధిగ్రస్తులకు సురక్షితం. వీటిలో తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. అందువల్ల అవి రక్తంలో చక్కెర పెరగడానికి అనుమతించవు. అయితే పరిమితంగా మాత్రమే వీటిని తీసుకోవాలి. ఖర్జూరంలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకలను బలంగా చేస్తుంది. ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యల నుంచి కూడా రక్షిస్తుంది. ఖర్జూరంలో రాగి, మాంగనీస్, సెలీనియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల నిర్మాణానికి సహాయపడతాయి. ఖర్జూరాలు ఫైటోహార్మోన్లకు మంచిమూలం. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ముడ తలు తగ్గుతాయి. చర్మం మరింత సాగేలా చేస్తుంది.

## మునగకాయ నీరు లాభాలు..

మునగ.. ఇది బహుళార్ధసాధక చెట్టు. దీని ఆకులు, పువ్వులు, కాయలను ఆహారం కోసం, వివిధ ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. మునగకాయలు ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన అనేక పోషకాలను కలిగి ఉంటాయి. మునగ నీరు కూడా ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగి ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మునగ కాయ నీళ్లు అనేక రకాల వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుందని వివరిస్తున్నారు. మునగకాయలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటిని తినడం వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చు. మునగకాయలలో ప్రోటీన్, విటమిన్లు ఎ, సి, బి కాంప్లెక్స్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి శరీరానికి చాలా మేలు చేస్తాయి. మునగకాయ నీరు మిమ్మల్ని వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడటమే కాకుండా మీ మొత్తం ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. మునగకాయ ఆకు అయినా, బెరడు అయినా, లేదా మునగకాయ కాయ అయినా, మునగకాయ అన్ని భాగాలు ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటాయి. మునగకాయ నీరు తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియదు. మునగ కాయ వాటర్ శరీర రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు శరీరానికి బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడే శక్తిని ఇస్తాయి. దీన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల కాలానుగుణ వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించుకోవచ్చు. మునగ కాయలు ఫైబర్, ఆయుర్వేద లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీని నీరు పేగు వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణక్రియ నిర్వహించబడుతుంది. కడుపు తేలికగా అనిపిస్తుంది. మునగకాయ వాటర్ జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. అదనపు కొవ్వును తగ్గిస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల బరువు తగ్గడం వేగవంతం అవుతుంది. మునగ కాయ వాటర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడుతుంది. దీని లక్షణాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. డయాబెటిస్‌ను నియంత్రిం చడంలో సహాయపడతాయి. ప్రతిరోజూ దీనిని తాగడం డయాబెటిక్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. మునగకాయ నీటిలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మెరిసే చర్మాన్ని, బలమైన జుట్టును ప్రోత్సహిస్తాయి. ఇది చర్మం నుండి విషాన్ని బయటకు పంపి జుట్టు మూలాలను పోషిస్తుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. మీ జుట్టుకు మెరుపు వస్తుంది. మునగకాయ నీటిని ఎలా తయారు చేయాలి? 3-4 తాజా మునగకాయలు, 2-3 గ్లాసుల నీటిని తీసుకోవాలి. ముందుగా మునగ కాయలను ముక్కలుగా కట్ చేసుకోవాలి. వాటిని నీటిలో వేసి 10-15 నిమిషాలు తక్కువ మంట మీద మరిగించాలి. నీటిని వడకట్టి తీసుకోవాలి. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో లేదా పగటిపూట కూడా తాగొచ్చు. ఈ మునగ కాయ వాటర్ అనేది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడే సహజమైన, సరళమైన నివారణ. దీనిని తీసుకోవడం వల్ల అనారోగ్యాన్ని నివారించడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా ప్రోత్సహిస్తుంది.




## వీళ్లు బొప్పాయిని ఎట్టి పరిస్థితుల్లో తినకూడదు !

బొప్పాయి పండు తినటం వల్ల ఆరోగ్యం, అందం కూడా పెరుగుతుంది. కానీ, బొప్పాయి అందరూ తినవచ్చు అనుకుంటే మాత్రం పొరపాటే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కొన్ని అనారోగ్య సమస్యలున్న వారు పొరపాటున కూడా ఈ పండు తినకూడదని చెబుతున్నారు. అలాంటి వారు బొప్పాయి తినటం వల్ల ప్రయోజనానికి బదులుగా హాని కలుగుతుంది. బొప్పాయిలో బోలెడన్ని పోషకాలు నిండి ఉంటాయి. విటమన్ సి, ఎ పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ మన శరీరానికి కావాల్సిన ఇమ్యూనిటీ పెరగడంతోపాటు మంచి ఆరోగ్యాన్ని అందిస్తాయి. బొప్పాయి పండు తినటం వల్ల ఆరోగ్యం, అందం కూడా పెరుగుతుంది. కానీ, బొప్పాయి అందరూ తినవచ్చు అనుకుంటే మాత్రం పొరపాటే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. కొన్ని అనారోగ్య సమస్యలున్న వారు పొరపాటున కూడా ఈ పండు తినకూడదని చెబుతున్నారు. అలాంటి వారు బొప్పాయి తినటం వల్ల ప్రయోజనానికి బదులుగా హాని కలుగుతుంది. బొప్పాయిలో ఫైబర్, విటమిన్ సి వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ, ఈ పండు ఇప్పటికీ చాలా మందికి హానికరం. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ పోషకం కాల్షియంతో కలిస్తే సమస్యలు వస్తాయి. మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలు ఉన్నవారు ఈ పండు తినకూడదు. అలాగే, రక్తాన్ని పలుచబరిచే మందులు తీసుకుంటున్నవారు పులియబెట్టిన బొప్పాయి తినటం వల్ల హానికరంగా మారుతుంది. గుండె జబ్బులతో బాధపడేవారు సాధారణంగా ఈ మందును తీసుకుంటారు. అలాంటి వారికి బొప్పాయి విషంగా మారే అవకాశం ఉంటుంది. శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారు కూడా బొప్పాయికి దూరంగా ఉండాలి. ఈ పండులోని ఎంజైమ్ ఆస్తమా రోగులకు హానికరం. చాలా మంది ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, గర్భిణీ స్త్రీలు బొప్పాయి తినకూడదు అంటారు. ఎందుకంటే అది వారికి హాని కలిగిస్తుంది. కొన్ని రకాల అలెర్జీల వంటి సమస్యను ఎదుర్కొంటున్న వారు కూడా బొప్పాయి తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే దానిలోని పపైన్ కంటెంట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. మీ చర్మంపై దురద లేదా మంటను కలిగిస్తుంది.



## ప్రోటీన్ కోసం వెజిటేరియన్ ఫుడ్స్

వెజిటేరియన్స్‌కి పోషకాలు అందవు అంటారు. కానీ, పోషకాలు కేవలం నాన్‌వెజ్‌లో మాత్రమే ఉండదండి. మన చుట్టూ ఉండే కొన్ని వెజిటేరియన్ ఫుడ్స్‌లో కూడా పుష్కలమైన ప్రోటీన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల కండరాల బలం పెరగడం దగ్గర్నుంచీ కడుపు నిండిన బరువు ఉంటుంది. బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది. ఎక్కువగా ప్రాసెస్ చేయని ఫుడ్స్ ఇలాంటి ఫుడ్స్‌ని తింటే మీరు ఉపవాసం ఉంటే మధ్యమధ్యలో ఆకలి ఉండదు. పైగా ఆరోగ్యానికి చాలా మంచిది. మరి అలాంటి ప్రోటీన్ రిచ్ వెజిటేరియన్ ఫుడ్స్ ఏంటో తెలుసుకోండి. మనలో చాలామందికి ఈ విషయం గురించి తెలియకుండానే పప్పులు తింటున్నాం. అదేంటంటే, పప్పుల్లో పుష్కలంగా ప్రోటీన్ ఉంటుంది. ఇందులో ఫైర్ కూడా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల పెద్ద ప్రేగుల్లోని మంచి బ్యాక్టీరియాకి హెల్ప్ చేస్తుంది. పప్పు ధాన్యాలు తింటే గుండె సమస్యలు, షుగర్, అధిక బరువు, క్యాన్సర్స్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. దీనికి కారణం ఇందులోని ఫోలేట్, మాంగనీస్, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి ఎన్నో పోషకాలు. కిడ్నీ బీన్స్‌లో కూడా పుష్కలంగా ప్రోటీన్ ఉంటుంది. శనగల దగ్గర్నుంచీ, రకరకాల బీన్స్‌లు కూడా ప్రోటీన్ రిచ్ ఫుడ్స్. ఇందులో సంక్లిష్ట కార్బోహైడ్రేట్స్ ఉంటాయి. వీటితో పాటు ఫైబర్, ఐరన్, ఫోలేట్, పాస్ఫరస్, పొటాషియం, మాంగనీస్ వంటి గుణాలు ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గడమే కాకుండా రక్తంలో చక్కెర తగ్గుతుంది. బీపి తగ్గుతుంది. బెల్లీ ఫ్యాట్




తగ్గుతుంది. వీటిని రెగ్యులర్‌గా కాకుండా కాస్త మసాలా వండుకుని తింటే నాన్‌వెజ్ కంటే ఎంతో రుచిగా ఉంటాయి. పచ్చి బఠానీలు ఇందులోనూ పుష్కలంగా ప్రోటీన్ ఉంటుంది. ఓ కప్పు పచ్చి బఠానీల్లో దాదాపు 9 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటితో పాటు ఫైబర్, థయామిన్, ఫోలేట్, మాంగనీస్, విటమిన్, కెలతో పాటు ఐరన్, మెగ్నీషియం, పాస్ఫరస్, జింక్, కాపర్, ఇతర బి విటమిన్స్ ఉంటాయి. వీటిని మనం ఎలా అయినా వండుకోవచ్చు. ఏంచక్కా వీటితో స్నాక్స్ కూడా చేసుకుని తినొచ్చు. ఉడికించి కాస్త పోపు వేసుకుని తింటే బ్రేక్‌ఫాస్ట్ లంచ్ ఎప్పుడైనా చాలా బాగుంటుంది. నట్స్, సీడ్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇందులో ప్రోటీన్ పోషకాలు ఉంటాయి. బాదం ఓ ఔన్స్ పరిమాణంలో దాదాపు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. వీటితో పాటు ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, సెలీనియం, పాస్ఫరస్, విటమిన్ ఈ, కొన్ని బి విటమిన్స్‌తో పాటు ఫైబర్, హెల్దీ ఫ్యాట్స్ కూడా ఉంటాయి. వీటితో పాటు యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. వీటిని నానబెట్టుకుని తింటే మంచిది. అలా కాకుండా వాటిని నూనెలో వేయించి తింటే పోషకాలు తగ్గుతాయని గుర్తుంచుకోండి. వీటిని స్నాక్స్‌లా, స్వీట్స్‌లో ఎలా అయినా చేసుకుని తినొచ్చు. అన్నీ స్పెషల్ ఫుడ్స్ గురించి చెబుతున్నారు. మరీ రెగ్యులర్‌గా తినే కూరగాయల్లో ప్రోటీన్ ఉండదా అంటే అందులోనూ ఉంటాయి. బ్రకోలీ, పాలకూర, బంగాళాదుంపలు, చిలగడదుంపలు, బ్రస్సెల్ స్ప్రౌట్స్‌లో ప్రోటీన్ ఉంటుంది. ఇక పండ్లలో జామ, మల్బరీస్, బ్లాక్ బెర్రీస్, అరటిపండ్లలో కూడా ప్రోటీన్ ఉంటుంది. కాబట్టి, హ్యాపీగా తినేయొచ్చు.

## బరువు తగ్గడానికి ఏది బెస్ట్..?

అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మంచివి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. చలికాలంలో బరువు తగ్గడానికి అరటి కాయ తినాలా..? అరటిపండా..? ఈ రెండింటి మధ్య



ఉన్న తేడాలు, ఆరోగ్య ప్రయోజనాలు గురించి తెలుసా..? శీతాకాలంలో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ సీజన్‌లో ఆహారపు అలవాట్లు, జీవనశైలి మారడం వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఈ చలికాలంలో లభించే పండ్లలో అరటిపండు చాలా రుచికరమైనది, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. అయితే అరటి కాయ తినాలా..? అరటిపండు తినాలా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. పండిన అరటిపండ్లు ఎప్పుడూ మంచి రుచిని, తక్షణ శక్తిని అందిస్తాయి. పండిన అరటిపండ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది వాటిని అద్భుతమైన శక్తి వనరుగా మారుస్తుంది. ఇవి అధిక గ్లైసెమిక్ సూచిక కలిగి ఉంటాయి. దీని అర్థం ఇవి శక్తిని త్వరగా విడుదల చేస్తాయి. పండిన అరటిపండ్లు సులభంగా జీర్ణమవుతాయి. కాబట్టి ఇవి పిల్లలకు, అథ్లెట్లకు తక్షణ శక్తిని అందించడానికి ఉత్తమ ఎంపిక. పచ్చి అరటిపండ్లు పండిన వాటి కంటే భిన్నమైన, ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. పచ్చి అరటిపండ్లలో రెసిస్టెంట్ స్టార్చ్ అనే ఒక రకమైన కార్బోహైడ్రేట్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థలో నెమ్మదిగా కదులుతూ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మధుమేహం ఉన్నవారు లేదా ఇన్సులిన్ నిరోధకత సమస్య ఉన్నవారికి పచ్చి అరటిపండ్లు చాలా మంచివి. లక్ష్యం బరువు తగ్గడం అయితే పచ్చి అరటిపండు మీకు ఉత్తమంగా సహాయ పడుతుంది. పచ్చి అరటిపండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. అధిక ఫైబర్ కారణంగా, ఇది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీనివల్ల తరచుగా ఆకలి వేయకుండా ఉంటుంది. అతిగా తినడాన్ని నియంత్రించడం ద్వారా బరువు నియంత్రణలో ఉంచుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రెండు రకాల అరటిపండ్లు వాటి ప్రయోజనాలను కలిగి ఉంటాయి. తక్షణ శక్తి కావాలంటే పండిన అరటిపండు. జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణ లేదా బరువు తగ్గడం కోసం అయితే పచ్చి అరటిపండు తినడం బెస్ట్. మీ వ్యక్తిగత ఆరోగ్య అవసరాలు, లక్ష్యాల ఆధారంగా సరైన అరటిపండును ఎంచుకోవచ్చు.

## చెరకు, చెరకు రసం.. ఆరోగ్యానికి ఏది బెటర్

చెరకు.. దీనిని కేవలం తీపి కోసం మాత్రమే కాదు.. హిందూ పండుగలలో దేవుడికి నైవేద్యంగానూ ఉపయోగిస్తారు. రుచిలో తియ్యగా ఉండి ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందించే ఈ చెరకు.. తక్షణ శక్తిని ఇవ్వడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. తక్షణ శక్తికి చెరకు రసం: చెరకు, దాని రసం రెండూ శరీరానికి త్వరగా శక్తిని అందించేవే.. చెరకును నమిలినప్పుడు, శరీరానికి గ్లూకోజ్ నెమ్మదిగా విడుదలవుతుంది. ఇది దీర్ఘకాలిక శక్తిని అందిస్తుంది. చెరకు రసం తాగడం ద్వారా గ్లూకోజ్ వెంటనే రక్తంలో కలిసి తక్షణ శక్తిని ఇస్తుంది. ముఖ్యంగా అలసటగా ఉన్నప్పుడు లేదా వ్యాయామం తర్వాత చెరకు రసం తాగడం చాలా ఉపయోగకరం. జీర్ణక్రియకు ఫైబర్ బలం: జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడంలో చెరకు ముఖ్యపాత్ర పోషిస్తుంది. చెరకును నమిలేటప్పుడు అందులోని ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. దీని ద్వారా జీర్ణవ్యవస్థ బలంగా మారుతుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఇతర కడుపు సమస్యలు తగ్గుతాయి. చెరకు రసం కూడా జీర్ణక్రియకు మేలు చేస్తుంది. కానీ నమలడంతో పోలిస్తే రసంలో ఫైబర్ తక్కువగా ఉండటం వల్ల దాని ప్రభావం కొంచెం తక్కువగా ఉంటుంది. దంతాలు, చిగుళ్లకు బలం: ఆశ్చర్యకరంగా.. చెరకు నమలడం వల్ల దంతాలు శుభ్రపడతాయి. చిగుళ్ళు కూడా బలంగా తయారవుతాయి. ఇందులో ఎముకలను బలోపేతం చేసే కాల్షియం, పాస్ఫరస్ వంటి ముఖ్యమైన మినరల్స్ ఉంటాయి. చెరకు నమలడం దంత ఆరోగ్యానికి దీర్ఘకాలిక ప్రయోజనాలను అందిస్తుంది. ఇమ్యూనిటీ – డీటాక్స్: చెరకు, చెరకు రసం రెండూ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీరం బ్యాక్టీరియల్, వైరల్ ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు శక్తినిస్తాయి. చెరకు రసంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు కాలేయాన్ని శుభ్రపరచడానికి సహాయపడతాయి. తక్షణ డీటాక్స్ ఫలితాల కోసం రసం తాగడం మంచిది. నమలాలా..? తాగాలా..?: చెరకును నమలడం, రసం తాగడం రెండూ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీరు మీ శక్తిని క్రమంగా పెంచుకోవాలని, కడుపు సమస్యల నుంచి రిలీఫ్, దంతాలు, చిగుళ్లను పటిష్టం చేసుకోవాలని అనుకుంటే చెరకును నమిలి తినడం ఉత్తమం.



# సినిమా

## ఇది మరిచిపోలేని అనుభూతిని ఇవ్వనుంది



మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామి లీ ఎంటర్‌టైనర్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. హిట్ మెషిన్ అనిల్ రావి పూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. వెంకటేష్ ఇటీవలే ఈ సెట్‌లో జాయిన్ అయ్యారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పి స్తున్నా రు. ఈరోజు నుండి చిరంజీవి గారు, ఫైటర్స్ బృందం పాల్గొనే స్టైలిష్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను హైదరాబాద్‌లో చిత్రీకరించడం ప్రారంభించారు. ఇది ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా విజువల్‌గా అద్భుతంగా తెరకెక్కిస్తు న్నారు. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ పర్యవేక్షణలో ప్రతి సన్నివేశం గ్రాండ్‌గా రూపొందు తోంది. చిరంజీవి గారి చరిష్మా, గ్రేస్, అనిల్ రావిపూడి టచ్ కలిసిన ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందించ నుంది. అలాగే సినిమా మొత్తానికే హైలెట్ కానుం దట. ప్రస్తుతం చిత్ర నిర్మాణ కార్యక్రమాలు వేగంగా జరుగుతు న్నాయి. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, వి.టి.వి. గణేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సమకూర్చిన ఫస్ట్ సింగిల్ "మీసాల పిల్ల" దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతోంది. 2026 సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ గారు బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ప్రేక్షకులు ముందుకు రానుంది.

## ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు..


టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ గత కొద్ది రోజులుగా వార్తల్లో నిలుస్తున్నారు. ఆయన సినిమాలు చేస్తానని చెప్పి కొంతమంది నిర్మాతల దగ్గర డబ్బులు వసూల్ చేసినట్లు పలు పుకార్లు జోరందుకున్న విషయం తెలిసిందే.ప్రముఖ నిర్మాత నిరంజన్ రెడ్డి, ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వచ్చిన 'హనుమాన్' సంచలనం సృష్టించింది. ఈక్రమంలోనే.. ప్రశాంత్ వర్మ, నిరంజన్ రెడ్డి మధ్య వివాదం ఏర్పడినట్లు తెలుస్తోంది. ఇక ఇప్పుడు ఈ సీక్వెల్‌కు ఆయన నిర్మాతగా వ్యవహరించడం లేదని టాక్. దానికి కారణం వీరి వివాదాలే అని తెలుస్తోంది ఇక వీరిద్దరూ ఒకరిపై ఒకరు కంప్లైంట్ చేసుకున్నట్లు గత రెండు రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా, ప్రశాంత్ వర్మ ట్విట్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చారు."కొన్ని మీడియా చానల్స్ సోషల్ మీడియా పేజీలు ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన ఫిర్యాతు వివరాలను అలాగే నా సమాధానం లేదా కొన్ని భాగాలను మాత్రమే



ప్రచురించడం నా దృష్టి కి వచ్చింది. ఈ పక్ష పాత, బాధ్యతారహిత, ఏకపక్ష సమాచారం ప్రసారం చేయడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. నాకు, ప్రైమ్‌షో ఎంటర్ టైన్‌మెంట్ ప్రైవేట్ లిమి టెడ్ మధ్య ఉన్న వివాదం ప్రస్తుతం తెలుగు ఫిల్మ్ ఛాంబర్, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ ముందు విచారణలో ఉంది. ఈ దశలో అంతర్గత పత్రాలు ఇమేయిల్స్, ఒప్పందాలు లేదా ఆర్థిక వివరాల ను బహిర్గతం చేయడం అనేది విచారణలో జోక్యం చేసుకోవడం వంటి చర్య అవుతుంది. ఇది ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయాలను ఉద్దేశంతో జరుగుతోంది. నా మీద చేసిన అన్ని ఆరోపణలు అసత్యం, నిరాధారం ప్రతీకారపూరితమైనవే అని నేను స్పష్టంగా తెలియ జేస్తున్నాను. అన్ని మీడియా సంస్థలు ఈ అంశంపై ఊహాగానాల ఆధారంగా ప్రచా రం చేయడం మానుకోవాలి. అలాగే తెలుగు ఫిల్మ్ ఛాంబర్ విచారణ ఫలితం వచ్చే వరకు వేచి చూడాలని కోరుతున్నాను" అని ఓ నోట్ విడుదల చేశారు. దీంతో ఇది చూసిన వారంతా బిగ్ ట్విస్ట్ ఇచ్చాడుగా.. అంటూ మామూలోడు కాదని అంటున్నారు. వివాదం ఉందనేచెప్తూనే.. తన తప్పులేదని స్పష్టం చేయ డంపై అనుమానాలు వ్యక్తం చేస్తు న్నారు.

## మీ ఆప్యాయత నాకు అత్యంత విలువైనది

తమ అభిమాన హీరోల పుట్టినరోజులు అనగానే అభిమానులంతా ఆ హీరో ఇంటి పరిసర ప్రాంతాలకు వెళ్లి నానా హంగామా చేస్తుంటారు. రాత్రి 12 గంటలకు గేట్ వద్దనే కేక్ కటింగ్స్ చేస్తూ పుట్టినరోజును సెలబ్రేట్ చేస్తారు.కొంతమంది బయటకు వచ్చి మరీ అభిమానులను సంతోష పరుస్తారు. కానీ కొందరు మాత్రం అలా చేయకుండా ఇంటి వద్దకు కూడా



రావద్దని ముందే ప్రకటన విడుదల చేస్తుంటారు. తాజాగా, షారుఖ్ ఖాన్ పుట్టినరోజు కావడంతో అంతా ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. కానీ అభిమానులకు మాత్రం తీవ్ర నిరాశ ఎదురైంది. తమ అభిమాన హీరో బయటకు వచ్చి కలుస్తాడనుకుంటే.. షారుఖ్ మాత్రం వారిని పలకరించలేకపోయాడు. దానికి కారణం ఇటీవల ఆయనకు బాంబ్ బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. భద్రత కోసమే రాలేకపోయాడు. ఈ విషయంపై అభిమానులకు క్షమాపణలు చెప్తూ ట్విట్టర్ ద్వారా ఓ పోస్ట్ పెట్టాడు. "మీ అందరికీ నా హృదయపూర్వక క్షమాపణలు తెలియజేస్తున్నాను. నా నిర్ణయం భద్రమే కోసమే. మీరంతా చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత నాకు అత్యంత విలువైనది. మిమ్మల్ని చూడలేకపోయినా మీకంటే ఎక్కువగా నేను మిమ్మల్ని మిస్ అవుతున్నాను. అతి త్వరలోనే మీ అందరినీ కలుసుకొని నా ప్రేమను తెలియజేయడం కోసం ఎదురుచూస్తున్నాను" అని రాసుకొచ్చారు. దీంతో అభిమానులు కాస్త సంతోష పడుతున్నారు. ఇక గత కొద్ది రోజులుగా పలుచోట్ల తొక్కిసలాటలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో.. రిస్క్ ఎందుకని ఆలోచించి షారుఖ్ బయటకు రాలేదు. అలా చేయడమే మంచిది అయిందని అంతా అభిప్రాయపడుతున్నారు.


## విడుదలకు ముందే నేషనల్ అవార్డుపై చర్చ



తమ సినిమా గొప్పదనం గురించి.. అలాగే ఆర్టిస్టుల నటన గురించి విడుదలకు ముందు మాట్లాడుతూ.. అవార్డ్ విన్నింగ్ పెర్ఫామెన్స్ ఇచ్చారని.. తమ సినిమాకు నేషనల్ అవార్డు గ్యారెంటీ అని చిత్ర బృందాలు హైప్ ఇచ్చుకోవడం మామూలే. ఐతే ఒక చిత్ర బృందం కాకుండా బయటి వాళ్లు దాని గురించి ఇలా మాట్లాడుకోవడం అరుదే. వచ్చే శుక్రవారం విడుదల కాబో తున్న రష్మిక మందన్నా సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్' గురించి ఇప్పుడు ఇండస్ట్రీలో ఇలాంటి చర్చే జరుగుతోంది. దర్శ కుడిగా తన తొలి చిత్రం 'చి ల సౌ'తో నేషనల్ అవార్డు సాధించిన రాహుల్ రవీంద్రన్.. మరోసారి అలాంటి మంచి సినిమానే తీశాడంటున్నారు. 'మన్మథుడు-2' అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్న రాహుల్.. ఈసారి పూర్తిగా తన పంథాలోనే 'ది గర్ల్ ఫ్రెండ్' తీశాడు. ఇటీవలే రిలీజైన ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. మోడర్న్ రిలేషన్‌షిప్స్ మీద కాంప్లెక్స్ సబ్జెక్ట్ తీసుకుని.. హృద్యంగా ఈ సినిమాను రూపొందించినట్లు న్నాడు రాహుల్. ఆల్రెడీ ఇండస్ట్రీలో కొందరు ప్రముఖులకు చిత్ర బృందం సినిమాను చూపించిందట. చూసిన వాళ్లందరూ గొప్ప సినిమా అని కొనియాడినట్లు సమాచారం. సెన్సార్ బోర్డు నుంచి కూడా సినిమాకు ప్రశంసలు దక్కాయట. విడుదల తర్వాత ఈ సినిమా కాన్సెప్ట్ చర్చనీయాంశం అవుతుందని అంటున్నారు. అలాగే రష్మిక పెర్ఫామెన్స్ కూడా వేరే లెవెల్లో ఉంటుందని.. సినిమాతో పాటు ఆమెకూ జాతీయ పురస్కారం దక్కే అవకాశాలున్నాయని ఇండస్ట్రీలో ఒక డిస్కషన్ నడుస్తోంది. రష్మికకు జోడీగా నటించిన దీక్షిత్ శెట్టి పెర్ఫామెన్స్ సైతం వేరే లెవెల్లో ఉంటుందని అంటున్నారు. ఐతే ఇదంతా సినిమాకు హైప్ తీసుకురావడానికి జరుగుతున్న డిస్కషనా.. లేక నిజంగానే సినిమాలో అంత కంటెంట్ ఉందా అన్నదీ చూడాలి. గీతా ఆర్ట్స్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మించారు.

## 'ప్రేమంటే' రిలీజ్‌కి రెడీ

ప్రియ దర్శి, ఆనంది జంటగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ మూవీ 'ప్రేమంటే'. సుమ కనకాల ముఖ్య పాత్ర చేస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని పుస్కూర్ రామ్ మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మాణంలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సమర్పిస్తోంది. దివంగత నారాయణ్ దాస్ నారంగ్‌కి ట్రిబ్యూట్‌గా నిలిచే ఈ చిత్రానికి ఆదిత్య మెరుగు సహ నిర్మాత. ఈ చిత్ర టీజర్‌ను ఆదివారం లాంచ్ చేశారు.



హీరో ప్రియ దర్శి మాట్లాడు తూ, 'టీజర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనం దంగా ఉంది. ఈ నెల 21 గుర్తుపెట్టుకోండి. డిస్ట్రిక్ యాప్‌లో ఒక టికెట్ కొని, ఒక టికెట్ ఉచితంగా పొం దండి' అని అన్నారు. 'థ్రిల్ కావాలనే అమ్మాయి, లైఫ్‌లో సెటిల్ అవ్వాలి అనుకునే అబ్బాయి కలిస్తే ఎంత ఫన్ ఉంటుందో ఈ సినిమాలో చూస్తారు' అని డైరెక్టర్ నవనీత్ శ్రీరామ్ చెప్పారు. నిర్మాత జాన్వి నారంగ్ మాట్లాడుతూ, 'ఒక బ్యూటీఫుల్ సినిమా తీసుకొస్తున్నాం. తప్పకుండా చూడండి. మీ అందరికీ నచ్చుతుంది' అని అన్నారు. 'ఇందులో నేను పోషించిన పాత్ర మిమ్మల్ని బాగా అలరిస్తుంది' అని సుమ కనకాల చెప్పారు.

## గుడ్ న్యూస్ చెప్పిన రామ్ పోతినేని

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన ప్రమోషనల్ మెటీరియల్‌తో ఈ సినిమా భారీ బజ్‌ను సృష్టించింది. టైటిల్ గ్లింప్స్, పాటలు, టీజర్ ప్రతి ప్రమోషనల్ కంటెంట్ ఉత్సాహాన్ని పెంచింది. తాజాగా సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేసుకుంది. చివరి పాట చిత్రీకరణతో సినిమా నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా హీరో రామ్ ఒక స్పెషల్ నోట్ షేర్ చేశారు. "ఫైనల్లీ షూటింగ్ పూర్తయింది. నేను గర్వపడే సినిమా... మనమందరం గర్వపడే ప్రాజెక్ట్ ఇది. నా



కెరీర్‌లో ఈ అందమైన సినిమా ఇచ్చిన మహేష్‌కి ధన్యవాదాలు. నవంబర్ 28న 'ఆంధ్రా కింగ్ తాలూకా' మీ ముందుకు వస్తోంది" అని రాసుకొచ్చారు. ఈ విషయం తెలుసుకున్న రామ్ అభిమానులు సంతోషపడుతున్నారు. కాగా.. ఇప్పుడు సినిమా టీమ్ మొత్తం పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ప్రమోషనల్ క్యాంపైన్‌పై ఫోకస్ చేస్తోంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో సూపర్‌స్టార్‌గా కనిపించనున్నారు. రావు రమేశ్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ఈ క్యారెక్టర్ ఇప్పటి వరకూ ఏ హీరో చేయలేదు



నవ దళపతి సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. ఈ సినిమాకు వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ మూవీని శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా.. మూవీ మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సుధీర్ బాబు మాట్లాడుతూ.."కృష్ణ గారి అల్లుడు, మహేష్ బాబు గారి బావ. ఇది నేను గర్వంగా ప్రేమగా ఒప్పుకుంటున్నాను. నేను యాక్టర్ అవ్వాలనుకున్న మూమెంట్ తలుచుకుంటే భయమేస్తుంది. యాక్టర్ అవ్వాలని కోరికనే పర్మినెంట్‌గా చంపేయాలనుకున్నాను. ఎందుకంటే కోరిక ఎంత బలంగా ఉందో రెస్పాన్సిబిలిటీ కూడా అంతే ఉంది. యాక్టర్‌గా సక్సెస్ అవుతానా? ప్రేక్షకులు నన్ను యాక్సెప్ట్ చేస్తారా? ఇలా చాలా భయాలు ఉండేవి. కాకపోతే నేను మొండి వాడిని. కృష్ణ గారి అల్లుడు, మహేష్ గారి బావగానే ప్రయత్నాలు మొదలు పెట్టాను. ఎంతోమంది నిర్మాతలను కలిసాను. అడిషన్స్ ఇచ్చాను. యాక్షన్ వీడియోలు పట్టుకుని ప్రతి ఆఫీస్‌కి తిరిగాను. నాకు దొరికింది ఒక ఎక్స్ట్రాగా ఒక కాఫీ మాత్రమే. కృష్ణానగర్ కష్టాలు తెలియకకోవచ్చు కానీ ఫిలింనగర్ బాధలు తెలుసు. తిండి లేకపోతే ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలియదు గానీ, కళ్ళ ఎదురుగా తిండి ఉండి నిరాశతో ముద్ద దిగని ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలుసు. బస్సులో నేను ట్రావెల్ చేయకపోవచ్చు. కానీ కారులో కూర్చుని ఏడవడం తెలుసు. ఇవన్నీ నేను సింపతి కోసం చెప్పట్లేదు. అలా అయితే నా మొదటి సినిమా అప్పుడే చెప్పేవాడిని. ఇప్పుడు నాకు సింపతీ అవసరం లేదు. ప్రేమ గౌరవం చాలు. మీరందరూ మహేష్ బాబు గారిపై ప్రేమతోనే వచ్చారు. అందరికీ థాంక్యూ సో మచ్. కానీ ఇందులో ఎవరో ఒకరు ఏదో మూలన నాకోసం వచ్చి ఉంటారు. నా కోసం చప్పట్లు కొట్టి ఉంటారు. నాకు మనసుకు తెలుస్తుంది. ఎవరో ఒకరు నా కోసమైతే వచ్చారు. ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఇలాంటి క్యారెక్టర్ ఏ హీరో చేయలేదు. ఘోస్ట్ హంటర్ క్యారెక్టర్ లో కనిపిస్తాను. ఈ సినిమా దెయ్యాలు దేవుడు ఉన్నాయని నమ్మేవారికి, లేవని నమ్మేవారికి ఇద్దరికీ సమానంగా నచ్చుతుంది. ప్రతి దానికి ఒక సైంటిఫిక్ రీజన్ తో చెప్పడం జరిగింది. నవంబర్ 7న అందరూ రెడీ అయిపోండి" అని అన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిల ఆరోగ్య పరీక్షా శిబిరం



దమ్మపేట నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, దుర్గం గొల్లగూడెం సోమవారం పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడం కోసం పట్వారీగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్) నుండి మెడికల్ ఆఫీసర్ డా. డి. దివాకర్ బృందంతో కలిసి పాఠశాలకు విచ్చేశారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిని సమీక్షించి, అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అలాగే కొందరు విద్యార్థులకు ఔషధాలు (మెడిసిన్) కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి. హెచ్. చంద్రకళ , పాఠశాల ఏ, ఎన్, ఎమ్, సరిత పాల్గొని మెడికల్ ఆఫీసర్ బృందానికి సహకరించారు. ఈ మెడికల్ క్యాంప్ ఎంతో సజావుగా, ప్రయోజనకరంగా సాగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషం వ్యక్తం చేసి, డా. డి. దివాకర్ మరియు వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలి.

- తాహసిల్దార్ కు వినతి పత్రం.
- బహుజన రాజ్యాధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కొండా శ్రీశైలం.



ఖానాపురం, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వము బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లును అమలు చేస్తామన్న విధంగా తక్షణమే 9వ షెడ్యూల్లో చేర్చి అమలు చేయాలని బహుజన రాజ్యాధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కొండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తాహసిల్దార్ నంగునూరి రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన రాజ్యాధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన విధంగా 42 శాతం రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వము ఒప్పించి బిల్లు అమలయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ జేఏసీ నాయకులు ఆబోతు అశోక్ యాదవ్, బూడిగే మల్లేషంగౌడ్, బరిగల వీరన్న, బుడిగే శ్రీనివాస్ గౌడ్, వల్లెపు శ్రీనివాస్, తండా రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి..

- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్..



ములుగు నవంబర్ 03 (వుదయం ప్రతినిది): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 46 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 13, భూ సమస్యలు 08, పెన్షన్ 05, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరా చేస్తున్న ముఠా అరెస్ట్

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




నారాయణపేట టౌన్ నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా పోలీస్ ప్రత్యేక చర్యలో భాగంగా, గంజాయి సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, 12.4 కిలోల గంజాయి, రూ.10,000 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 2 మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకుని 10 మంది నిందితులను రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 2న మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో కృష్ణ మండలంలోని కున్సి గ్రామ శివారులో ఎస్ఐ ఎస్ఎం నవీద్, కృష్ణ పోలీసులు వాహనల తనిఖీల చేస్తుండగా ఈ తనిఖీల్లో రెండు బైకులపై ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించగా, వారి వద్ద సంచిలో గంజాయిని అక్రమంగా నారాయణపేట జిల్లాకు రవాణా చేస్తున్నట్లు తెలిసిందని అట్టి వారిని విచారంగా కొంత సమాచారం మేరకు వెంటనే పోలీసు బృందం కృష్ణ రైల్వే స్టేషన్ వద్ద మరో ఐదుగురు వ్యక్తులను గుర్తించి అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుల వివరాలు సయ్యద్ అజార్ అలీ నారాయణపేట, మొహమ్మద్ సుఫియాన్ షా నారాయణపేట, కనిగిరి విశాల్–నారాయణపేట, ఉమేష్ యాదగిర్, కర్ణాటక, సోనియా యాదగిరి కర్ణాటక, లల్లన్ యాదగిర్ కర్ణాటక, సమీర్ సయ్యద్ యాదగిర్ కర్ణాటక, తుకారాం సోలాపూర్, మహారాష్ట్ర, సమీర్ సోలాపూర్ మహారాష్ట్ర, అక్షయ్ సోలాపూర్ మహారాష్ట్ర కు చెందినవారుగా గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. గంజాయి స్మగ్లింగ్, రవాణా, విక్రయం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొన్న అట్టి వ్యక్తులపై చట ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులు డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో మక్తల్ సిఐ రామ్ లాల్, కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ పురుషోత్తం, టాస్క్ ఫోర్స్ పోలీసులు హెచ్ సి గోప్య నాయక్ , టి. రాఘవేంద్ర గౌడ్, ఎం. రామస్వామి, ఎన్. అశోక్ కుమార్, శ్రీకాంత్ లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

# స్నేహితుడి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు





గద్వాల నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ఏరియా హాస్పిటల్ లో స్నేహితుడి జ్ఞాపకార్థం తోటి స్నేహితులు ఆద్వర్యంలో సోమవారం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గద్వాలకు చెందిన ఐడీబీఐ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్ స్వరూప్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మిత్ర బృందం గద్వాల జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో బాలింతలకు రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణి చేశారు అనంతరం ఆసుపత్రి ఆవరణలో రోగుల కుటుంబ సభ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సంస్కార్ స్కూల్ ఎర్రవల్లి సరస్వతి స్కూల్ కరస్పాండెడ్ వి. గోవర్ధన్ రెడ్డి కేటిదొడ్డి మండలం కాంగ్రెస్ నాయకులు తిమ్మారెడ్డి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ వెంకట కృష్ణారెడ్డి అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్ కుమార్ రెడ్డి, రాజేశ్వరి ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ రామిరెడ్డి, సయ్యద్ అహ్మద్ అన్సర్ అహ్మద్ పారిజాత కిరాణం రవికుమార్ చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

# నిజాయితీ చాటుకున్న మధిర డిపో ఆర్టీసీ సిబ్బంది.



మధిర,నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): మధిర డిపో బస్సు లో ఈనెల 2 న ఖమ్మం నుండి మధిర కు వస్తుండగా ఒక ప్రయాణికుడు సజ్జ శోభనబాబు మధిర ఎంప్లాయిస్ కాలనీ వాస్తవ్యులు ఖమ్మం నుండి మధిర కు ప్రయాణం చేస్తూ తను కూర్చున్న సీట్ లో తన మొబైల్ ఫోన్ మర్చిపోయి బస్సును అత్కూర్ క్రాస్ రోడ్ లో దిగి వెళ్ళినారు. బస్సు మధిర బస్టాండ్ కి వెళ్ళిన తర్వాత బస్సు లో మొబైల్ ఫోన్ పడి ఉండడం గమనించిన బస్సు కండక్టర్. నాగుల్ మీరా, డ్రైవర్ ఆర్.శ్రీనుమొబైల్ లోని నంబర్స్ ద్వారా సదరు ప్రయాణికుడి కి సమాచారం ఇవ్వడం జరిగింది. సెక్యూరిటీ సిబ్బంది- రాజేష్ సమక్షంలో 18,000 వేల రూపాయలు విలువ గల రియల్ మీ మొబైల్ ఫోన్ ను సదరు ప్రయాణికుడి కి అప్పగించడం జరిగింది. పోయిన తన మొబైల్ ను తిరిగి అందజేసినందుకు కండక్టర్,డ్రైవర్ కి మరియు డిపో మేనేజర్ శంకర్రావు మధిర డిపో సిబ్బంది కి ప్రయాణికుడు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు ప్రారంభించిన చైర్మన్ బండారు నరసింహారావు.



మధిర,నవంబర్ 3(వుదయం ప్రతినిధి): మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు మెప్మా ,డీసీఎంఎస్ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం మరియు మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి కే చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ అధికారులు విజయ్ చంద్ర, ఏవో సాయి దీక్షితులు,తహసిల్దార్ రాళ్ల బండి రాంబాబు,మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్,మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా,ఏం సి వైస్ చైర్మన్ ఆయిలూరి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు,కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి, సిపిఐ నాయకులు బెజవాడ రవిబాబు, ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు అద్దంకి రవికుమార్, వేల్పుల చెంచయ్య, వేమీరెడ్డి అనురాధ, షన్ను, తూములూరి రాజా, బాలు నాయక్, బాబురావు, కోట డేవిడ్, పులిబండ్ల చిట్టిబాబు, తూమటి నవీన్ రెడ్డి, నాగిరెడ్డి, మాగం ప్రసాద్, ఆత్మ కమిటీ డైరెక్టర్ లక్ష్మి, బుచ్చయ్య, బుచ్చిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ యర్రమల శ్రీనివాసరెడ్డి, మెప్మా డీసీఎంఎస్ సిబ్బంది.

# సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యటనకు ఏర్పాట్లు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 03(వుదయం ప్రతినిధి): జిల్లా పరిధిలోని పలిమెల, మహాముత్తారాం మండలాల్లో ఈ నెల 8 నుండి 15వ తేది వరకు సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యటించనుందందున అధికారులు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్సోరి నుండి మొత్తం 12 మంది సివిల్ సర్వీసెస్ అధికారులు పర్యటన నిమిత్తం జిల్లాకు రానున్నారని, పలిమెల, మహాముత్తారం మండలాల్లో వసతి, భోజన సౌకర్యాలు ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన ఉంటుందని సంబంధిత శాఖలు విభాగాలవారీగా నోట్స్ సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల ఫీల్డ్ విజిట్ అనంతరం అధికారులు పర్యటనపై ఫీడ్ బ్యాక్, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కోసం నివేదికలను తయారుచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 03(వుదయం ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 44 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని, అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాల నేపథ్యంలో దాడి...

- ఇద్దరు నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష ...
- ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా...

మెట్ పల్లి నవంబర్ 03 (వుదయం విలేఖరి) కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య అత్తమామల పై దాడి చేసిన కేసులో నిందితులకు ఆరు నెలల జైలు శిక్ష ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానాకు తీస్తూ మెట్పల్లి ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ అరుణ్ కుమార్ సోమవారం తీర్పునిచ్చారు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కథనం ప్రకారం మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన దురిశెట్టి శ్రీనివాస్ కుమార్తె మమత వివాహం ధర్మపురి మండలం, రాజారం గ్రామానికి చెందిన అశోక్తో జరిగింది మమత ఆరోగ్యం బాగాలేక కొంతకాలంగా మల్లాపూర్ లో తల్లిదండ్రుల వద్ద ఉంటోంది 2021 జూలై 15వ తేదీ ఉదయం 11 గంటలకు అశోక్ తన తమ్ముడు పూర్ణచందర్ తో కలిసి మల్లాపూర్ కు వచ్చి భార్యను వెంట తీసుకెళ్లాలని కోరగా ఆరోగ్యం సరిగా లేనందున కొన్ని రోజుల తర్వాత పంపిస్తామని అత్తమామలు చెప్పడంతో కోపోద్రిక్తుడైన అశోక్ తన భార్య అత్తమామలను దూషిస్తూ చేతితో దాడి చేశాడు ఈ ఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జి సీటు దాఖలు చేశారు విచారణలో సమర్పించిన సాక్షాలు ఆధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితులు అశోక్ పూర్ణచందర్ లకు ఆరు నెలల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

# ఉపకార వేతనాల కోసం విద్యార్థులు ధర్నా..



పాపన్నపేట,3 నవంబర్, ( వుఉదయం ప్రతినిధి): పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలు , ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన పాపన్నపేటలో ప్రధాన రహదారిపై సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ విభాగ్ సంఘటన మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ 8,500 కోట్ల ఉపకార వేతనాలు, రీయంబర్స్ మెంట్ పెండింగ్లో పెట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వైన్స్ దుకాణాల టెండర్ల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల మీద లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నా కనీసం ఇప్పటివరకు విద్యార్థుల గురించి మాట్లాడిన ఎమ్మెల్యేలు, మంత్రులు లేరన్నారు. బకాయిలు విడుదల చేయకుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులను రాష్ట్రంలో ఎక్కడ తిరగనివ్వమని హెచ్చరించారు. స్కాలర్షిప్స్ ప్రభుత్వం బిక్ష కాదు విద్యార్థుల హక్కు అన్నారు. కళాశాల అధ్యక్షుడు సంతోష్ కార్యదర్శి వినయ్, ఏబీవీపీ నాయకులు విక్రం, వంశీ, నిఖిల్ రెడ్డి, ఆదిలక్ష్మి, అశ్విని, సుజాత ,శివ, విఘ్నేశ్వర్, ప్రవీణ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి ప్రత్యేక చొరవతో మారనున్న

**–ధర్మపురి ఆలయ రూపురేఖలు**
**–రానున్న గోదావరి పుష్కరాలకు సకల ఏర్పాట్లు**
**–ఆలయ మాస్టర్ ప్లాన్ రివ్యూలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి**



ధర్మపురి నవంబర్ 03(వుదయం విలేకరి): ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు కూడా సంపూర్ణ ఏర్పాట్లు చేయా లని సూచించారు. ధర్మపురి ఆలయ మాస్టర్ ప్లాన్ పై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ రివ్యూ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి అడ్లూ రి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఎండోమెంటు డైరెక్టర్ హరీష్,డిపార్టుమెంటు ఉన్నతాధి కారులు,ఆలయ ఈవో సంకటా ల.శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా దేవా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వందలాది సంవత్స రాలు చరిత్ర గల ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులు ఆగమశాస్త్రం, వేద పండితులు,స్థానికుల,భక్తులు మనోభావాలకు అనుగుణంగా పునర్నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధర్మపురిలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి స్వయంభు మూర్తి,ఋషులు,దేవతలు సంచ రించిన పవిత్ర ప్రాంతం.ఈ అంశం దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. దాంతోపాటు, 2027 జూలై లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ప్రణా ళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్య తనివ్వాలని మంత్రి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందు కు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాం టి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకో వాలని చెప్పారు. మాస్టర్ ప్లాన్ కు అవసరమైన స్థల సేకరణ వివరాలు మంత్రి, అధికారులను అడిగి సంపూర్ణంగా తెలుసుకు న్నారు. స్థల పురాణం ఆధారంగా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం రూ.50 కోట్లతో చేపట్టే నిర్మాణాల్లో ఎక్కడా రాజీ పడ కుండా చూడాలని చెప్పారు. సురేఖ కి మంత్రి అడ్లూరి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తన సొంత నియోజకవర్గంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మి నరసింహ స్వామివారి ఆలయాన్ని విస్తృతంగా అభివృద్ధి పరుస్తున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఇంత పని ఒత్తిడిలోనూ తమ దేవాల యం కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించి అభివృద్ధి చేపట్టడం సంతోషంగా ఉంద న్నారు.దేవా లయం కోసం అయ్యే స్థల సేకర ణకి సంబంధించిన అంశాల్లో తాను ప్రత్యేకంగా చొరవ తీసు కుంటానని హామీనిచ్చారు. అందరి సహకారంతో గోదావరి పుష్కరాలు కూడా విజయ వంతంగా చేస్తామని హామీని స్తున్నట్టు వెల్లడించారు.మాస్టర్ ప్లాన్ లో భాగంగా ధర్మపురి టెంపుల్ లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రధాన దేవాలయ విస్తరణ, వైకుంఠ ద్వార నిర్మాణం, క్యూలైన్ కాంప్లెక్స్, టిన్ షెడ్స్, వ్రత మండప నిర్మాణం,కాలక్షేప మండప నిర్మాణం.ప్రసాదం కౌంటర్ల నిర్మాణం, నిత్య కళ్యాణ మండప నిర్మాణం, మహా ప్రాకార నిర్మాణ, రథశాల నిర్మాణ, జల ప్రసాదం డ్రింకింగ్ వాటర్ వసతుల ఏర్పాట్లు.గోదావరి తీరంలో గల స్థలంలో చేపట్టే నిర్మాణాలు పెద్ద డార్మిటరీ హాల్స్ నిర్మాణం, స్త్రీలు బట్టలు మార్చుకొనుటకు డ్రెస్ ఛేంజింగ్ రూమ్స్ నిర్మాణం. సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం, షవర్స్ నిర్మాణం, జలప్రసాదం వసతి, మండప నిర్మాణం, నిత్యాన్నదాన భవనం నిర్మాణం.ప్రతిపాదిత అభివృద్ధి పనులు శ్రీ యోగన్ర సింహస్వామి(ప్రధాన దేవాలయం) ఆలయం పునఃనిర్మాణం 1)రూ.20 లక్షలు, శ్రీ ఉగ్రనరసింహ స్వామి దేవాలయం పునఃనిర్మా ణం రూ.5.50 లక్షలు,శ్రీ యమ ధర్మరాజు దేవాలయం పునఃని ర్మాణం రూ.20 లక్షలు, రథశాల మరియు 3 రథముల నిర్మాణము రూ.30 లక్షలు,బ్రాహ్మణ సంఘ భవణం ప్రక్కన కళ్యాణ మండపం నిర్మాణం రూ.70 లక్షలు, బ్రహ్మ పుష్కరిణి (కోనేరు) రెనవేషన్ రూ.40 లక్షలు,దేవాలయములో నూతన హెూమశాల నిర్మాణం. రూ.50 లక్షలు, శ్రీ సత్యవతి దేవాలయం (ఇసుకస్థంభం) అభివృద్ధి రూ.30 లక్షలు,గోదావరి తీరమున రెండు (2) పెద్ద డార్మిట రీ హాల్స్ నిర్మాణం రూ.30 లక్షలు,గోదావరి తీరమున స్త్రీలకు శాశ్వతంగా డ్రెస్ చేంజింగ్ రూంలు రూ.70 లక్షలు,గోదావరి తీరమున శాశ్వత సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం రూ.80 లక్షలు,వి.వి.ఐ.పిల కొరకు అన్ని రకాల సౌకర్యాలతో 4 సూట్ నిర్మాణం రూ.3.10 లక్షలు, చింతామణి చెరువులో వరాహ మూర్తి విగ్రహం ఏర్పాటు రూ.75 లక్షలు,వివిధ అవసర అభివృద్ధి నిర్మాణ పనులు %ఢ% "క్యూ" లైన్స్ ఏర్పాటు రూ.1.15 లక్షలు, మొత్తం రూ.50 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.

# గద్వాల పట్టణంలో షెరెల్లి వీధికిచెందిన మహిళా దారుణ హత్య భయాందోళనలో ప్రజలు!



గద్వాల నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): మహిళ మెడలోని గొలుసు కోసం గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో ఒంటరిగా ఉ ండగా రెక్కీ నిర్వహించి మెడలోని బంగారాన్ని అపహరించేందుకు ఆమెను హత్య చేసి తీ న ు కె ళ్లా ర నే ఆరోపణలు బాధిత కుటుంబం నుంచి వస్తున్నాయి. ఈ ఘటన గద్వాలలో కలకలం రేపింది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గద్వాల పట్టణంలోని షెరెల్లి వీధికి చెందిన లక్ష్మి (55) ఆదివారం ఇంట్లో ఉండగా భర్త కిరాణా సరుకుల కోసం బయటికి వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఆమె అపస్మారక స్థితిలో పడి ఉండడానికి గమనించి స్థానికుల సహాయంతో చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మరణించినట్లు తెలిపారు గద్వాల పట్టణం షెరెల్లి వీధిలో నిశ్శబ్ద భయం ఆదివారం జరిగిన ఆ దారుణమైన ఘటనతో గద్వాల పట్టణంలోని షెరెల్లి వీధిలో మహిళల మధ్య నిశ్శబ్ద భయం నెలకొంది. హృదయ విదారకమైన ఈ సంఘటన స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది ఆభరణాలు ధరించడానికి కూడా భయంగా ఉ ంది. ఒంటరిగా బయటకు అడుగు పెట్టాలంటే వణుకు పుడుతోంది అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక స్థానిక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు బంగారం కోసం జరుగుతున్న ఈ హత్యలు దోపిడీలు ప్రాణాలు తీస్తున్న బంగారం ధరల పెంపు అనే వాస్తవాన్ని మరోసారి బలంగా నిరూపిస్తున్నాయి నిప్పులు చెరిగే బంగారం ధరలు నేడు నేరగాళ్ల దాహాన్ని పెంచాయి. ప్రాణాలు తీసే స్థాయికి నేరాలు చేరుకోవడం జోగులాంబ గద్వాల జిల్లాను వణికిస్తోంది. తాజాగా పట్టణంలోని షెరెల్లి వీధిలో జరిగిన ఒక మహిళ హత్య సంఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర భయాందోళన వాతావరణాన్ని సృష్టించింది. ఇది కేవలం దొంగతనం కాదు వ్యవస్థీకృతమైన ప్రణాళికా బద్ధమైన వ్యూహం అని పోలీసులు అనుమానిస్తున్నారు. హంతకుల దాడుల వెనుక 'రెక్కీ వ్యూహం బంగారంపై అత్యాశతో ఆగంతకులు మహిళలను లక్ష్యంగా చేసుకుని క్రూరమైన దారుణాలకు పాల్పడుతున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైన విషయం అత్యంత కలవరపెట్టింది. నిందితులు నేరుగా దాడి చేయకుండా కొన్ని రోజుల ముందు ప్రాంతంలో రహస్యంగా రెక్కీ నిర్వహిస్తున్నారు. ఎక్కువ బంగారు ఆభరణాలు ధరించే ఒంటరిగా ఉండే లేదా భద్రతా లోపాలు ఉన్న ఇళ్లను వీరు తమ లక్ష్యంగా ఎంచుకుంటున్నారు. షెరెల్లి వీధి వంటి ప్రాంతాల్లో పబ్లిక్ కు కనబడకుండా మహిళల కదలికలను ఇళ్లలోని సమయాలను క్షుణ్ణంగా గమనించి దొంగతనాలు సులభతరం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు ఈ రెక్కీ వ్యవహారం స్థానిక మహిళల్లో తమను ఎవరో నిత్యం గమనిస్తున్నారేమో అనే మానసిక భయాన్ని పెంచుతోంది పోలీసుల హై అలర్ట్ వేట మొదలైంది! ఈ నేరాల తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న జోగులాంబ గద్వాల జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు హత్య కేసు ఛేదన కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. గద్వాల పట్టణం ముఖ్యంగా షెరెల్లి వీధి సహా అనుమానిత ప్రాంతాల్లో అధిక పహారా ఏర్పాటు చేశారు అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే 100కు కాల్ చేయాలని పోలీసులు గట్టిగా విజ్ఞప్తి చేస్తున్నారు. బంగారం కోసం జరిగే ఇలాంటి అమానుష హత్యలను అరికట్టి, మహిళలకు పూర్తి భద్రత కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పోలీసులు ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం, జిల్లా పోలీసులు ఈ వ్యవస్థీకృత నేరగాళ్ల నెట్వర్కు ఛేదించడానికి తీవ్రంగా గాలిస్తున్నారు. ఆ ఆగంతకులు తమ రెక్కీ వ్యూహాన్ని ఉపయోగించి ఎవరిని లక్ష్యంగా చేసుకుంటారోనని జిల్లా ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.

# రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనలకు లోబడి కొనుగోలు జరపాలి

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



బెల్లంపల్లి, నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం తాండూర్ మండల కేంద్రంలో గల మహేశ్వరి కాటన్స్ జిన్నింగ్ మిల్లులో సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబోద్దీన్, మండల తహసిల్దార్ జ్యోత్స్న లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025-26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగవలసి ఉ ంటుందని తెలిపారు. జిల్లాలో ఇటీవల వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులలో పత్తి ఉత్పత్తి తక్కువ అయిందని, సి సి ఐ ద్వారా మద్దతు ధరతో రైతుల వద్ద నుండి తేమ శాతం, ఇతర నిబంధనల ప్రకారం పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. క్రాప్ బుకింగ్ లో నమోదు చేసిన రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతుందని, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోనికి అనుమతించకూడదని తెలిపారు. పత్తి కొనుగోలుతో పాటు వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో చేపట్టడం జరుగుతుందని, రైతులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరు టు బిహెచ్కె కాలాన్ని రాష్ట్రానికే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర ప్రభుత్వం విద్యా వైద్య సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యమిస్తుంది.
- సంక్రాంతి నాటికి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభం : దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి.
- తొందరపడి 2 బిహెచ్కె ఇల్లు లబ్ధిదారులు అమ్ముకోవద్దు : గౌతమ్, గృహ నిర్మాణ శాఖ ఎండి.
- కొల్లూరు టు బిహెచ్కె కాలనీ అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం : పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.





సంగారెడ్డి జిల్లా , కొల్లూరు,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ): కొల్లూరు కాలనీ ని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శవంతమైన కాలనీగా రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధ్యక్షతన కొల్లూరు టు బిహెచ్కె కాలనీలో వి ఎస్ టి కంపెనీ సి ఎస్ ఆర్ నిధులు రూ.8 కోట్లతో నిర్మించనున్న 60 గదుల పాఠశాల, డైనింగ్ హాల్, అంగన్వాడి కేంద్రం నిర్మాణం పనులకు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భముగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ... కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ భవిష్యత్తులో ఎంతగానో అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. సుమారు 15 వేల కుటుంబాలకు చెందిన లక్షమంది ప్రజలు టు బిహెచ్కె కాలనీలో నివాస ఉండేందుకు విలుగా కాలనీలో అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అన్నారు. కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణం క్రీడా మైదానం ఏర్పాటు కు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కాలనీ నుండి నాంపల్లి చార్మినార్ హైదరాబాద్ వైపు బస్సులు సౌకర్యం లేదని కాలనీవాసులు తెలపడంతో నాలుగు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. కాలనీలో రూ 8 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పాఠశాల భవన నిర్మాణానికి వి ఎస్ టి కంపెనీ ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈనెల 10 నుంచి సన్నబియ్యం అందేలా చర్యలు చేపట్టాలని ,పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేస్తామని దీనికోసం తమ హౌసింగ్ శాఖకు చెందిన భవనాన్ని పోలీసు శాఖకు ఇస్తామని పేర్కొన్నారు .ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను మంత్రి అభినందించారు. వారం రోజులలో కాలనీలో పోలీసు పోస్టు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు పనిచేయని సీసీ కెమెరాలు వెంటనే మనుమతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నదని అన్నారు. ప్రత్యేక కమ్యూనిటీలకు చెందిన కుటుంబాల చెందిన సుమారు లక్ష మంది ప్రజలు కాలనీలో నివాసం ఉంటున్నారని కాలనీలో నివాసం ఉండే వారికి విద్య వైద్య పరంగా అన్ని రకాల సేవలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. మీ ఇంటి ముంగిట్లోనే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారు. సంక్రాతి కి కాలనీలో ఆరు పడకగదుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. తొందరపడి లబ్ధిదారులు ఇల్లు అమ్ముకోవద్దు : గౌతమ్ గృహ నిర్మాణ శాఖ ఎండి. టు బి ఎస్ కే కాలనీలో ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు తొందరపడి తమ ఇండ్లను అమ్ముకోవద్దని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ అన్నారు. తొందరపడి లబ్ధిదారులు తక్కువ ధరకు తమ ఇండ్లను అమ్ముకుంటే భవిష్యత్తులో ఈ కాలనీ అభివృద్ధి చెందుతుందన్నారు. కాలనీలో ప్రభుత్వపరంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల రూపాయలైనా ఖర్చు చేయడానికి వెనుకడుగు వేయడం లేదన్నారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు కాలనీ నుండి హైదరాబాదులోని అన్ని ప్రాంతాలకు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీస్ లు నడపడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి తెలిపారు. ఈ కాలనీలో లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన ఇల్లు బహిరంగ మార్కెట్లో 40 లక్షల పెట్టిన దొరకదని ఈ సందర్భంగా గృహ నిర్మాణశాఖ ఎండి తెలిపారు. కాలనీ అభివృద్ధికి ప్రతిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం : పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్. కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందడానికి పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు రాష్ట్ర మంత్రులు సహకారంతో కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కొల్లూరు టు బి ఎస్ కే కాలనీ రూపురేఖలే మారిపోతాయన్నారు. కార్పొరేట్ కంపెనీలు అందించే సిఎస్ఆర్ నిధులు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల సహకారంతో కాలనీలో ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన అన్ని రకాల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కాలనీలో ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకున్న కలెక్టర్ తెలిపారు విద్యా వైద్య సౌకర్యాల మెరుగులో భాగంగా 60 గదులతో ఉ న్నత పాఠశాల నిర్మాణం పనులు 28 కోట్లతో ప్రారంభించడంతో రూ. 8 కోట్లతో ప్రారంభించడంతోపాటుపాటు, డైనింగ్ హాల్ ఏర్పాటు, కాలనీలో అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, 24 గంటల పాటు సీసీ కెమెరాలు నియంత్రణ నీడలో కాలనీ ఉండేలా చర్యలు, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాలకు సులువుగా వెళ్లి వచ్చేందుకు విలువ బస్సు సర్వీసులను నడిపేలా చర్యలు తీసుకోవడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు పోలీస్ అవుట్ పోస్ట్ లాంటి అన్ని వసతులు టు బిహెచ్కె కాలనీలో ఏర్పాటు అయ్యేలా ప్రతిష్ట ప్రణాళికతో కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు కలెక్టర్ తెలిపారు . అంతకుముందు తెల్లాపూర్ టు బి హెచ్ కే కాలనీ లో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ పి ప్రావీణ్య లతో కలిసి పరిశీలించారు . ఈకార్యక్రమం లో గృహ నిర్మాణ శాఖ అధికారులు , రెవెన్యూ అధికారులు ,సంబంధిత శాఖ అధికారులు ,ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు .

# బీరంగూడలో అయ్యప్ప స్వామి దేవాలయం భూమి పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**–కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణం**



సంగారెడ్డి జిల్లా,అమీన్పూర్ ,నవంబర్ 03 (వుదయం ప్రతినిధి ):అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గుట్ట పైన ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అయ్యప్ప భక్తుల సమక్షంలో వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య ఎమ్మెల్యే జిఎంఆర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉ పకరిస్తాయని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంగా సొంత నిధులతో 200 కు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులందరూ విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, సీఐ నరేష్, అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసుల భూముల జోలికి వస్తే సహించేది లేదు

**–రాష్ట్ర అధ్యక్షులు బుర్స పోచయ్య**



ఆసిఫాబాద్ నవంబర్ 3 (వుదయం ప్రతినిధి): కొమరం భీం జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ లకు సోమవారం భూపాధితులతో కలిసి వినతి పత్రం సమర్పించిన ఆదివాసీ కొలవార్ రాష్ట్ర అధ్యక్షులు బుర్స పొచ్చయ్య. అనంతరం ఆదివాసీ కొలవార్ రాష్ట్ర అధ్యక్షులు బుర్స పొచ్చయ్య మాట్లాడుతూ కాగజ్ నగర్ మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన నేర్పల్లి పొశం, కన్నేపెల్లి బాపు, కన్నేపెళ్ళి పోశం వారియొక్క పట్ట భూములను భూకబ్జా దారులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కనుకుంట్ల రమణ మరియు బెంగాలీ వ్యక్తి కౌశిక్ వీరిద్దరూ మా ఆదివాసీ కొలవార్ ల యొక్క భూములను కబ్జా చేయడం జరిగిందని. మా భూములను సాగు చేసేందుకు వెళ్తే మానసికంగా భయభ్రాంతులకు గురి గురి చేస్తున్నారన్నారు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ చొరవ తీసుకొని భూకబ్జా దారులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి ఆదివాసి గిరిజన భూబాధితులకు వారి భూములు వారికి ఇప్పించి న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు. లేని పక్షంలో తుడుం దెబ్బ మరియు ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం అధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.